# క్రాంతి

### లోపలి పేజీల్లో


కా. గణపతి ప్రారంభోపన్యాసం ............10
ప్రత్యేక తెలంగాణపై..............................12
పత్రికా ప్రకటనలు................................20
అమరుల జీవిత చరిత్రలు
కామ్రేడ్ బి.కె ............................ మధ్య పేజీ
కామ్రేడ్ కరుణ......................................30
కామ్రేడ్ కడారి రాములు.....................33
కామ్రేడ్ సుదర్శన్ ................................35
కామ్రేడ్ జగదీష్....................................37
కామ్రేడ్ మల్లేష్....................................40



**సి.పి.ఐ (మావోయిస్టు) ఎ.పి, ఎస్.టి, ఎ.ఒ.బి కమిటీల అధికార పత్రిక**

**సంపుటి : 31 సంచిక :1 | జనవరి - ఫిబ్రవరి 2007 | వెల: ఐదు రూపాయలు**


**భారత విప్లవోద్యమంలో ఐక్య కాంగ్రెస్ ఒక చారిత్రాత్మక మలుపు**

# విముక్తి ప్రాంతాల నిర్మాణానికై ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయండి!

# గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా మార్చండి!!

# పి.ఎల్.జి.ఎను పి.ఎల్.ఎగా మార్చండి!!!

## ఐక్య కాంగ్రెస్ - భా.క.పా (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ కేంద్ర పిలుపు

అది గెరిల్లా జోన్‌లోని సురక్షిత ప్రాంతంలో నిర్మించిన సి.ఎం - కె.సి నగర్ (చారుమజుందార్-కన్హాయ్ ఛటర్జీల నగర్). అక్కడ 2007 జనవరి - ఫిబ్రవరి నెలల మధ్య హేమంతం వాతావరణాన్ని గడ్డకట్టిస్తున్న సమయంలో చారిత్రాత్మక ఐక్య కాంగ్రెస్ - భా.క.పా (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ కోసం ప్రతినిధులుగా భా.క.పా (మావోయిస్టు) ఉన్నత నాయకత్వ శ్రేణి సమావేశమైంది. సి.పి.ఐ (ఎం-ఎల్), ఎం.సి.సి.ఐ రెండు ప్రవాహాలూ కలిసి సి.పి.ఐ(మావోయిస్టు)గా ఆవిర్భవించిన, 2004 సెప్టెంబర్ 21 సమావేశం రూపొందించిన మౌలిక డాక్యుమెంట్లకూ, గత కార్యక్రమాల సమీక్షకూ




సంబంధించిన రెండు సంవత్సరాలుగా జరిగిన అధ్యయనం, చర్చా, వాదోపవాదాల సారాంశమిది. ఐక్య పార్టీకి సంబంధించిన గత రెండు సంవత్సరాల కార్యక్రమాల సమీక్ష కూడా ఎజెండాలో చేర్చటం జరిగింది. మొదట ఏరియా, తర్వాత జిల్లా, చివరిగా రాష్ట్ర స్థాయిల్లో జరిగిన కింది కాన్ఫరెన్స్‌లు వందలాది సవరణలను పంపాయి. వీటి మీద కాంగ్రెస్‌లో పెద్ద ప్రజాస్వామిక కసరత్తు జరిగింది. పార్టీ సభ్యుల సంఖ్యను బట్టి ఆయా రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాతినిధ్య నిష్పత్తి ప్రకారం, రాష్ట్ర కాన్ఫరెన్స్‌లు కాంగ్రెస్‌కు పంపే ప్రతినిధులను ఎన్నుకున్నాయి.

శత్రువు నిఘాకు అందకుండా, భారతదేశంలోని 17 రాష్ట్రాల నుండి ప్రతినిధులు బ్యాచ్‌లుగా కాంగ్రెస్‌కు చేరుకోవటం ప్రారంభమైంది. ఈ కాంగ్రెస్ జరగదని ప్రభుత్వం ఘంటాపదంగా చెప్పుకుంది. కాంగ్రెస్‌కు సంబంధించిన అనుపానులేమైనా దొరుకుతాయేమోనని దేశమంతటా తమ ఇంటలిజెన్స్ డేగలతో గాలించారు. కాంగ్రెస్‌కు ఆతిథ్యమిచ్చే సామర్థ్యం గల గెరిల్లా జోన్ల మీద గట్టి నిఘా వేసి వుంచారు. ప్రత్యేకించి, దేశమంతటి నుండీ ఈ కాంగ్రెస్‌కు సంబంధించి వచ్చే సమాచారాన్ని సమన్వయించుకోవడానికి కేంద్ర స్థాయిలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. 2006 డిసెంబర్‌లో గానీ, 2007 జనవరిలో గానీ కాంగ్రెస్ జరిగి వుంటుందని శత్రువూ, మీడియా ఊహాగానాలు కూడా చేశాయి. పెద్దయెత్తున జరిపిన ఈ చుట్టివేత ఏమీ సాధించలేకపోగా, ఎటువంటి ఆటంకంగానీ, ప్రభుత్వానికీ, దాని యంత్రాంగానికీ పీసమెత్తు సమాచారంగానీ దొరకనీయకుండా 2007 జనవరి - ఫిబ్రవరి మాసాల్లో కాంగ్రెస్ విజయవంతంగా జరిగింది. పి.ఎల్.జి.ఎ బలగాల కాపలా, రక్షణేగాక, కాంగ్రెస్ వేదికను నలుదిక్కులా విప్లవ ప్రజానీకం కంటికి రెప్పలా కాపాడుతుండగా, సి.పి.ఐ (మావోయిస్టు) క్రమశిక్షణాయుత, క్రమబద్ధమైన ప్రణాళిక ముందు ప్రభుత్వం తయారుచేసిన ఇన్‌ఫార్మర్ల సైన్యమూ, దాని హైటెక్ నిఘా సాధనాలు, అంతులేని డబ్బు బలమూ అన్నీ నిరర్థకమని రుజువైంది. ముఖ్యమైన సి.సి సభ్యుడు కా. బి.కె/నవీన్ (చంద్రమౌళి), ఆయన సహచరి కరుణ ఇద్దరూ కాంగ్రెస్‌కు చేరుకుంటున్న క్రమంలో శత్రువు వారిని అరెస్ట్ చేసి, అత్యంత కిరాతకంగా చిత్రహింసలు పెట్టినా, వారి నుండి పీసమెత్తు సమాచారం కూడా రాబట్టలేక పోయాడు. మొత్తంగా నెలరోజుల క్రమంలో ప్రతినిధులు ముందుగా ఒక వారం రోజులపాటు సవరణలూ, తాజా చర్చల మీద అధ్యయనం చేశారు. తదుపరి, పక్షం రోజులపాటు కాంగ్రెస్ జరిగింది. మరొక వారం రోజులపాటు కాంగ్రెస్ తుది నిర్ణయాలన్నీ ఒక క్రమంలో పెట్టారు. చివరగా, విజయవంతంగా జరిగిన కాంగ్రెస్ నిర్వహణ విషయాన్ని పార్టీ 2007 ఫిబ్రవరి 20న ప్రపంచానికి తెలియపరచింది.



## వేదిక, ప్రారంభోత్సం

గెరిల్లా జోన్ లోతట్టు ప్రాంతంలో నిర్మించిన ఒకరకమైన నివాసాల సముదాయమది. కమ్యూన్ మధ్యలో పేరేడ్ గ్రౌండ్, విశాలమైన కాంగ్రెస్ హాలూ వున్నాయి. ప్రతినిధులూ, పి.ఎల్.జి.ఎ సిబ్బందీ, ప్రొటెక్షన్ కామ్రేడ్స్ వుండటానికి విశాలమైన ప్రాంతంలో టెంట్లు వేశారు. కంప్యూటర్ రూమ్ కూడా ఏర్పాటు చేశారు. ఇందులో కంప్యూటర్ ఆపరేటర్లూ, అనువాదకులూ, సిబ్బందితో కూడిన ఒక టీం రాత్రింబవళ్ళూ పనిచేస్తూ డాక్యుమెంట్లూ, సవరణలూ, కాంగ్రెస్ సందర్భంగా ప్రతినిధులు ధారాపాతంగా రాస్తున్న కవితలనూ టైప్ చేస్తూ, కాపీలు తయారు చేసింది. మొత్తం కాంగ్రెస్ వేదిక అంతా రోజుకు 15 గంటల పాటు జనరేటర్ల విద్యుత్ సరఫరా చేస్తుండగా కొనసాగింది. ఆవిధంగా కంప్యూటర్లూ, జిరాక్స్ మిషన్లూ నిరంతరాయంగా పని చేశాయి. అన్ని డాక్యుమెంట్లు కూడా హిందీ, ఇంగ్లీషు, తెలుగూ మూడు భాషల్లో తయారయ్యేవి. 24 గంటలూ నీరందించే చిన్నవాగు ఆ ప్రదేశం గుండా ప్రవహిస్తుండేది. అంటు వ్యాధులు, అనారోగ్యాలూ పెరగకుండా నిరంతరంగా మరిగించిన నీటినే అందించారు. అక్కడున్న పరిస్థితుల్లో సాధ్యమైనంత వరకూ, మామూలుదే అయినా పౌష్టికాహారాన్ని అందించారు. ఇంత పెద్దయెత్తున ఏర్పాట్లు జరిగినప్పటికీ, శత్రువుకు ఏమాత్రం సమాచారం అందకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నిస్సందేహంగా ఇదొక బృహత్తర కార్యక్రమం. అంతేకాదు, విస్తృతమైన ప్రజల మద్దతూ, ఆ ఏరియాకు సంబంధించిన మిలీషియా అండదండలూ లేకుండా ఇది సాధ్యమయ్యే పనికాదు.

గత రెండు సంవత్సరాల్లో అమరులైన ఐక్య పార్టీకి చెందిన కేంద్రకమిటీ సభ్యుల పేరున కాంగ్రెస్ హాలుకు కె.ఎస్ - చంద్రమౌళి హాలుగా పేరు పెట్టారు. (కా. కరమ్‌సింగ్ పొలిట్

### గమనిక

అనివార్య కారణాల వల్ల 2006లో సెప్టెంబర్-అక్టోబర్, నవంబర్-డిసెంబర్ సంచికలను ప్రచురించలేకపోయాం. పాఠకులు అర్థం చేసుకుంటారని భావిస్తున్నాం.

బ్యూరో సభ్యుడు, కా. చంద్రమౌళి కాంగ్రెస్‌కు చేరుకుంటున్న క్రమంలో ఇన్‌ఫార్మర్ ద్రోహం వల్ల అమరుడయ్యాడు). సి.సి సమావేశ హాలూ, వివిధ ప్రతినిధుల క్యాంపులూ, కూడళ్ళూ, వంటశాల, ఆస్పత్రి, పోస్టర్లూ / బ్యానర్ల తయారీ హాలూ, మొదలైన వాటన్నింటికీ ఐక్యపార్టీ ఆవిర్భావం తర్వాత అమరుల పేర్లు పెట్టారు. పేరేడ్ గ్రౌండ్‌కు ఇటీవలి మధుబన్, గిరిడీ, ఉదయగిరి, జహనాబాద్ మొదలైన వీరోచిత చర్యల్లో అమరులైన వారి పేరు పెట్టడం జరిగింది. లోతట్టు ప్రాంతంలో వెలసిన ఓ తరహా పట్నవాసమది.

పేరేడ్ గ్రౌండ్ ఎర్ర బ్యానర్లా, జెండాలా, తోరణాల సముద్రమే అయింది. చెట్లు కూడా ఎర్రబట్టలు చుట్టుకొని సింగారించుకున్నాయి. ప్రారంభోత్సవం రోజున పార్టీ ప్రధాన కార్యదర్శి కా. గణపతి అరుణపతాకను ఆవిష్కరించగా, మొత్తం పి.ఎల్.జి.ఎ, సాంస్కృతిక కళాకారులూ, సిబ్బందీ, ప్రతినిధులూ సావధానులై నిలిచారు. అందరూ ఏకకంఠంతో అరుణపతాక గీతాన్నాలాపించారు. కాంగ్రెస్ జరిగినన్ని రోజులూ అరుణపతాకం రెపరెపలాడింది. కాంగ్రెస్ పరిసమాప్తమైన తర్వాత మాత్రమే అంతర్జాతీయ గీతాలాపనతో అవనతం చేయటం జరిగింది. ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ యొక్క గొప్ప ప్రాముఖ్యతను వివరించగా, పొలిట్ బ్యూరో సభ్యుడు కా. కిషన్ ప్రారంభోపన్యాసం చేశారు.

అనంతరం, విప్లవం కోసం నిర్భయంగా తమ ప్రాణాలర్పించిన అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి, అమరుల స్థూపం వద్ద పూల మాలల సమర్పణ, శ్రద్ధాంజలి ప్రారంభమైంది. అమరుల పేర్లు నినాదాలై మారుమోగుతుండగా, పార్టీ కమిటీలా, పి.ఎల్.జి.ఎ, సాంస్కృతిక వేదికలూ, ప్రజాసంఘాలూ/ఐక్య సంఘటనలా, పార్టీ పత్రికలా, కంప్యూటర్ సిబ్బందీ, బాలలా, మహిళా సంఘాలా ప్రతినిధులందరూ, ఇంకా ఇతరులూ అమరుల స్థూపం వద్ద పుష్పమాలలు సమర్పించారు. అమరుల స్థూపం పుష్పావృతమైంది.

చివరిగా, మిన్నంటిన నినాదాలూ, విప్లవ గీతాల మధ్య సి.ఎం - కె.సి కమ్యూన్‌ను చుడుతూ ఊరేగింపుతో ఆ కార్యక్రమం పూర్తయింది. నిజంగా, అది పండుగే. ప్రారంభోత్సవం ముగిసిన తర్వాత, ప్రతినిధులు కాంగ్రెస్ హాలులోకి ప్రవేశించారు.

ప్రతినిధులంతా హాలులోని తమ తమ స్థానాల్లోకి వచ్చి కూర్చోగా, కా. కిషన్ వేదికమీదికొచ్చి స్వాగతోపన్యాసం చేశారు. తన స్వాగతోపన్యాసంలో, ప్రతినిధులు ఎటువంటి గొప్ప ప్రమాదకర పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు చేరుకున్నారో ఆయన వెల్లడించారు. కాంగ్రెస్‌కు వచ్చే క్రమంలో ప్రతినిధీ, సి.సి.ఎం కామ్రేడ్ చంద్రమౌళిని తన సహచరి కరుణతో సహా శత్రువు పట్టుకొని, క్రూరంగా హింసించి, ప్రాణాలు బలితీసుకున్న విషయం గురించి చెప్పారు. ఈ కాంగ్రెస్ ఒక చారిత్రాత్మకమైన సంఘటన అనీ, విప్లవం ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించుకుంటున్న క్రమంలో సైద్ధాంతిక, రాజకీయ, మిలటరీ, నిర్మాణ పరమైన అంశాలన్నింటినీ చర్చించటం జరుగుతుందనీ అన్నారు. హాజరైన వారందర్నీ ఎజెండా గురించీ, చర్చల్లో పరిష్కారాన్ని సాధించటంలో, పోరాటాన్ని ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నించటంలో శ్రద్ధ వహించాల్సిందిగా ఆయన కోరారు.

కా. బిమల్, ప్రతినిధులను పేరు పేరున పిలిచి పరిచయం చేస్తుంటే, వారు వేదిక మీదికిరాగా, ప్రధాన కార్యదర్శీ, కా. కిషన్‌లు ప్రతినిధులకు బ్యాడ్జీలను అలంకరించారు. తదుపరి జైలు కామ్రేడ్ల గురించి, ముఖ్యంగా జైలులో వుండి, కాంగ్రెస్‌కు రాలేకపోయిన ఐదుగురు కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ విజయ్, వరుణ్ (బరుణ్), తపస్, చింతన్, శోభలపై తీర్మానాన్ని చదవటం జరిగింది. ఆ తర్వాత, ఇద్దరు మహిళా కామ్రేడ్స్‌తో కూడిన ఐదుగురు సభ్యుల అధ్యక్షవర్గాన్ని ఎన్నుకున్నారు. పదవీవిరమణ చేయబోయే సి.సి అంతా పొలిట్ బ్యూర్ సభ్యుల నాయకత్వంలో స్టీరింగ్ కమిటీ పాత్ర నిర్వహించింది.

చివరిగా, ప్రధాన కార్యదర్శి కా. గణపతి ప్రారంభోపన్యాసంతో ప్రారంభ కార్యక్రమానికి ముగింపు నిచ్చారు. ఆయన తన ప్రారంభోపన్యాసంలో రెండు మావోయిస్టు ధారల సుదీర్ఘ చరిత్రా, కాంగ్రెస్ సాధించవలసిన ప్రధాన కర్తవ్యాల సంక్షిప్త రూపాన్నీ గురించి చెప్పారు. కాంగ్రెస్‌కు ముందు జరిగిన చర్చల ప్రాధాన్యతనూ, ఇటీవలి ప్రతికూల అనుభవాల నుండి తీసుకున్న గుణపాఠాలతో స్ఫూర్తి పొందాల్సినదాన్ని గురించీ నొక్కి చెపుతూ ప్రారంభోపన్యాసాన్ని ముగించారు. (ఈ ఉపన్యాసపు సంక్షిప్త పాఠం 10వ పేజీలో చూడండి)

ప్రారంభ కార్యక్రమం ముగింపుతో, కాంగ్రెస్ తన ముందున్న అంశాలపైకి దృష్టి సారించింది. ముందుగా, ఐదు మౌలిక డాక్యుమెంట్లకు తుది రూపాన్నిచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ తర్వాత రాజకీయ, నిర్మాణ సమీక్షల రూపంలో మన గత ఆచరణకు సంబంధించిన సమీక్షపైకి దృష్టి సారించింది. చివరిగా, అనేక తీర్మానాలు రూపొందించి, నూతన కేంద్ర కమిటీని ఎన్నుకున్నారు.

## డాక్యుమెంట్లకు తుదిరూపం

మొదటగా, మార్క్సిజం-లెనినిజం-మావోయిజవు తేజోవంతమైన అరుణపతాకను సమున్నతంగా నిలిపిన ముసాయిదా డాక్యుమెంటుపై చర్చను చేపట్టారు. కొన్ని చర్చలు జరిగి, ప్రతిపాదించిన కొన్ని సవరణలు చేర్చిన తర్వాత ఎం-ఎల్-ఎం డాక్యుమెంటును ఆమోదించారు. ఎం-ఎల్-ఎంకు సంబంధించిన పార్టీ అవగాహనను, ఈ డాక్యుమెంటు సంక్షిప్తంగా నిర్వచించింది. అలాగే, గత విప్లవోద్యమాల (ప్యారిస్ కమ్యూన్, రష్యా విప్లవం, చైనా విప్లవం, ఇంకా మహత్తర ప్రజా సాంస్కృతిక విప్లవం) చరిత్రల ద్వారా, ప్రత్యేకించి మన మహోపాధ్యాయులు మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావోల విశేషమైన కృషితో, నిరంతరాభివృద్ధి చెందుతున్న మార్క్సిజంతో కూడిన పరిపూర్ణ శాస్త్రంగా ఎం-ఎల్-ఎంను ఈ డాక్యుమెంటు పరిగణిస్తుంది. ఇతర అన్ని శాస్త్రాల్లాగానే, భవిష్యత్తులో కూడ ఎం-ఎల్-ఎం అభివృద్ధి చెందుతూనే వుంటుందనీ, దీన్నొక శాస్త్రంగా డాక్యుమెంటు పరిగణిస్తుంది.

తర్వాత, పార్టీ కార్యక్రమం యొక్క ముసాయిదా డాక్యుమెంటును చర్చకు చేపట్టారు. ఈ డాక్యుమెంటు మీద కాంగ్రెస్‌లో చాలా లోతైన, సవివరమైన చర్చ జరిగింది. ప్రతినిధులు స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ఈ చర్చలో పాల్గొన్నారు. రాష్ట్ర కాన్ఫరెన్స్‌లూ, కింది కాన్ఫరెన్స్‌లూ పంపిన సవరణలన్నింటిపైనా, సవివరమైన చర్చ చేపట్టారు. భారతదేశంలో బ్రాహ్మణీయ భావాజాలం, క్రూరమైన, వివక్షాపూరితమైన కుల వ్యవస్థ ఊడలు దిగిన భూస్వామ్య/అర్ధ భూస్వామ్య సమాజం తనదైన ప్రత్యేకత కలిగివుందనీ కాంగ్రెస్ ఏకగ్రీవంగా తీర్మానించింది. దళితులపై పీడనా, వివక్షల స్వభావాన్నీ, వాటికి వ్యతిరేకంగా పోరాడే మార్గాలను గురించి కాంగ్రెస్ సుదీర్ఘంగా చర్చించింది. ఈ క్రమంలో, పార్టీ కార్యక్రమ ముసాయిదా డాక్యుమెంట్‌లో అవసరమైన మార్పులు, చేర్పులు ఆమోదించారు. అంతేగాక, భారత సమాజమూ, రాజ్యాల స్వభావం, భారతదేశంలోని కమ్యూనిస్టు విప్లవోద్యమానికి, జాతుల పోరాటాలకూ సంబంధించిన విభిన్న అంశాలూ, సి.పి.ఐ నాయకత్వ పాత్రా, భారత సమాజానికి సంబంధించిన వర్గ విశ్లేషణా, వైరుధ్యాలూ, సమాజంలోని వివిధ వర్గాలూ, సెక్షన్ల పట్ల మన వైఖరీ, నూతన ప్రజాస్వామిక రాజ్య కర్తవ్యాలూ వంటి అంశాలపైన సవివరమైన చర్చ తర్వాత, నిర్దిష్టమైన, స్థిరమైన తుది నిర్ణయాలు చేసి, వాటిని ముసాయిదా డాక్యుమెంట్‌లో చేర్చారు. ఆ విధంగా పార్టీ కార్యక్రమ ముసాయిదా డాక్యుమెంట్‌పైన అర్థవంతమైన చర్చ ద్వారా భావాలనూ, అభిప్రాయాలనూ కేంద్రీకృతం చేయటంలో కాంగ్రెస్ విజయవంతమైంది.

తర్వాత నిబంధనావళి ముసాయిదా డాక్యుమెంటును కొన్ని సవరణలతో ఆమోదించారు. ప్రధానమైన చర్చ, వ్యూహం-ఎత్తుగడల ముసాయిదా డాక్యుమెంటుపై కొన్ని రోజులపాటు జరిగింది. ఇక్కడ ఇతర అంశాలతో పాటు ప్రధానంగా, గెరిల్లా జోన్, గెరిల్లా బేస్, విముక్తి ప్రాంతాల మధ్య సంబంధమూ; ద్వంద్వాధికార సమస్యా, పాలకవర్గాల కూటమిలో దళారీ నిరంకుశ బూర్జువా (సి.బి.బి) పాత్రా; పంజాబ్ లాంటి చోట్ల అభివృద్ధి చెందిన గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన మార్పులు ఏ స్థాయిలో వున్నాయి, వాటి స్వభావమూ; భారత దేశం లాంటి దేశంలో ఎన్నికల సమస్య వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగి వుంటుందా, లేక అదొక ఎత్తుగడల సమస్యగానే వుంటుందా అనే అంశాలపై చర్చ జరిగింది. ఇవన్నీ మెజారిటీ ఓట్ల ద్వారా తీర్మానించారు. అలాగే, అమరుడైన కామ్రేడ్ ఒకరు వ్యూహం-ఎత్తుగడల డాక్యుమెంట్‌లోని మూడు అధ్యాయాలకు ప్రత్యామ్నాయంగా రాసిన అధ్యాయాలను కూడా ప్రవేశపెట్టగా, అది అతివాద ఒంటెత్తు పోకడను తీసుకుందని కాంగ్రెస్ దాన్ని తిరస్కరించటం జరిగింది.

పై సమస్యల మీద జరిగిన చర్చలో మెజారిటీ ఓటు ఈ కింది నిర్ణయాలను తీసుకుంది. సి.బి.బి సమస్యపై, భారత రాజ్యం దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వాముల ఉమ్మడి నియంతృత్వమనీ, దళారీ నిరంకుశ బూర్జువాకు నాయకత్వపాత్ర లేదనీ నిర్ణయించారు. దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలు రెండూ సామ్రాజ్యవాద దోపిడీకి వాహకాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించింది. పంజాబ్‌లో వ్యవసాయ సంబంధాల సమస్యపైన అక్కడది అస్పష్టమైన (అక్కడక్కడా కొన్ని ప్రాంతాల్లో) పెట్టుబడిదారీ సంబంధాల పెరుగుదల రూపంలో వుందనీ, కానీ, ప్రధానంగా అర్ధ భూస్వామ్య వ్యవస్థగా నిలబెట్టే వ్యవసాయ సంబంధాలే కొనసాగుతున్నాయినీ కాంగ్రెస్ ఆమోదించింది. భారతదేశంలో ఎన్నికల బహిష్కరణ సమస్యకు సంబంధించి, అది వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగి వుందని కాంగ్రెస్ నిర్ణయించింది. ద్వంద్వాధికార సమస్యకు సంబంధించి, గెరిల్లా జోన్‌లో ఎంచుకున్న ప్రాంతంలో ద్వంద్వాధికారం ఉండదనీ, సూత్ర ప్రకారం అక్కడది అధికారం కోసం ఘర్షణగా వుంటుందనీ కాంగ్రెస్ పునరుద్ఘాటించింది. విముక్తి ప్రాంతాలు స్థాపించే వరకూ నిర్మూలన (శత్రు అధికారం) ప్రాథమిక కర్తవ్యంగా నిర్మాణం ద్వితీయ కర్తవ్యంగా వుంటుంది. విముక్తి ప్రాంతాల స్థాపనా, వాటిని సంఘటిత పరిచే క్రమంలో నిర్మూలనా, నిర్మాణాలకు మధ్య సంబంధం క్రమంగా మారుతుంది. గెరిల్లా బేస్ దానికది విడిగా ఒక దశగా కాక, తాత్కాలిక స్వభావంతో వుంటుంది.

పార్టీ కార్యక్రమంలో చేర్చిన సవరణల కొనసాగింపుగా కుల వ్యవస్థా, దళితులపై హింసా, బ్రాహ్మణీయ భావజాలాల (వాటి నిర్మూలనకు పోరాటం)పై చేసిన అనేక సవరణలను వ్యూహం-ఎత్తుగడల డాక్యుమెంటులో చేర్చడానికి కూడా కాంగ్రెస్ అంగీకరించింది. అసంఘటిత కార్మిక రంగంలో పనికి సంబంధించిన సవరణను కూడా చేర్చారు. లోతైన చర్చల ద్వారా చేసిన ఈ తుది నిర్ణయాలతోపాటు, చర్చ లేకుండా ఏకాభిప్రాయంతో చేసిన మరెన్నో సవరణలతో, వ్యూహం-ఎత్తుగడల డాక్యుమెంటును చివరిగా సంపద్వంతమైన రూపంలో ఆమోదించారు.

చివరిగా, రాజకీయ తీర్మానం ముసాయిదా డాక్యుమెంటు పైకి కాంగ్రెస్ దృష్టి సారించింది. ఈ ముసాయిదా డాక్యుమెంటు రెండు సంవత్సరాల క్రితం రూపొందించగా, అప్పటి నుండీ, దేశీయ, అంతర్జాతీయ పరిస్థితులలో అనేక పరిణామాలు జరిగాయి. ఈ డాక్యుమెంటును ఆధునీకరించాలని అంగీకరించి, ప్రతినిధుల నుండి కొన్ని సూచనలు చేసారు. మూడు భిన్నాభిప్రాయాల్లో ఒకటైన 'యుగ సమస్య' పైన కింది కాన్ఫరెన్స్‌లలో లోతుగానే చర్చించినందు వల్లా, వున్న సమయాన్ని సద్వినియోగపరచడానికై, దీన్ని నేరుగా ఓటింగ్‌కు పెట్టారు. సవరణను తిరస్కరించి, ముసాయిదా డాక్యుమెంట్‌లో చెప్పిన సామ్రాజ్యవాదం, శ్రామికవర్గ విప్లవాల యుగం అనే నిర్వచనాన్ని ఆమోదించారు. డాక్యుమెంట్లపై చర్చా సమయంలోనే అంతార్జాతీయ సంబంధాలూ, ప్రత్యేకించి రిమ్ (ఆర్.ఐ.ఎం- విప్లవవాదుల అంతర్జాతీయ ఉద్యమ వేదిక)తో సంబంధాల సమస్యను కూడా చర్చించారు. ఈ అంశంపై, సవివరమైన చర్చ జరిగిన తర్వాత, సి.సి (పి) సమావేశం ఆమోదించిన తీర్మానాన్ని ధృవీకరిస్తూ కాంగ్రెస్ తుది నిర్ణయం చేసింది. ఆ తీర్మానం ఈ విధంగా స్పష్టం చేసింది. *"ఈనాడు ప్రపంచంలో, రిమ్ నిజమైన విప్లవ శక్తిగా, మావోయిస్టు కేంద్రంగా వుంటుందనీ పరిగణిస్తున్నాం.....రిమ్ ప్రారంభించిన చర్చ ముగింపుకు చేరుకునే వరకు ప్రపంచ వ్యాప్తంగా వున్న వివిధ నిజమైన మావోయిస్టు శక్తుల మధ్య బహుముఖ చర్చల్ని ప్రోత్సహించడానికి కృషి చేస్తూ, తోటి రిమ్‌తోనూ, రిమ్‌లోని వివిధ భాగస్వామ్య సంస్థలతోనూ, ద్వైపాక్షిక సంబంధాలను తప్పక కొనసాగిస్తాము. శ్రామికవర్గ అంతర్జాతీయతా దృక్పథంతో, రిమ్ నిర్వహిస్తున్న అంతర్జాతీయ సైద్ధాంతిక - రాజకీయ పోరాటంలో పాల్గొనడాన్ని కొనసాగిస్తుందనీ, మా అంతర్జాతీయ కర్తవ్యాన్ని పరిపూర్తి చేసే లక్ష్యంతో, ఇదే మార్గంలో, ఐక్యత-పోరాటం-ఐక్యతపై ఆధారపడి, ప్రపంచస్థాయిలో మావోయిస్టు శక్తుల్ని, ఒకే తాటిపైకి తీసుకొచ్చే మార్గాన్ని సుగమం చేస్తుందనీ,* చెప్పిన అదే తీర్మానాన్ని ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది.

రాజకీయ తీర్మానాన్ని ఆమోదించటంతో, నూతన పార్టీ విధి నిర్వహణకు పునాదిగా వుండవలసినవీ, నూతన పార్టీ రూపొందించినవీ అయిన మౌలిక డాక్యుమెంట్లకు తుదిరూపం ఇవ్వటం పూర్తయింది.

## కాంగ్రెస్ తీర్మానాలు

మొట్ట మొదటగా, విప్లవానికి సంబంధించిన మూడు మంత్రదండాలైన పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనలపై కాంగ్రెస్ తీర్మానాలు చేసింది. పార్టీ అంశంపై, దేశంలోని పునాది వర్గాల్లో మరింత లోతుగా పార్టీ నిర్మాణం చేయాలని కాంగ్రెస్ తీర్మానించింది. క్యాడర్‌ను సైద్ధాంతికంగా, రాజకీయంగా తర్ఫీదు చేయవలసిన అవసరాన్నీ, వారిలో నిర్మాణ, నాయకత్వ సమర్థతలను పెంపొందించడాన్ని గురించీ నొక్కి చెప్పింది. కార్మికవర్గం, మహిళా రంగాలతో సహా పునాది వర్గాల నుండి క్యాడర్‌ను నాయకత్వ స్థానాలకు ప్రమోట్ చేయవలసిన అవసరాన్ని ముందుకు తెచ్చింది. పార్టీని నిరంతరం బోల్షివిక్ స్ఫూర్తితో పని చేయించవలసిన అవసరాన్నీ, లెనినిస్టు శైలిలో నిర్మించవలసిన అవసరాన్నీ పునరుద్ఘాటించింది. పార్టీ సభ్యత్వ ప్రమాణాలు ఏవిధంగానూ తగ్గించకుండా, దేశవ్యాప్తంగా రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్ తీవ్రం చేయవలసిందిగా పార్టీకి పిలుపునిచ్చింది.

తదుపరి, ప్రజాసైన్యం అయిన పి.ఎల్.జి.ఎపై తీర్మానాన్ని చేసింది. కాంగ్రెస్ నిర్ణయించిన కేంద్ర కర్తవ్యాన్ని సాధించే క్రమంలో ఉన్నతస్థాయి సైనిక నిర్మాణాలను చేపట్టాలనీ, ప్రజా మిలీషియాను సాధ్యమైనంత ఎక్కువగా విస్తృతపరచాలనీ తీర్మానం పిలుపునిచ్చింది. అలాగే, మిలీషియానూ, పి.ఎల్.జి.ఎను మంచి ఆయుధాలతో సాయుధం చేయాలనీ పిలుపునిచ్చింది. తొమ్మిది గెరిల్లా జోన్లలో, నాలుగు ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లోనూ యుద్ధాన్ని తీవ్రతరం చేయాలనీ, నూతన ప్రాంతాలకు యుద్ధాన్ని విస్తరించాలనీ కూడా పిలుపునిచ్చింది. ఐక్య పార్టీ ఏర్పడినప్పటి నుంచీ గత రెండు సంవత్సరాల్లో, పి.ఎల్.జి.ఎ 130 సాయుధ చర్యలు (పెద్ద, మధ్యస్థ, చిన్న) చేసిందనీ, వాటిలో 485 ఆయుధాలు స్వాధీనం చేసుకుని, 315 మంది పోలీసుల్ని నిర్మూలించిందనీ కాంగ్రెస్ రిపోర్టు ఇచ్చింది. విప్లవకర, ప్రజాశక్తుల మీద పెరుగుతున్న శత్రు దాడినీ, మరీ ముఖ్యంగా క్రూరమైన సల్వాజుడూం దాడిని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. భారత పాలకవర్గాలు తమ సామ్రాజ్యవాద, ముఖ్యంగా తమ అమెరికా యజమానుల నేతృత్వంలో అనుసరిస్తున్న ఎల్.ఐ.సి (తక్కువ

స్థాయి యుద్ధం) పద్ధతుల్ని తిప్పికొట్టేందుకు శపథం చేసింది. చివరిగా, డి.కె, బి-జె (బీహార్ - ఝార్ఖండ్)లను సత్వరమే విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చింది.

ఐక్యసంఘటన, ప్రజా సంఘాల నిర్మాణానికి సంబంధించిన సమస్యపై కాంగ్రెస్ తన తీర్మానంలో ఎక్కువ శ్రద్ధ వహించింది. "సామ్రాజ్యవాదానికీ / భూస్వామ్యానికీ / దళారీ నిరంకుశ బూర్జువాలకు వ్యతిరేకంగా పోరాడే సామర్థ్యాన్ని పెంచే చైతన్యంతో, ప్రజల్ని పటిష్టమైన నిర్మాణాల్లో కూడగట్టడానికి ప్రధాన ప్రాముఖ్యత'' నిస్తూ తీర్మానంలో పిలుపునిచ్చింది. నిజమైన ప్రజాపునాది, ప్రజామద్దతు మధ్య స్పష్టమైన తేడాతో పటిష్టమైన ప్రజాసంఘాల నిర్మాణం చేయాలని పిలుపునిచ్చింది. తదుపరి వాటిని సంఘటితం చేయాలని కూడా పిలుపునిస్తోంది. విప్లవానికి నిజమైన ఎర్ర బురుజుగా నిలబడే విధంగా, క్రియాశీలమైన పాత్ర నిర్వహించే విధంగా ప్రజలకు రాజకీయ అవగాహన కల్పించి, వారిని పటిష్టమైన నిర్మాణాలలో కూడగట్టాలని కూడా తన పిలుపులో కోరింది. ప్రజాయుద్ధంలో ప్రజల్ని పటిష్టమైన శక్తిగా కూడగట్టినప్పుడే, సామ్రాజ్యవాదుల వెన్నుదన్నుగల భారత రాజ్యంలాంటి పెద్ద శక్తిని సమర్థవంతంగా తిప్పికొట్టగలం. ఐక్య సంఘటన నిర్మాణానికి సంబంధించిన, సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పునాదిపై, నాలుగు వర్గాల కూటమిని నిర్మించేంతవరకూ, నూతన ప్రజాస్వామ్య విప్లవం కొరకు దేశంలోని విశాల ప్రజానీకాన్ని కదిలించటం సాధ్యం కాదని తీర్మానం నొక్కి చెప్పింది. ఇందులో నూతన రాజ్యాధికార అంగాల నిర్మాణంతో, సాయుధ పోరాట ప్రాంతాల్లో వ్యూహాత్మక ఐక్య సంఘటన (ఎస్.యు.ఎఫ్) ఏర్పడి, ఆ నిర్మాణాలను ముందుకు తీసుకుపోవటమూ, విముక్తి ప్రాంతాల స్థాపనతో అది మరింతగా సంఘటితమూ అవుతుంది. అలాగే, తీర్మానానికి పరిపూర్ణత చేకూర్చుతూ, వ్యూహాత్మక ఐక్య సంఘటన నిర్మించే క్రమంలో భాగంగా తప్పక చూడవలసిన విస్తృతమైన ఎత్తుగడల ఐక్య సంఘటనల (టి.యు.ఎఫ్)ను నిర్మించవలసిన అవసరాన్ని కూడా నొక్కి చెప్పింది. ఈనాడు, మావోయిస్టు శిబిరంలో వున్నవారే కాక, ఈ వ్యవస్థా, దాని రూపాలతో పూర్తిగా విసిగిపోయిన కోట్లాది ప్రజానీకం ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నిస్తున్నారనీ చెప్పింది. ఐక్య సంఘటన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడానికి, రాష్ట్ర స్థాయిలోనూ అఖిల భారతస్థాయిలోనూ, ప్రతీ సెక్షన్ ప్రజానీకంలో ప్రజాసంఘాల నిర్మాణం చేయటం చాలా ముఖ్యమైన అంశమని చెప్పింది. సాయుధ పోరాటాన్ని ముందుకు తీసుకుపోతూ, వ్యూహాత్మక ఐక్య సంఘటన నిర్మించే క్రమంలో, కొనసాగుతున్న ప్రజా పోరాటాలన్నింటిలో, ప్రత్యేకించి, గనులూ, ప్రాజెక్టులూ, ప్రత్యేక ఆర్థిక మండలిలూ, ఆనకట్టలూ, పట్టణాభివృద్ధి తదితరాల కారణంగా నిర్వాసితులౌతున్న ప్రజల పోరాటాలూ, ఆత్మహత్యలూ, అప్పులకూ వ్యతిరేకంగా రైతాంగం చేస్తున్న పోరాటాలూ, గుర్‌గావ్‌లో కార్మికులు తిరగబడి చేసినటువంటి పోరాటాలూ, ఖైర్లాంజి మారణకాండకు వ్యతిరేకంగా బద్దలైన దళితుల పోరాటాలూ, ఢిల్లీలో వ్యాపారుల పోరాటాలూ మొదలైనటువంటి పోరాటాలన్నింటిలో పార్టీ గట్టిగా జోక్యం చేసుకోవాలనీ తీర్మానం పిలుపునిచ్చింది. భారత రాజ్యం యొక్క అణచివేతకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యాన్ని కోరుతూ పీడిత జాతులు చేస్తున్న పోరాటాలన్నింటితో ఐక్యత సాధించాలని కూడా పిలుపునిచ్చింది.

అంతేగాక, ఉరిశిక్షకూ, హిందూ ఫాసిజానికీ వ్యతిరేకంగా; ప్రత్యేక ఆర్థిక మండలిలూ, ప్రజల్ని నిర్వాసితుల్ని చేసే కారణాలన్నింటికీ వ్యతిరేకంగా; దళితులపై అణిచివేతా, ఖైర్లాంజి హత్యలకు వ్యతిరేకంగా; రైతుల ఆత్మహత్యలూ వ్యవసాయ సంక్షోభానికీ వ్యతిరేకంగా; మహిళలపై జరుగుతున్న అన్ని రకాల అణచివేతకూ వ్యతిరేకంగా తదితర సమస్యలపైన కూడా కాంగ్రెస్ అనేక తీర్మానాలు చేసింది. జైలు ఖైదీలు తమ హక్కుల కోసం జరుపుతున్న పోరాటానికి మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ ఒక తీర్మానం చేసింది. అలాగే, పీడిత జాతులూ, ప్రత్యేకించి, కాశ్మీరూ, ఈశాన్య భారత పీడిత జాతులూ జరుపుతున్న పోరాటాలకు మద్దతు తెలుపుతూ ఒక తీర్మానం చేసింది. చివరిగా, సామ్రాజ్యవాదానికి, ప్రత్యేకించి, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రపంచ ప్రజల పోరాటాలకు మద్దతు తెలిపింది. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పాలస్తీనా, లెబనాన్ దేశాల ప్రజలకూ ఇంకా అమెరికా సామ్రాజ్యవాదులా, వారి తొత్తు సేవకులా దుర్మార్గమైన అణచివేతను ఎదుర్కొంటున్న ఇతర అన్ని దేశాల పోరాడే ప్రజలకు పూర్తి మద్దతు తెలిపింది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాద దేశాల్లో విస్తృతంగా పెల్లుబుకుతున్న ఉద్యమాలతో, ఫ్రాన్స్‌లో బద్దలైన లాంటి జాతి వివక్ష (వర్ణ వివక్ష) పోరాటాలతో కూడా సంఘీభావాన్ని ప్రకటించింది. చివరిగా, ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్న నిజమైన మావోయిస్టు పార్టీలతో ఐక్యత కోసం గట్టి సంబంధాలేర్పరచుకోవడానికీ, కొనసాగుతున్న పోరాటాలకు నాయకత్వం వహించడానికీ పిలుపునిస్తూ తీర్మానాన్ని ముగించింది.

## గత ఆచరణ సమీక్ష

చాలా సహజంగానే, పార్టీ గత ఆచరణకు సంబంధించిన సమీక్షపై కేటాయించిన సెషన్లు ఎక్కువ సమయాన్నే తీసుకున్నాయి. ఉద్యమంపై నిర్దిష్టమైన అంచనాకు సంబంధించిన చాలా సజీవమైన చర్చలు జరిగాయి. పార్టీ మౌలిక రాజకీయపంథా, మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంతాల వెలుగులో దీన్ని విశ్లేషించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది.

మొదటగా, 2001లో కాంగ్రెస్ జరిగినంత వరకు పీపుల్స్‌వార్ పార్టీకి సంబంధించిన విలీనంనాటి వరకు ఎం.సి.సి.ఐ పార్టీకీ సంబంధించిన మూడున్నర దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర సంక్షిప్త సారాంశాన్ని తెలియజేశారు. దీనిపై కొంత చర్చలు జరిగి, కొన్ని సవరణలు ప్రవేశపెట్టారు. కానీ, ఇవి మునుపటి పార్టీలకు సంబంధించి, గతంలో జరిగిన వాటి కాన్ఫరెన్స్‌లు రూపొందించిన తుది నిర్ణయాల సారాంశమే కావున, పరిమితంగా చర్చలు జరిగాయి. ప్రధానంగా, 2001 నుంచి 2004 సెప్టెంబర్ వరకు పీపుల్స్‌వార్‌కు సంబంధించిన కాంగ్రెస్ అనంతర ఆచరణ మీదా, విలీనం తర్వాత ఏర్పడిన పార్టీకి సంబంధించిన గత రెండు సంవత్సరాల ఆచరణ మీదా చర్చలు జరిగాయి.



పార్టీ రూపొందించిన కర్తవ్యాలూ, ప్రత్యేకించి, విముక్తి ప్రాంతాలు ఏర్పాటు చేసే వైపుగా ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకుపోవాలనే కర్తవ్యాన్నీ ఎంతవరకూ పరిపూర్తి చేయగలిగామనే దానిపైనా ప్రధానంగా కేంద్రీకరించి చర్చలు జరిగాయి. దండకారణ్యం, బి-జెలలో రాజ్య బీభత్సం తీవ్రంగా వున్నప్పటికీ, ఈ రెండు ముఖ్యమైన ప్రాంతాల్లో ఈ కర్తవ్యాన్ని ముందుకు తీసుకుపోవడానికి పార్టీకున్న సామర్థ్యాన్ని ఇక్కడ కాంగ్రెస్ మదింపు చేసింది.

దండకారణ్యంలో ప్రభుత్వ బలగాలు సల్వాజుడూం పేరున దగ్ధంచేయి, కొల్లగొట్టు, చంపేయ్ అనే విధానాన్ని అవలంభిస్తున్నప్పటికీ కూడా, విధ్వంసక శక్తుల్ని పార్టీ దృఢంగా తిప్పికొట్టి, ఆత్మరక్షణలో పడవేయగలిగింది. ఇక్కడ, ప్రజానీకం విస్తృత మిలీషియా రూపంలో, పెద్ద సంఖ్యలో యుద్ధంలో పాల్గొనడానికి దృఢంగా కదిలి, శత్రు చుట్టివేతా, అణచివేతా క్యాంపెయిన్‌ను తిప్పికొట్టారు.

బీహార్ - ఝార్ఖండ్‌లో కూడా తిరుగుబాటు వ్యతిరేక సేంద్రా, పారామిలటరీ బలగాలను, పార్టీ దృఢంగా తిప్పికొట్టి, ఉద్యమాన్ని విశాల ప్రాంతాలకు వ్యాపింపజేసింది. ఉత్తర బీహార్‌లో తీవ్రమైన నష్టాలు సంభవించినప్పటికీ, ఉద్యమం నిరంతరం ఎదుగుతోంది. ఝార్ఖండ్ సరిహద్దునున్న ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో, ప్రారంభ దశలోని ఉద్యమాన్ని తుడిచిపెట్టాలనే లక్ష్యంతో, శత్రువు ఆంధ్రప్రదేశ్ తరహా హత్యలకు పాల్పడుతున్నప్పటికీ, అక్కడ ఉద్యమం నిలదొక్కుకుంది. ఒరిస్సాలో సాయుధ పోరాటం బలంగా వ్యాపిస్తోంది. పశ్చిమబెంగాల్ కూడా సి.పి.ఎం గూండాలు, వారి పోలీసు బలగాల సోషల్ ఫాసిస్టు బీభత్సాన్ని ఎదుర్కొంటూ సాయుధ పోరాటం దృఢంగా వ్యాపిస్తోంది.

రాజ్య బీభత్సం మునుపెన్నడూ లేనంత స్థాయిలో కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విప్లవోద్యమం తాత్కాలిక ఓటమికి గురికావడాన్ని కూడా కాంగ్రెస్ గుర్తించింది. ఉద్యమంలోని బలహీనతలనూ, తాత్కాలిక ఓటమికి కారణాలనూ స్పష్టంగా గుర్తించి, ఉద్యమాన్ని దృఢంగా ముందుకు తీసుకుపోవడానికి పరిష్కారాలను రూపొందించేందుకు ప్రయత్నించింది. ఎ.పిలో ఉద్యమం తీవ్ర నష్టాలనెదుర్కొన్నప్పటికీ, అక్కడ పార్టీకి ప్రజల మద్దతు కొనసాగుతుందనీ, ఈ ప్రజామద్దతు మరొకసారి బలమైన శక్తిగా నిర్మించబడుతుందనీ గుర్తించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చల సమస్యపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఎ.పిలో అప్పటి పరిస్థితుల్లో చర్చలకు పోవటం సరైంది కాదని మెజారిటీ ఓటు అభిప్రాయపడింది.

పట్టణ ప్రాంతాల్లో పనితో పాటు, ఇతర రాష్ట్రాల్లోని ఉద్యమాలను కూడా కాంగ్రెస్ విశ్లేషించింది. సాపేక్షికంగా బలహీనంగా వున్న ఈ ప్రాంతాల్లో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరం వుందని ధృడంగా అభిప్రాయపడింది. పట్టణ పని యొక్క ప్రాముఖ్యతను కూడా చర్చించి, దాన్ని అభివృద్ధి చేసే మార్గాలను పరిశీలించింది. అంతేగాక, జరిగిన

మార్పుల వెలుగులో, సత్వరమే పట్టణ పని విధానానికి తుది రూపమివ్వాలని నిర్ణయించింది. పట్టణ శ్రామికవర్గం విప్లవానికి ముఖ్యమైనా, నాయకత్వ శక్తిగా, దీనిపై చాలా గొప్ప శ్రద్ధ వహించాలనీ గుర్తించింది.

శ్రామికవర్గ అంతర్జాతీయతా రంగంలో తన పనిని మదింపు చేసుకుని, ప్రపంచంలోని నిజమైన మావోయిస్టు శక్తులతో లోతైన సంబంధాలు ఏర్పరచుకోవాలని కూడా కాంగ్రెస్ తీర్మానించింది. నేపాల్ మావోయిస్టు ఉద్యమంలో నూతన ధోరణులు చోటు చేసుకున్న సందర్భంగా, కార్మికవర్గ అంతర్జాతీయ స్ఫూర్తితో, ఇటీవల వారు ఎంచుకున్న పంథాపై వారితో చర్చలు కొనసాగించటానికి నిర్ణయించి, సి.పి.ఐ (మావోయిస్టు) పార్టీ యొక్క తీవ్రమైన ఆందోళనలను కూడా తెలియజేసింది. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమానికీ ప్రత్యేకించి, అమెరికా సామ్రాజ్యవాదా, దాని తొత్తుల వ్యతిరేక ఉద్యమానికీ మద్దతిచ్చి, అందులో భాగం కావడానికి నిర్ణయించింది.

**ముగింపు**

కాంగ్రెస్ ప్రధాన ఎజెండా సమాప్తమైన తర్వాత, పదవీ విరమణ చేస్తున్న సి.సి తన ఉమ్మడి స్వయం విమర్శను రాత పూర్వకంగా ప్రతినిధుల ముందు ప్రవేశపెట్టింది. తదుపరి సి.సి మీదా, అందులోని విడి విడి సభ్యుల మీదా ప్రతినిధుల నుండి విమర్శలను ఆహ్వానించింది. అనంతరం నూతన కేంద్ర కమిటీ ఎన్నిక క్రమం ప్రారంభమైంది. నూతన కమిటీ సభ్యుల జాబితా ప్రవేశపెట్టి, సలహాలూ, సూచనల్ని ఆహ్వానించింది. చివరిగా, నూతన కేంద్ర కమిటీ ఎన్నికై, కా. గణపతిని పార్టీ కార్యదర్శిగా తిరిగి ఎన్నుకుంది. ఆ తర్వాత, నూతన కేంద్రకమిటీ ప్రతిజ్ఞ చేసింది. అనంతరం ప్రతినిధులందరూ విప్లవానికీ, కమ్యూనిజానికీ అంకితమవుతూ ఉమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు.

అధ్యక్ష వర్గం తరపున కా. రమ తమ పనికి సబంధించిన సమీక్షనూ, భవిష్యత్ దృష్ట్యా కాంగ్రెస్ ప్రతినిధులు తీసిన పాఠాలను ప్రవేశపెట్టింది. కా. కిషన్ తన ముగింపు వచనాల్ని చెప్పారు. తదుపరి, కాంగ్రెస్ సాధించిన చారిత్రాత్మక విజయాల రూపురేఖలనూ, సుదీర్ఘ కాంగ్రెస్ క్రమం నుంచి పరిణమించిన పంథాను అమలుచేయవలసిన ప్రాముఖ్యతనూ వివరిస్తూ, ప్రధాన కార్యదర్శి కొద్దిసేపు ప్రసంగించారు. గొప్ప ఉత్సాహభరిత వాతావరణమూ, నినాదాల మారుమోతల మధ్య కాంగ్రెస్ విజయవంతంగా ముగిసింది.

కాంగ్రెస్ జరిగినన్ని రోజులూ ప్రతినిధులు ధారాళంగా కవితలు రాశారు. కాంగ్రెస్ మీదా, దాని రాజకీయ ప్రాముఖ్యత గురించీ, హిందీ, తెలుగు భాషల్లో రాశారు. ప్రత్యేకించి కాంగ్రెస్ వేదిక దగ్గర పిల్లల గురించి రాసిన కా. నర్మద (డి.కె) కవిత బాగా కదిలించింది. ఈ సందర్భంగా పాటలు కూడా రాసి, స్వరబద్ధం చేసి, విన్పించారు. ప్రతినిధులు తమ తమ ప్రాంతీయ భాషల్లో పాటల్ని వినిపించేవారు. ప్రతీ సాయంత్రం అర్ధగంటపాటు పాటలూ, నృత్యాలతో అక్కడి స్థానిక సాంస్కృతిక బృందం ప్రదర్శనలు ఇచ్చింది. ఇందులో ఎక్కువ కాంగ్రెస్ సందర్భంగా రూపొందించినవే వున్నాయి. కవితలూ, ఇటీవలి రిపోర్టులూ అతికిస్తూ గోడ పత్రికను కూడా నిర్వహించారు. అమరవీరుల ఫోటోలు కాంగ్రెస్ హాలు అంతటా, గోడ పత్రిక మీదా ప్రదర్శించారు. కవితలూ, నిరంతర నినాదాల్లోనూ వారు చోటు చేసుకునేవారు. కాంగ్రెస్‌కు చేరుకునే క్రమంలో జరిగిన కామ్రేడ్ బి.కె/నవీన్ (చంద్రమౌళి), ఆయన సహచరి కరుణల అమరత్వం, కాంగ్రెస్ అంశాలన్నింటా నినాదాల్లో నిరంతరం మారుమోగింది.

చివరిగా, కాంగ్రెస్ కార్యక్రమాలన్నీ పరిసమాప్తమైన తర్వాత, జండా అవనతోత్సవం జరిగింది. క్యాంపంతా సావధానులై నిలబడి, అంతర్జాతీయ గీతాన్ని ఆలపించిన తర్వాత సుత్తీ కొడవలి హత్తిన అరుణపతాకను ప్రధాన కార్యదర్శి అవనతం చేశారు. తదుపరి, ఆయన కూడా తన ముగింపు వచనాల్ని చెప్పి, కాంగ్రెస్‌కు హాజరై, గొప్పగా విజయవంతం చేయటంలో సహాయపడిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రహ్మాండమైన వారి కృషీ, ఉన్నతస్థాయి క్రమశిక్షణా లేనట్లైతే ఎటువంటి లోపమూ, ఇతరేతర ఆటంకాలూ లేకుండా ఇంత సజావుగా కాంగ్రెస్ జరిగేది కాదనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమమంతటా రహస్యాన్ని పాటించిన ఉన్నతస్థాయి క్రమశిక్షణ వల్లనే ఇది సాధ్యమైంది. విప్లవాన్ని పురోగమింపజేయడానికి, ఇప్పుడామోదించిన డాక్యుమెంట్లతో సాయుధులై, యుద్ధ రంగంలో దూకాలని ఆయన అందరికీ పిలుపునిచ్చారు.

తదుపరి, నూతన కేంద్ర కమిటీ సభ్యులనేకమంది చిన్న చిన్న ప్రసంగాలు చేశారు. కా. కిషన్ మాట్లాడుతూ, ప్రజాయుద్ధాన్ని ఉన్నతోన్నత స్థాయికి పురోగమింపజేయడానికి, ఇప్పుడు కాంగ్రెస్ తన కేంద్ర నిర్ణయాన్ని రూపొందించిందని అన్నారు. ప్రతిదీ యుద్ధానికీ, యుద్ధం కోసమూ తప్పక సిద్ధం కావాలి. పి.ఎల్.జి.ఎ, పి.ఎల్.ఎగా మారే క్రమంలో, గెరిల్లా యుద్ధం మొబైల్ యుద్ధంగా మారి, విముక్తి ప్రాంతాల నిర్మాణం జరుగుతుంది. మనం

చేపట్టవలసిన కర్తవ్యాలన్నింటినీ కాంగ్రెస్ మన ముందుంచిందనీ, ఈ కర్తవ్యాలను పరిపూర్తి చేయడానికి మనమంతా జాగరూకులమవ్వాలనీ ఆయనన్నారు. మహిళల్ని పెద్ద సంఖ్యలో ప్రజాయుద్ధంలోకి తీసుకురావాలని కూడా ఆయన మాట్లాడారు.

అనంతరం, అధ్యక్షవర్గం నుంచి కా. సత్తెన్న, మౌలిక డాక్యుమెంట్లు రూపొందించి, కాంగ్రెస్‌లో సరైన పంథాను రూపొందించిన ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. ప్రభుత్వ సర్వతోముఖ దాడిని, మనం ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేసి ముందుకు తీసుకుపోవడమూ, మూడు మంత్రదండాలను సరిగ్గా ఉపయోగించడమూ ద్వారానే ఎదుర్కోగలమని అన్నారు. గెరిల్లా జోన్ పాంత్రాలను విస్తరింపజేస్తూ, డి.కె, బి-జెలలో విముక్తి ప్రాంతాలను స్థాపించే తక్షణ కర్తవ్యాలను అమలు చేయాలనీ పిలుపునిచ్చారు. చివరిగా, కాంగ్రెస్ జయప్రదం కావటానికి పి.ఎల్.జి.ఎ యూనిట్లూ, మహిళా కామ్రేడ్లూ, సాంస్కృతిక బృందం, వంటశాల కామ్రేడ్లూ, అలంకరణా టీంలూ, ముద్రణా, అనువాద కామ్రేడ్లూ, విద్యుత్ సరఫరా చేసిన కామ్రేడ్లూ, వైద్య బృందమూ, పిల్లల బృందమూ, అన్నింటికంటే ముఖ్యంగా ప్రొటెక్షన్ కామ్రేడ్లూ, ఆ ప్రాంత ప్రజలూ రాత్రింబవళ్ళూ శ్రమించారనీ, ఆవిధంగా కాంగ్రెస్‌ను గొప్పగా విజయవంతం చేయటంలో సహాయపడిన వారందరికీ అధ్యక్షవర్గం తరపున ఆయన అభినందనలు తెలియజేశారు.

తర్వాత, కా. సోను (డి.కె) మాట్లాడుతూ, ఎం-ఎల్-ఎంనూ, మన డాక్యుమెంట్లనూ శత్రువు మీద ఆయుధంలా ఉపయోగించాలన్నారు. ప్రతి గ్రామమూ ప్రజాకోటగా మారాలనీ, ప్రజలతో మరింత గట్టిగా ఐక్యమై, వారిని ఇంకా ఇంకా ఎక్కువగా ప్రజా యుద్ధంలోకి తీసుకురావాలనీ, ప్రజలనూ, పి.ఎల్.జి.ఎనూ సాయుధం చేసే బృహత్తర కర్తవ్యం కూడా మనముందుందనీ ఆయన అన్నారు. జనతన సర్కార్‌ల రూపంలో ప్రజల నూతన అధికారాన్ని బలోపేతం చేసి, అభివృద్ధి చేయాలనీ, ఆవిధంగా వాటిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళాలన్నారు. డి.కె, బి-జెలను విముక్తి ప్రాంతాలుగా తయారుచేయడానికి యావత్తు పార్టీ సిద్ధం కావాలనీ అన్నారు.

చివరిగా, సమావేశాన్ని నిర్వహించిన కా. సునిర్మల్ మాట్లాడుతూ, దేశంలోని ఎక్కువ భాగాలను చుట్టుముట్టే పెద్ద పెద్ద గెరిల్లా యుద్ధ ప్రాంతాలను నిర్మించడంపై కేంద్రీకరించాలని, యావత్తు పార్టీకి పిలుపునిస్తూ ముగించారు. దీనితో కాంగ్రెస్ పరిసమాప్తమై, అందరూ తమతమ ప్రాంతాల్లో ప్రజాయుద్ధానికి నాయకత్వం వహించే కర్తవ్యంతో కాంగ్రెస్ నుండి వెనుదిరిగారు.

ఆవిధంగా, భారతదేశంలో మావోయిస్టు ఉద్యమంలోని రెండు ప్రవాహాల ఐక్యతను కాంగ్రెస్ సుసంఘటితం చేసి, యావత్తు పార్టీకి ఏకీకృత ఆలోచనా విధానాన్ని సాధించింది. ఇది సోషలిజంవైపు వేసే తొలి అడుగుగా, భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేయటంలో ముఖ్యమైన ముందడుగు.

★

*(.....23వ పేజీ తరువాయి)*

విధి. సింగూరు రైతులకు నైతిక మద్దతునివ్వడానికే గాక, వారి న్యాయమైన పోరాటాన్ని సమర్థించడానికి కార్మికుల్నీ, విద్యార్థుల్నీ, యువతనూ, మేధావులనూ మేము కదిలిస్తున్నాం. ఇది విప్లవ మార్క్సిస్టు సంప్రదాయం.

సింగూరు రైతుల ప్రజాస్వామిక పోరాటాన్ని మేము దృఢంగా సమర్థిస్తున్నాం. సింగూరులో బయటివారి జోక్యానికి వ్యతిరేకంగా ఫాసిస్టు దుష్ప్రచారం జరుగుతున్నప్పటికీ, సింగూరు రైతులకు క్రియాశీలక మద్దతివ్వాలని, సింగూరుకు బయటవున్న అన్ని సెక్షన్ల ప్రజానీకానికీ మేము విజ్ఞప్తి చేస్తున్నాం.

టాటాల కోసం సింగూరులో రైతుల భూములను అన్యాయంగా ఆక్రమిస్తున్న 'వామపక్ష' ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కూడా వారికి విజ్ఞప్తి చేస్తున్నాం. అరెస్టయిన ప్రజల్ని వెంటనే విడిచిపెట్టేందుకూ, సింగూరులో భయోత్పాతాన్ని సృష్టించడానికి ఇచ్చిన ఆదేశాలను వెంటనే ఆపేందుకూ ఒత్తిడి చేయాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**ఆజాద్**

**కేంద్ర కమిటీ ప్రతినిధి,**

**సి.పి.ఐ (మావోయిస్టు)**

తేది: 05-12-06

# కామ్రేడ్ గణపతి ప్రారంభోపన్యాసం

ఈ కాంగ్రెస్, 1970లో సి.పి.ఐ (ఎం-ఎల్) నిర్వహించిన 8వ కాంగ్రెస్‌కు కొనసాగింపు. అది నక్సల్బరితో బద్దలైన నూతన విప్లవ ప్రవాహారంభం. 8వ కాంగ్రెస్‌లో అప్పటి ఎం.సి.సి భాగం కానప్పటికీ, ఆ సమయంలో పెద్దమొత్తంలో విప్లవకారులు సి.పి.ఐ (ఎం-ఎల్)లో వున్నారు. రివిజనిజంతోనూ, సి.పి.ఐ(ఎం) నిర్వహించిన 7వ కాంగ్రెస్‌తోనూ స్పష్టమైన విభజన రేఖ గీసినదే 8వ కాంగ్రెస్ సారాంశం. అది నూతన ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాన్నీ, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథానూ, మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానపు సిద్ధాంతాన్నీ స్థాపించి, వ్యవసాయక విప్లవాన్ని, సామాజిక విప్లవానికి ఇరుసుగా పరిగణించింది. కొన్ని ఎత్తుగడల సమస్యలపైనా, మౌలిక వ్యూహాత్మక, సైద్ధాంతిక అంశాలపైనా, ప్రత్యేకించి, సాయుధ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయే ముఖ్యమైన సమస్యపైనా ఎం.సి.సి విభేదించినప్పటికీ, రెండు ధోరణుల సాధారణ ఆలోచనా విధానంలో సారూప్యత వుంది.

మావో మరణానంతరం డెంగ్ రివిజనిజం ముందుకొచ్చిన తర్వాత, రెండు ధోరణులూ అడ్డంకులన్నీ దాటాయి. మొదట 1981లో కలిసి ఆ తర్వాతనే ఇరువురూ విలీనం కావాలని నిర్ణయించటం జరిగింది. కొన్ని కారణాలవల్ల ఇది ఆచరణలోకి రాలేదుగానీ, మునుపటి సి.పి.ఐ(ఎం-ఎల్)(పీపుల్స్‌వార్), ఎం.సి.సి పార్టీల రెండింటి మధ్య మంచి సంబంధాలు కొనసాగాయి. తర్వాత సి.పి.ఐ(ఎం-ఎల్)(పార్టీ యూనిటీ), పీపుల్స్‌వార్ పార్టీలు విలీనమయ్యాయి. ఆ-తదుపరి పీపుల్స్‌వార్, ఎం.సి.సిల మధ్య కొద్ది కాలం ఘర్షణల చీకటి అధ్యాయం చోటు చేసుకుంది. కానీ, 2001లో మరొకసారి, ఇరు పార్టీల ప్రతినిధులూ కలిసి, అప్పటి నుండీ ప్రగతిదాయకంగా లోతైన సంబంధాలు కొనసాగించాము. చీకటి అధ్యాయం కొనసాగిన కాలానికి సంబంధించి ఇరువురమూ స్వయం విమర్శ చేసుకున్నాం. దాదాపు నాలుగు దశాబ్దాల తమ సుదీర్ఘ చరిత్రకు సంబంధించి రెండు ధారలూ లోతైన సమీక్ష జరిపాయి. దాని నుండి పాఠాలు తీసి, పురోగమించటం జరిగింది. ఈ రెండు ప్రవాహాల్లో కూడా ఇప్పుడు అనేక మార్పులు జరిగాయి. ఎం-ఎల్-ఎం ఆధారంగా నూతన పార్టీ స్థాపన జరిగింది. ఇదంతా ఇరు పార్టీల గొప్ప అనుభవాలనుంచి జరిగింది. ప్రధానమైన రెండు మావోయిస్టు ప్రవాహాల విలీనక్రమంలో జనశక్తి లాంటి అనేక చిన్న గ్రూపులు విలీనమవటమూ లేదా విలీన క్రమంలో వున్నాయి. దేశంలోని నిజమైన మావోయిస్టు శక్తుల్ని సంఘటితం చేయటంలో ఈ కాంగ్రెస్ మరింత సహాయపడింది.

గత చరిత్రను పరిశీలిస్తే. ఈ కాంగ్రెస్‌లో ముందుకొచ్చిన ప్రధాన కర్తవ్యాల వైపు మనమిప్పుడు దృష్టి సారించాల్సి వుంది. ఎం-ఎల్-ఎంను దృఢంగా పునరుద్ఘాటిస్తూ, మనదేశ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయిస్తూ, మరింత ఉన్నతస్థాయికి తీసుకుపోవాలి. 1967 నుండి రివిజనిజంపై రాజీలేని పోరాటం సాగించి, ఆ ఒరవడిలో ఎం-ఎల్-ఎంను అన్వయించి, విప్లవాన్ని ముందుకు తీసుకుపోతున్నాం. మన ఆచరణ నుండి నేర్చుకుని, గత ఆచరణను మదింపుచేసి, ఆ క్రమంలో ఉన్నత కర్తవ్యాలను రూపొందించుకోవాలి. ఈ కాంగ్రెస్‌లో మన ఆచరణను కూడా మదింపు చేసి తీవ్రమైన బలహీనతలెక్కడున్నాయో స్పష్టంగా గుర్తించి, వాటిని సవరించుకుని, ఆవిధంగా ఉద్యమాన్ని గెంతుల రూపంలో ముందుకు తీసుకుపోవాలి. ఈ కాంగ్రెస్‌లో మన పథకాలను మెరుగుపరుచుకుని, నూతన కమిటీని ఎన్నుకుని, ఒక టీంగా పని చేయాలి.

భారత విప్లవం, ప్రపంచ శ్రామికవర్గ విప్లవంలో భాగం. ప్రపంచ ప్రజల ప్రధాన శత్రువైన అమెరికా సామ్రాజ్యవాదం తీవ్ర సంక్షోభాన్నెదుర్కొంటోంది. అన్ని వైపుల నుండి ప్రపంచ ప్రజలతో దెబ్బలు తింటోంది. సామ్రాజ్యవాద సంక్షోభం మరింత లోతుగా విస్తరిస్తుంది. ఆవిధంగా, సంక్షోభం తీవ్రమౌతుండగా, భారతదేశంలో కూడా స్వతస్సిద్ధమైన పోరాటాలు బద్దలౌతున్నాయి. కళింగనగర్, ఇంకా ఇతరచోట్ల నిర్వాసితుల పోరాటాలూ, రాజస్థాన్, విదర్భల్లో రైతాంగ ఆందోళనలూ, ఖైర్లాంజి ఘటనానంతర దళితుల పోరాటాలూ తదితరమైనవి అటువంటివే. మొత్తం అంతటా ఇలాంటి పెద్ద పోరాటాలు పెల్లుబుకుతున్నాయి. వీటికి తోడు, అణచివేతకు గురవుతున్న వివిధ జాతులూ సాయుధ పోరాటాలను కొనసాగిస్తున్నాయి. ఇదంతా మన పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటాన్ని పురోగమింపజేయటానికి అద్భుతమైన పరిస్థితిని సృష్టిస్తుంది. మన రెండు పార్టీలు ఐక్యమై, సి.పి.ఐ (మావోయిస్టు) ఏర్పడినప్పటి నుంచీ గత రెండు సంవత్సరాల్లో, మన సాయుధ గెరిల్లా యుద్ధమూ, ప్రజాసంఘాలూ కొంతమేరకు పురోగమించాయి. కొన్ని ప్రాంతాల్లో పథకాలు అభివృద్ధి చెందాయి. కానీ, ప్రస్తుతం మన మీద జరుగుతున్న

శత్రు దాడుల తీవ్రతరీత్యా, ఇంకా చాలా చేయాల్సిన అవసరం వుంది.

మరొక అంశమేమిటంటే, గత 5-6 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో మనం తీవ్ర నష్టాలనెదుర్కొన్నాం. శత్రుదాడి స్థాయి చాలా తీవ్రంగా, క్రూరంగా వుంది. ప్రజా సమూహాలు తాత్కాలికంగా వెనుకపట్టు పట్టినప్పటికీ, మనతోనే వున్నారు. మనం పాఠాలు తీసుకుని, ఇక్కడ ఉద్యమాన్ని సమీక్షించాలి. గుణపాఠాలు తీసుకోవటమూ, ఎ.పి ఉద్యమానికి సంబంధించి మదింపు పాఠాలు తీసుకోవటం కూడా కాంగ్రెస్ ముఖ్య కర్తవ్యాల్లో ఒకటి.

చారిత్రకంగా, భారతదేశంలో మావోయిస్టు ఉద్యమ పెరుగుదలను పరిశీలిస్తే, సి.పి.ఐ(ఎం-ఎల్) ధోరణికి కేంద్రం ఆంధ్రప్రదేశ్ కాగా, ఎం.సి.సి నాయకత్వంలోని ధార బీహార్-ఝార్ఖండ్ ప్రాంతంలో పెరిగింది. ఈ రెండు ప్రాంతాలూ మావోయిస్టు ఉద్యమానికి కేంద్రాలుగా వున్నాయి. ఈనాడు ఎ.పి ఉద్యమం తాత్కాలికంగా తిరోగమనంలో వుండటంతో, దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్ ప్రాంతాలు కేంద్ర స్థానంలో వున్నాయి.

మావోయిస్టు ఉద్యమం కొన్ని నష్టాలనెదుర్కొన్నప్పుడు వివిధ ధోరణులు తలెత్తడానికి కాచుకొని వున్నాయి. కొన్ని మితవాదం వైపు మళ్ళితే, కొన్ని అతివాదం వైపు వెళతాయి. ఏమైనా ఇతరులు సరైన పంథాననుసరించి, విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోయారు. పార్టీ అంతర్గత పోరాటాన్ని సరైన మార్గంలో నిర్వహించడానికి, మనం గత అనుభవాలనుంచి నేర్చుకుని, పాఠాలు తీయాలి. 1985లో పీపుల్స్‌వార్‌లో విభేదాలు తలెత్తినప్పుడు, సరిగ్గా పరిష్కరించ లేకపోయాం. ఆ విధంగా అది చీలికకు దారితీసింది. పీపుల్స్‌వార్‌లో 1992లో మరొకసారి ఇదే పరిస్థితి వచ్చినపుడు విభేదాల్ని సరిగా పరిష్కరించలేకపోయాం. గత ఎం.సి.సిలో కూడా 2001-02లో విభేదాలు తలెత్తి, అవకాశవాద భరత్ బాదల్ గ్రూపు పార్టీ నుంచి వైదొలిగింది. ఇప్పుడు మనం ఈ అనుభవాలను తీసుకుని, పార్టీలో చర్చల్నీ, విభేదాల్నీ ఎలా పరిష్కరించాలనే మెరుగైన జ్ఞానంతో ముందుకు పోతున్నాం.

వీటన్నింటి మీద కాంగ్రెస్ తుది నిర్ణయానికొచ్చి, ఏక కంఠంతో ముందుకు పోతాం. పార్టీలో ఎల్లప్పుడూ ఐక్యతా, విభేదాలుంటాయి. వివిధ కాలాల్లో ఇదో లేక అదో ప్రధానమౌతాయి. పార్టీలో సరైనా, తప్పుడూ ఆలోచనల విభేదాలు ఎల్లప్పుడూ ఉంటాయి. ఈ విభేదాల్ని పరిష్కరించడంలో పార్టీ పరిపక్వత ప్రతిబింబిస్తుంది. ఈ విభేదాల మీద సి.సి చర్చించింది. రెండు ప్రవాహాల (పార్టీల) మధ్య ఐక్యత సూత్రబద్ధమైనది కాదని కొందరు వాఖ్యానించారు. ఇది సరైంది కాదు. పార్టీలో విభేదాల్ని ఎలా పరిష్కరించాలనేదీ, లేదా అటువంటిదేదైనా మనం అర్థం చేసుకోవాలి. అప్పుడే ముందుకు పోగలం.

ఈరోజు, ఇవే కాదు, అనేక సమస్యలు చర్చించడానికీ, వాదోపవాదాలకు, తీర్మానించడానికీ కాంగ్రెస్ ముందున్నాయి. ఈ దృక్పథాల మధ్య పోరాటం ద్వారా మన జ్ఞానాన్ని సంపద్వంతం చేసుకుని, ముందుకు పోవాలి. మెజారిటీ ఆధారంగా అనేక సమస్యలపై మనం తుది నిర్ణయాలు చేస్తాం. ఏకాభిప్రాయం రానప్పుడూ అది ప్రజాస్వామికమే. సరైన భావాలు ఎక్కడ నుంచి వచ్చినా, మనం అంగీకరించడానికి సిద్ధంగా వుండాలి. ప్రధానమైన సమస్యల పైన కేంద్రీకరించి, క్రమశిక్షణతో ఈ కాంగ్రెస్‌లో చర్చలు నిర్వహిద్దాం. మనకున్న పరిమిత సమయంలో, కాంగ్రెస్ నుంచి సాధ్యమైనంత ఎక్కువ సాధించటం చాలా అవసరం. మనదేశంలో విప్లవోద్యమాన్ని గెంతులుగా ముందుకు తీసుకుపోయే క్రమంలో ఉన్నతస్థాయి ఐక్యతను సాధిద్దాం.

లాల్‌సలామ్ ★

---

*(.....20వ పేజీ తరువాయి)*

ఆంధ్ర, ఒరిస్సా డి.జి.పిల నేతృత్వంలో గ్రేహౌండ్స్ (ఎ.పి), ఎలైట్ గ్రేహౌండ్స్ (ఒరిస్సా) బలగాలు రక్తపాతం సృష్టించాయి. ఎందరినో ఎన్‌కౌంటర్‌ల పేరిట కాల్చిచంపాయి.

ఆంధ్రప్రదేశ్ డి.జి.పి ప్రకటన ఒరిస్సాలో విప్లవోద్యమ అణచివేతను సూచిస్తున్నది. ఎ.పి గ్రేహౌండ్స్ బలగాలు ఒరిస్సాలో చేపడుతున్న కూంబింగ్ ఆపరేషన్లను హత్యాకాండను ప్రజాయుద్ధం ద్వారా తిప్పికొడతామని హెచ్చరిస్తున్నాము.

భాస్కర్
కార్యదర్శి
ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ,
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# తెలంగాణ మీద హక్కు తెలంగాణా ప్రజలదే

రోజు రోజుకూ ఉధృతమవుతోన్న ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తెలంగాణ ప్రజల ప్రగాఢ ఆకాంక్షను బలంగా వ్యక్తీకరిస్తోంది. ఈ పోరాటం ఆంధ్ర వలస పాలకుల పీడనకు వ్యతిరేకంగా సాగుతోంది. ఈ పోరాటం ఆంధ్ర వలసపాలకుల ఆసరాతో తమపై పట్టు బిగిస్తోన్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగుతోంది. ఈ పోరాటం భాష రాని వాళ్లుగా తాము గురైతున్న అవహేళనలకు వ్యతిరేకంగా సాగుతోంది. ఈ పోరాటం సంస్కృతి తెలువని వాళ్లుగా తాము పొందుతున్న ఈసడింపులకు వ్యతిరేకంగా సాగుతోంది. వెరసి ఈ పోరాటం తమ సొంత గడ్డపై తెలంగాణ ప్రజల అధికారం కోసం సాగుతోంది.

**ఈ పోరాటం ఈనాటిది కాదు**

ఈ పోరాటం ఏనాటిదో తెల్సుకోవాలంటే తెలంగాణ గత చరిత్రను తడమాల్సిందే. భారతదేశం బ్రిటీష్ ప్రత్యక్ష పీడనలో మగ్గుతున్న కాలంలో, హైదరాబాద్ సంస్థానంలో భాగంగా వున్న తెలంగాణ నిజాంల ప్రత్యక్ష పీడనలో నలిగిపోయింది. ఈ పీడనకు వ్యతిరేకంగా దాదాపు 30, 40 ఏండ్ల పూర్వం నుంచి పోరాడుతూ వస్తూన్న తెలంగాణ ప్రజలు 1946లో సాయుధపోరుకు నాంది పలికారు. ఈ పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించింది. దీన్ని అణచివేయడానికి కాశీం రజ్వీ నాయకత్వంలో నిజాం రజాకార్ల పేరుతో 20 వేల సాయుధ గూండాలను తయారు చేశాడు. అయినా ఈ పోరాటం ఆగలేదు. అనేక గ్రామాలకు విస్తరిస్తూ, విముక్తి చేస్తూ, ఎందరో భూస్వాముల మెడలు వంచుతూ వారి భూములను పేదలకు స్వాధీనం చేస్తూ, 3 వేల గ్రామాల్లో ప్రజా రాజ్యాధికారాన్ని ఏర్పరిచి, మరింత ముందుకు సాగుతూనే వుండింది. ఈ పోరాటం ఇట్లా హోరా హోరీగా సాగుతుండగానే 1947లో బ్రిటీష్ వాళ్లు ఇండియాను వదిలిపోయారు. ఆ తర్వాత అప్పటిదాకా విడిగా వున్న సంస్థానాలన్నీ ఇండియన్ యూనియన్‌లో చేరడానికి ఒప్పుకున్నాయి. కానీ హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడానికి నిజాం ఒప్పుకోలేదు. దానితో నెహ్రూ ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానంపై పోలీసు చర్యను మొదలుపెట్టింది. పెద్ద ప్రతిఘటనేం లేకుండానే నిజాం 1948 సెప్టెంబర్ 18న, లొంగిపోయాడు. కానీ తెలంగాణ ప్రజలు లొంగిపోలేదు. వారి విముక్తి పోరును ఆపలేదు. ఎందుకంటే ఆ పోరాట ఉద్దేశం కేవలం పాలకులు మారడం కాదు. ప్రజల బతుకులు మారడం. అందుకే పోరాటం కొనసాగింది. దానితో ఈ పోరాటం మీదికి నెహ్రూ, పటేల్‌లు తమ సైన్యాన్ని ప్రయోగించారు. అయినా అనన్యమైన త్యాగాలతో పోరాటం ముందుకే సాగింది. ప్రజలు తమ పోరాటాన్ని ముందుకే తీసుకుపోదలిచారు. కానీ నాయకత్వం పార్లమెంటు పందుల దొడ్డిలో పొర్లాడాలని నిర్ణయించుకొని, నెహ్రూ పాదాల ముందు ఎర్ర జెండాను పడేసి, పోరాట శ్రేణులకు తెల్లజెండాను చూపింది. అట్లా 1951లో నాయకత్వపు విద్రోహపు వెన్నుపోటుకు తెల్లబోయిన సమస్త పోరు శ్రేణుల సాక్షిగా వీర తెలంగాణ పోరు విరమించబడింది.

1952లో ఎన్నికలు జరిగి 'ప్రజాస్వామిక' ప్రభుత్వం కూడా ఏర్పడింది. అయితే 1948-52 మధ్య కాలంలో తెలంగాణలోకి ఆంధ్ర వలసల బెడద అధికమయింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వానికీ, తెలంగాణను పాలిస్తున్న నాటి సైనిక ప్రభుత్వానికి స్థానిక ప్రజల మీద నమ్మకం లేకపోయింది. స్థానికులు ఆ పదవుల్లోకి వస్తే తమకు వ్యతిరేకంగా పని చేస్తారేమోననే భయంతో ఇక్కడి ముఖ్యమైన ఉద్యోగాలన్నింటినీ స్థానికేతరులతో నింపేశారు. ఇంగ్లీష్, తెలుగు రాదన్న సాకుతో అప్పటికే ఉద్యోగాల్లో ఉన్న స్థానికులను సహితం తొలగించి ఆ స్థానాల్లో స్థానికేతరులను నియమించారు. ఈ స్థానికేతరులలో అత్యధిక శాతం కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన వాళ్లే. వాళ్లలోనూ అధిక శాతం గుంటూరు, కృష్ణ, గోదావరి జిల్లాలకు చెందిన వారే. అధికారంలో ఉన్న ఈ స్థానికేతరుల అండదండలతో వలసలు మరింతగా విజృంభించాయి. నిజానికి నిజాం కాలం నుంచీ వలసలు మొదలయ్యాయి. అయితే ఈ వలసల మూలంగా స్థానికుల ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండడం కోసం నిజాం ప్రభుత్వం ముల్కి (స్థానిక) నిబంధనలను తయారు చేసింది. నిరంకుశ నిజాం ప్రభుత్వం సహితం స్థానిక ప్రజల గురించి కొంచెం ప్రజాస్వామిక దృష్టితో ఆలోచించింది. కానీ ఈ 'ప్రజాస్వామిక' నెహ్రూ ప్రభుత్వం వలసల ప్రయోజనాల కోసం ముల్కి నిబంధనలను నీరు గార్చింది. దానితో తెలంగాణ ప్రజలు తమ భూములకు, తమ అవకాశాలకు, తమ వనరులకు దూరం కాసాగారు. అంతేగాదు వారి సంస్కృతీ, భాష స్థానికేతరులచేత చిన్న చూపుకూ గురికాసాగినయి.

దానితో 1952లో ముల్కి నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలనే డిమాండ్‌తో పెద్ద ఎత్తున ఉద్యమం చెలరేగింది. ఈ ఉద్యమంలో విద్యార్థులు కీలకమైన పాత్ర వహించారు. ఈ ఉద్యమంలో భాగంగా నిర్వహిస్తున్న పలు ప్రదర్శనలపై పోలీసులు కాల్పులు జరపడం వల్ల ఏడుగురు మరణించారు, అనేకులు గాయపడ్డారు. తదనంతరం ముల్కి నిబంధనలను పటిష్టంగా అమలు చేస్తామని ప్రభుత్వం హామీనివ్వడంతో ఉద్యమం ఆగిపోయింది.

1953లో అప్పటిదాకా మద్రాస్ రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలుగు ప్రాంతం ఆంధ్ర రాష్ట్రంగా ఆవిర్భవించింది. అదే సంవత్సరం భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పాటుచేయాలనే ఉద్యమాలు తీవ్రతరమయ్యాయి. తెలంగాణను ఆంధ్రలో విలీనం చేయాలని ఆంధ్ర నాయకుల వత్తిడి మొదలైంది. ఈ వత్తిడి విశాలాంధ్ర డిమాండ్‌గా ముందుకు వచ్చింది. కానీ తెలంగాణ ప్రజలు విశాలాంధ్రకు సుముఖత చూపలేదు. 1953లోనే నియమించిన రాష్ట్రాల పునర్విభజన కమీషన్ కూడా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనీ, కనీసం ఏడేళ్లపాటు విడి రాష్ట్రంగానే వుండనిచ్చి ప్రత్యేకంగా దానిని అభివృద్ధి పరిచి ఆ తర్వాత రాష్ట్ర శాసనసభలో మూడింట రెండు వంతుల మెజారిటీ నిర్ణయంతో ఆంధ్రలో విలీనం చేయవచ్చని సూచించింది. అయినప్పటికీ విశాలాంధ్రను ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రజల నిరసనలూ, ఆందోళనల నడుమనే తెలంగాణ, ఆంధ్రనాయకులు 'పెద్ద మనుషుల ఒప్పందం' మీద సంతకాలు పెట్టడంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అట్లా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినమైన నవంబర్ 1, 1956, తెలంగాణ చరిత్రలో ఒక చీకటి రోజుగా నిలిచిపోయింది.

భౌతికంగా ఏకమైనా తెలంగాణ, ఆంధ్రల నడుమ అప్పటికే ఏర్పడిన అఖాతం మరింత పెరిగిందే తప్ప తగ్గలేదు. ఫలితంగా 1968 డిసెంబర్‌లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం బయలుదేరింది. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించడం కోసం తెలంగాణ ప్రజా సమితి ఏర్పడింది. నాలుగైదు నెలల్లోనే ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించి పాలకవర్గాలను కలవరపెట్టింది. దానితో ఉద్యమంపై ప్రభుత్వం ఉక్కు పాదాన్ని మోపింది. ఈ అణచివేతలో 370 మంది అమరులయినప్పటికీ ఉద్యమం స్ఫూర్తి దాయకంగా ముందుకు సాగింది. ఈ ఉద్యమం కూడా నాయకత్వం విద్రోహానికి గురైంది. ఆనాడు తెలంగాణ ప్రజా సమితికి అధ్యక్షుడిగా ఉన్న మర్రి చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీతో చేతులు కల్పి ఉద్యమాన్ని నీరుగార్చాడు. ఆ తర్వాత తెలంగాణ ప్రజా సమితిని కాంగ్రెస్‌లో విలీనం చేశాడు. నివురు గుప్పిరించినప్పటికీ తెలంగాణ ఉద్యమం రాజుకొని రాజుకొని 1996 నాటికి మళ్లీ జ్వలించింది. ఇప్పటికీ జ్వలిస్తూనే ఉంది.

## విశాలాంధ్ర పట్ల ఆంధ్ర పాలకులకెందుకింత మక్కువ

తెలంగాణ ప్రజలు మేం విడిపోతాం అంటుంటే, పాలకులు మాత్రం మీరు ఆంధ్రప్రదేశ్‌తో కల్సే ఉండాలని చెప్తున్నారు. మాటలతో మాత్రమే చెప్తున్నారా? లాఠీలతో చెప్తున్నారు. తూటాలతో చెప్తున్నారు. వేట కొడవళ్లతో 17 ముక్కలుగా నరికి మరీ చెప్తున్నారు. ఎందుకిలా? ఒకరా, ఇద్దరా మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను నలిపి పారెయ్యాలని చూస్తున్నది ఎందుకు? ఎందుకంటే కల్సుండడంలోనే అభివృద్ధి ఉందంటున్నారు. విడిపోవడం వేర్పాటువాదమని, కల్సుండడం సమైక్యతా రాగమని ప్రబోధిస్తున్నారు. కాసేపు అభివృద్ధిని పక్కన బెడుదాం. సమైక్యతనే చూద్దాం. యాభైయేళ్లుగా భౌగోళిక ఐక్యత తప్ప తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య ఎన్నడన్నా మానసిక ఐక్యత సాధ్యపడిందా? ఇప్పుడు సమైక్యత పాఠం వల్లె వేస్తున్న ఆంధ్ర పాలకులు ఎన్నడన్నా తెలంగాణ ప్రజలను గౌరవించారా? అలా గౌరవిస్తే తెలంగాణ గడ్డ మీద ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణలోనే కాక, మొత్తంగా దేశ వ్యాప్తంగానే గుర్తింపు పొందిన తెలంగాణ మేధావులను తెలంగాణ నినాదమిచ్చినందుకు, హోలీ ఆడుకున్నందుకు ఒక ఆంధ్ర ఎస్.ఐ లాఠీతో బాదుతాడా? ఆంధ్రా పాలకులు తెలంగాణ వారిదీ ఒక భాషే అనీ, వారిదీ ఒక సంస్కృతే అని ఎన్నడన్నా భావించారా? తెలంగాణకు వలస వచ్చిన తమ ప్రజలకు స్థానిక ప్రజలతో కల్సిమెలిసి ఉండాలని విద్య గరిపారా? తెలంగాణకు వలస వచ్చిన ఆంధ్రా వాళ్లందరూ యాభైయేళ్ల తర్వాత కూడా ఆంధ్ర వాళ్లుగానే వున్నారు, ఉండదల్చుకున్నారు. అలాగే వుండాలనుకుంటే ఎవరికీ అభ్యంతరం ఉండనక్కర్లేదు. కానీ తెలంగాణను కూడా ఆంధ్రగా మార్చేయాలని చూస్తున్నారు. తెలంగాణ భాషను వెక్కిరించి, వాళ్ల సంస్కృతిని ఎద్దేవా చేసి, తెలంగాణ వాళ్లు తమ సొంత భాషను మాట్లాడ్డానికి, రాయడానికి, చదువడానికి సిగ్గుపడే, ఇబ్బందిపడే పరిస్థితిని కల్పిస్తున్నారు. తెలంగాణ వారిపై తమ భాషా, సంస్కృతులను రుద్దుతున్నారు. ఇక్కడ ఆంధ్రాకు చెందిన సామాన్య ప్రజలను తప్పు పట్టడం లేదు. వాళ్లలో తెలంగాణ ప్రజల పట్ల, వారి భాషపట్ల, సంస్కృతి పట్ల చిన్న చూపును కల్పిస్తున్నది ఆంధ్రా పాలకవర్గాలే. ఇదీ ఆంధ్రా పాలకుల్లోని సమైక్యత!

ఇక అభివృద్ధి సంగతి చూద్దాం! సమైక్య రాష్ట్రం ద్వారా సాధించదల్చుకుంటున్నది మొత్తం అన్ని ప్రాంతాల అభివృద్ధినా? కోస్తాంధ్ర అభివృద్ధిని మాత్రమేనా? కోస్తాంధ్ర అభివృద్ధిని

మాత్రమేననేది స్పష్టమైతుంది. అసలు విశాలాంధ్ర నినాదం ఇవ్వడంలోనే ఆంధ్రా పాలకవర్గాల స్వార్థం, దురాక్రమిత ఆలోచన దాగివుంది. నిజాం పాలనలోని తెలంగాణ కంటే బ్రిటీష్ పాలనలోని కోస్తాంధ్రా ప్రాంతం అనేక రంగాల్లో అభివృద్ధి చెందింది. ముఖ్యంగా బ్రిటీష్‌వాళ్లు కట్టించిన ఆనకట్టల వల్ల డెల్టా ప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి చెందింది. వ్యవసాయం లాభసాటిగా మారడంతో మరిన్ని భూముల కోసం ఇక్కడి భూస్వాముల అన్వేషణ మొదలైంది. అందులో భాగంగా సారవంతమైన తెలంగాణ భూములపై వీరి కన్నుబడింది. అంతేకాదు కోస్తాలో భూముల విలువ విపరీతంగా పెరగడంతో సాధారణ రైతులు సహితం తమ భూములను అమ్ముకొని ఆ డబ్బుతో తెలంగాణలో మూడు, నాలుగు రెట్ల భూములను కొనుక్కొని ఇక్కడ స్థిరపడిపోయారు. వీరిలోని కొందరు భూస్వాములుగానూ రూపాంతరం చెందారు. ఇట్లా అభివృద్ధి చెందిన వ్యవసాయ రంగం నుండి ఏర్పడిన మిగులు మిగితా రంగాలకు పెట్టుబడులుగా మారడమూ మొదలైంది. మరి ఈ పెట్టుబడులకు వనరులు కావాలి, మార్కెట్ కావాలి. అందుకే వనరుల సిరులతో నిండిన తెలంగాణ మీద వీరి కన్నుపడింది. నెహ్రూ కూడా విశాలాంధ్ర నినాదం వెనుక దురాక్రమణపూరిత సామ్రాజ్యతత్వం దాగి ఉందన్నాడు. అలా వ్యాఖ్యానించిన నెహ్రూ ఆ తర్వాత ఆంధ్రా పాలకవర్గాల వత్తిడికి లొంగి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాడు.

ఈ నిర్ణయం తెలంగాణకు నష్టదాయకంగా మారింది. ఆంధ్రుల పాలనలో తెలంగాణలోని అన్ని రంగాల అభివృద్ధికీ తీవ్ర ముప్పు వాటిల్లింది. వ్యవసాయ రంగాన్నే తీసుకుంటే విలీనానికి ముందు తెలంగాణ భూములకు వివిధ ప్రాజెక్టుల ద్వారా అందుతున్న నీటిని, విలీనం తర్వాత ప్రభుత్వం కుదించింది. దీనివల్ల 22 లక్షల ఎకరాలకు సరిపడే నీరు తగ్గిపోయింది. ఒక్క శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటిని కుదించడం వల్లే 10 లక్షల ఎకరాల ఆయకట్టు తగ్గిపోయింది. ఈ విధంగా ఇక్కడి లక్షల ఎకరాల భూములను బీడు పెడుతూ ఇక్కడి నీళ్లను కోస్తా భూముల్లోకి తీసుకెళ్తున్నారు. ఫలితంగా కాలువల ద్వారా తెలంగాణలోని 4.17 శాతం భూములకు మాత్రమే నీళ్లందుతుండగా, కోస్తాలో మాత్రం కాలువల ద్వారా 28.33 శాతం భూములకు నీళ్లందుతున్నాయి. నీటి ప్రాజెక్టుల విషయంలో కూడా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. కోస్తాకు లబ్ధి చేకూర్చే ప్రాజెక్టులను తెలంగాణలోని వందల గ్రామాలను ముంచుతూ ఆఘమేఘాల మీద నిర్మిస్తున్న ప్రభుత్వాలు తెలంగాణకు లబ్ధి చేకూర్చే ప్రాజెక్టులను మాత్రం నిర్మించ పూనుకోవడం లేదు. కంటి తుడుపుగా కొన్ని ప్రాజెక్టులను వాగ్దానం చేసినప్పటికీ వాటి నిర్మాణాన్ని ప్రారంభించడం లేదు. నిర్మాణం ప్రారంభించిన ప్రాజెక్టులు కూడా ఏండ్ల తరబడి నత్తనడక నడుస్తున్నాయి. ప్రస్తుతం నత్తనడక నడుస్తున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తే 30 లక్షల ఎకరాలకు నీరందుతుంది. కానీ వాటిని పూర్తి చేసే ఉద్దేశం అభివృద్ధిని వల్లించే 'సమైక్యతా' వాదులకు లేదు. నీటి పారుదల కోసం తెలంగాణకు ఇప్పటిదాక 44.28 శాతం ఖర్చు చేయాల్సి వుండగా 15.5 శాతం మాత్రమే ఖర్చు చేశారు. అదే కోస్తాకు 32.04 శాతం ఖర్చు చేయాల్సి వుండగా 75 శాతం ఖర్చు చేశారు. ఇలా జల వనరుల విషయంలో తెలంగాణకు చెప్పలేనంత అన్యాయం జరుగుతోంది.

ఈ అన్యాయం వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అంతేకాదు, కోస్తాకు నిరవధికంగా నీళ్లందించడం కోసం తెలంగాణలోని విద్యుత్ రంగాన్ని కూడా ప్రభుత్వాలు దెబ్బతీస్తున్నాయి. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల కింద విద్యుత్ ఉత్పత్తిని ఆపేశాయి. ఎందుకంటే విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలో కొన్ని నీళ్లు కిందికి పోతయి. అట్ల పోవడం వల్ల జూన్‌లో కోస్తాకు నీరందదు. ప్రభుత్వాలు పాల్పడుతున్న ఇటువంటి వివక్షాపూరిత చర్యల వల్ల తెలంగాణలో విద్యుత్ ఉత్పాతకత చాలా తక్కువగా ఉంది. 1956లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే 213 మెగావాట్ల విద్యుత్‌లో మూడువంతుల ఉత్పత్తి తెలంగాణదే. ప్రస్తుతం కోస్తా, రాయలసీమల్లో 4,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంటే తెలంగాణలో 350 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల కరెంట్ కోతలతో మోటార్లు నడువక పంటలు ఎండిపోతున్నాయి. తెలంగాణ బొగ్గుతో, తెలంగాణ నీళ్లతో విద్యుత్‌ను తయారు చేసుకుని ఆంధ్ర ప్రాంతం ముందుకు పోతుంటే, అన్ని వనరులు వుండీ ప్రభుత్వాలు చేస్తోన్న అన్యాయం మూలంగా తెలంగాణ వెనక్కు అడుగేస్తోంది.

పారిశ్రామిక రంగంలోనూ ఇదే అన్యాయం కనబడుతుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణలో కొత్త పరిశ్రమలను పెద్దగా స్థాపించకపోగా, నిజాం కాలం నుండి నడుస్తున్న పరిశ్రమలను మూసివేయడమో, ప్రయివేటీకరించడమో చేస్తున్నారు. తెలంగాణలోని పరిశ్రమల్లో 12 శాతం తెలంగాణ వారివి కాగా 60 శాతం ఆంధ్రావారివి తెలంగాణలోని ప్రయివేటు, ప్రభుత్వ పరిశ్రమల్లో పని చేస్తున్న ఉద్యోగుల్లో తెలంగాణ వారు 23 శాతం వుంటే కోస్తావారు 61 శాతం ఉన్నారు.

సింగరేణిలో రెక్కలు, ముక్కలు చేసుకుని మరణానికి సహితం

దారితీసే ప్రమాదకరమైన ఉద్యోగాల్లో తెలంగాణ వాసులు వుంటే అధికారులు మాత్రం కోస్తావారు. తెలంగాణలో ఉన్న బి.హెచ్.ఇ.ఎల్, ఇ.సి.ఐ.ఎల్, ఐ.డి.పి.ఎల్, ఐ.డి.ఎల్, హెచ్.ఎం.టి తదితర కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల్లో తెలంగాణ ఉద్యోగులు 10 శాతం ఉంటే కోస్తా వారు 90 శాతం ఉన్నారు.

పారిశ్రామికేతర ఉద్యోగ రంగం పరిస్థితి కూడా ఇంతకంటే భిన్నంగాలేదు. రాష్ట్రంలో ఉన్న 15 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల్లో 2 లక్షల మంది మాత్రమే తెలంగాణ వారు. ఈ రెండు లక్షల్లో కూడా కింది స్థాయి ఉద్యోగులే అత్యధిక శాతం. అలాగే రాష్ట్రంలో ఉన్న 60 వేల బ్యాంకు ఉద్యోగుల్లో తెలంగాణ వారు 11 శాతం మాత్రమే. రాష్ట్రంలో ఉన్న 531 మంది జ్యుడీషియల్ అధికార్లలో 92 మంది మాత్రమే తెలంగాణ వాళ్లు. హైకోర్టులో ఉన్న 22 మంది న్యాయమూర్తుల్లో ఇద్దరు ముగ్గురు మాత్రమే తెలంగాణవారు. హైకోర్టు ఉన్నది మాత్రం తెలంగాణలో. ఈ వివక్ష మూలంగా తెలంగాణను నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తున్నది.

విద్యా రంగం విషయంలోనూ తెలంగాణ తీవ్ర అన్యాయానికి గురవుతోంది. కోస్తాలో 46.22 శాతం అక్షరాస్యత ఉండగా తెలంగాణలో 35 శాతం మాత్రమే వుంది. రాష్ట్రంలోని దాదాపు సగం జనాభా తెలంగాణలోనే ఉన్నప్పటికీ విద్యా సంస్థలు మాత్రం 25 శాతం కంటే తక్కువే ఉన్నాయి.

ఇట్లా ఏ రంగాన్ని ముట్టుకున్నా తెలంగాణ వెనుకబాటు తనం స్పష్టంగా కనబడుతుంది. ఈ వెనుకబాటుకు కారణమేంటి? వనరులు లేకనా? ఆంధ్రతో పోలిస్తే తెలంగాణతో భూ, జల, అటవీ, ఖనిజ, మానవ... అన్ని వనరులూ ఎక్కువే. సారవంతమైన భూములున్నాయి. సమృద్ధిగా నీళ్లున్నాయి. కష్టపడే తత్వమున్న మనుషులున్నారు. కానీ ఈ నీళ్లను ఈ భూముల్లో పారనీయరు. అందుకే ఇక్కడి భూములు దాహంతో నోళ్లు తెరుచుకుంటయి. రైతులు ఆకలితో ఆత్మహత్యలు చేసుకుంటరు. లేదంటే తమ భూములనూ, వూర్లనూ వదిలేసి వలసపోతరు. పాలమూరు లేబర్లుగా దేశవ్యాప్తంగా 'ప్రసిద్ధి' పొందుతరు. అదే సమయంలో తెలంగాణకు వలస వచ్చిన ఆంధ్రా పెట్టుబడిదారులూ, భూస్వాములు మాత్రం తెలంగాణకు గుత్తాధిపతులవుతరు. పైగా మేం రాకముందు ఇక్కడేముందీ మేమే కదా ఇక్కడి ప్రజలకు వ్యవసాయం నేర్పింది. మేమే కదా హైదరాబాద్‌ను నిర్మించింది అంటరు.

అట్లా తెలంగాణ ప్రాంతం, తెలంగాణ ప్రజలు కోల్పోయిన ప్రతి వనరూ, ప్రతి అవకాశం ఆంధ్రకు దక్కింది. మరి తెలంగాణ విడిపోతే ఈ అవకాశాలను, ఈ వనరులను ఎలా దోచుకోగలరు? అందుకే విశాలాంధ్ర పట్ల ఆంధ్రకు అంత మక్కువ.

## సమైక్యాంధ్రలో దాగున్న సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు

ప్రపంచంలో ఏ మూల వనరులున్నా గద్దలా తన్నుకుపోవాలని చూసే సామ్రాజ్యవాదులు 'కోటి రతనాల వీణ'ను ఎలా వదులుతారు? తెలంగాణను ఏలుతున్న వలసపాలకులను తమకు తొత్తులుగా మార్చుకొని సామ్రాజ్యవాదులు చేస్తున్న దోపిడీ అంతా యింతా కాదు. ముఖ్యంగా చంద్రబాబునాయుడు అమెరికా సామ్రాజ్యవాదానికి బంటులా మారి తెలంగాణను దోచిపెట్టాడు. అతని పాలనలోనే అనేక ప్రభుత్వ సంస్థలు ప్రయివేటు వ్యక్తుల, బహుళజాతి సంస్థల చేతుల్లోకి పోయాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పేర జంటనగరాల్లోకి సామ్రాజ్యవాద పెట్టుబడులు వరదలా వచ్చిపడ్డాయి. సామ్రాజ్యవాదుల సదుపాయాల కోసం జంటనగరాలను 'హైటెక్'గా మార్చాడు. తెలంగాణకే గర్వకారణమైన సింగరేణిని సహితం బహుళజాతి సంస్థల చేతుల్లో పెట్టడానికి రంగం సిద్ధం చేశాడు.

రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు బాటలోనే మరింత సాగిలా పడుతున్నాడు. పోలవరం, పులిచింతల వంటి ప్రాజెక్టుల ద్వారా రింగు రోడ్డుల ద్వారా తెలంగాణను ధ్వంసం చేస్తూ సామ్రాజ్యవాద దోపిడీకి మార్గం మరింత సుగమం చేస్తున్నాడు.

ఇటువంటి ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాడుతూ వస్తున్నారు. సామ్రాజ్యవాదులకు తెలంగాణ ప్రజల పోరాట పటిమ బాగా తెల్సు. అంతేకాదు పాశవిక నిర్బంధకాండ మూలంగా ప్రస్తుతం బలహీనపడినా నివురుగప్పిన నిప్పులా ఉన్న మావోయిస్టు పార్టీ గురించీ తెల్సు. ఏ మాత్రం అవకాశం వచ్చినా ఈ నివురుగప్పిన నిప్పు సమస్త దోపిడీ పీడనలను తుడిచిపెట్టే దావాలనం అవుతుందనీ తెల్సు. మరి ఈ పోరాటాలను అణచిపెట్టి తమ దోపిడీకి మార్గం సుగమం చేసే ఇటువంటి వలసపాలకులు లేకుంటే తెలంగాణపై తమ దోపిడీ ఎలా సాగుతుంది? కాబట్టి సామ్రాజ్యవాదులు తెలంగాణపై వలసపాలనే ఉండాలని కోరుకుంటారు. తమ కోరికను నెరవేర్చుకోవడానికి అణచివేతలో వలసపాలకులకు అండగా నిలబడుతారు.

## ప్రత్యేక తెలంగాణా - పలు పార్లమెంటరీ పార్టీల వైఖరి

**తెలంగాణ రాష్ట్ర సమితి** (తె.రా.స) తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే పుట్టినట్టుగా పేరు పడింది. అయితే ప్రజా పోరాటాల ద్వారా పాలకవర్గాలను లొంగదీసుకునే ఉద్దేశం దీనికి లేదు.

లాబీయింగ్ ద్వారా, పైరవీల ద్వారా తెలంగాణను సాధించేసెయ్యాలని అది అనుకుంటోంది. అది కోరుకునేది ప్రత్యేక తెలంగాణనే కానీ ప్రజాస్వామిక తెలంగాణను కాదు. ఏ దోపిడీ నుంచి విముక్తి పొందాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారో ఆ దోపిడీ నుంచి తెలంగాణను విముక్తి చేసే ఉద్దేశం స్వభావరీత్యా తెరాసకు ఉండదు. అది అన్ని బూర్జువా పార్టీల వలె దోపిడీ శక్తులకు ప్రాతినిధ్యం వహించే ఒక పార్టీ మాత్రమే. అందుకే దానికి పోరాటాలంటే భయం. పైగా సుసంపన్నమైన పోరాట చరిత్ర ఉన్న తెలంగాణ ప్రజలను పోరాటోన్ముఖులను చేస్తే ఆ పోరాటాలు తననే ధిక్కరిస్తాయని, ఆ పోరాటాలు తాను కోరుకుంటున్న తెలంగాణను గాక ప్రజాస్వామ్య తెలంగాణను సాధిస్తాయని దానికి భయం. అందుకే అది సునాయాసంగా తెలంగాణను సాధించేసే ప్రయత్నాల్లో పడింది.

2004 ఎన్నికల సమయంలో ప్రత్యేక తెలంగాణ పాటపాడిన కాంగ్రెస్‌తో చేతులు కలిపి ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొంది. ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర పాలనల్లో భాగస్వామురాలయింది. కానీ కాంగ్రెస్ ఏరు దాటాక తెప్ప తగలెయ్యటంతో తెరాస దిక్కుతోచని స్థితిలో పడ్డది. అయినా ప్రజలను భ్రమల్లోనే ఉంచే ప్రయత్నంలో భాగంగా సోనియా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఇదిగో వస్తోంది, అదిగో వస్తోందని రెండున్నరేళ్లు కాలయాపన చేసింది. ఈలోగా కాంగ్రెస్ తెరాసలో ముసలం పుట్టించి కొందరు ఎమ్మెల్యేలను కొనేసింది. ఇక ప్రజలు తమ మీద భ్రమల్ని కోల్పోతున్నారనే విషయం 2006లో జరిగిన స్థానిక ఎన్నికల ఫలితాలను బట్టి స్పష్టంగా అర్థమయ్యేటప్పటికి కాంగ్రెస్ భ్రమల్నుంచి తాము అప్పుడే బయటపడ్డట్లు నటిస్తూ తెరాస అధినేతలు చంద్రశేఖర్, నరేంద్రలు రాజీనామా చేశారు. ఆ తర్వాత కొన్నాళ్లు విస్తృతమైన ప్రజా ఆందోళనలూ, సమీకరణలు చేపట్టారు. ఆ తర్వాత జరిగిన కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల్లో చంద్రశేఖర్‌రావు అధిక మెజారిటీతో గెలిచాడు. ఆ గొప్పతనం చంద్రశేఖర్‌దీ కాదు, తెరాసదీ కాదు, అది తెరాస ఇస్తోన్న ప్రత్యేక తెలంగాణ నినాదానిది మాత్రమే.

**కాంగ్రెస్ పార్టీ** తెలంగాణ ప్రజలకు ప్రధాన శత్రువు. మొదటి నుంచీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఉక్కుపాదంతో నలిపివేస్తున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకి వుంది. నిజాం సేనలను ఎదిరించి నిలదొక్కుకున్న 1946-51 నాటి తెలంగాణ పోరాటాన్ని అణచివేసి చరిత్రకు తీరని ద్రోహం చేసింది కాంగ్రెస్. ఆ తర్వాత ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా తెలంగాణను ఆంధ్ర రాష్ట్రంలో కల్పింది. విశాలాంధ్ర నినాదంలో సామ్రాజ్యతత్వముందని మొదట వ్యాఖ్యానించిన నెహ్రూ ఆ తర్వాత విశాలాంధ్రను ఏర్పాటు చేసి తన రెండు నాల్కల ధోరణిని ప్రదర్శించాడు. తెలంగాణను విడి రాష్ట్రంగానే ఏర్పాటు చేయాలనే రాష్ట్రాల పునర్విభజన కమీషన్ (ఎస్.ఆర్.సి) సూచనను కూడా అది తోసిరాజంది. 1968లో వచ్చిన తెలంగాణ ఉద్యమంపై ఉక్కుపాదాన్ని మోపడమే గాక దాని నాయకత్వాన్ని కొనేసిన నీచ చరిత్ర కూడా దీనికి వుంది.

ఆంధ్రప్రదేశ్‌లో 10 ఏళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ 2004 ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రజలను ఆకర్షించడం కోసం ప్రత్యేక తెలంగాణను వాగ్దానం చేసింది. యు.పి.ఎ తన కనీస ఉమ్మడి కార్యక్రమంలో కూడా దాన్ని చేర్చింది. కానీ అధికారంలోకొచ్చాక అది మాట తప్పింది. కాంగ్రెస్ అధిష్టానం ఏకాభిప్రాయ సాధన అనీ, ప్రణబ్ కమిటీ అనీ, రెండవ ఎస్.ఆర్.సి అనీ, లోపాయికారిగా వ్యవహరిస్తుంటే రాజశేఖర్‌రెడ్డి మాత్రం ఏ దాపరికం లేకుండా ప్రత్యేక తెలంగాణ పట్ల తన వ్యతిరేకతను బయట పెట్టుకున్నాడు.

నిజానికి కాంగ్రెస్ చెప్తోన్న ఏకాభిప్రాయ సాధన, ప్రణబ్ కమిటీ, రెండవ ఎస్.ఆర్.సి ఇవేవీ సహేతుకమైనవి కావు. ఏ బిల్లుకూ పట్టించుకోని ఏకాభిప్రాయ సాధనను ఈ బిల్లుకే ఎందుకు పట్టించుకుంటున్నట్టు? 'తెలంగాణ'కు సమ్మతిస్తే యు.పి.ఎ నుండి వైదొలుగుతానని ఏ పార్టీ బెదిరించలేదు. ఇప్పుడు సి.పి.ఐ కూడా మద్దతిస్తోంది. సి.పి.ఎం కూడా అవకాశవాదంతోనే అయినా కాంగ్రెస్ ఇస్తే మేం వద్దంటామా అంటోంది. ప్రధాన ప్రతిపక్షమైన బి.జె.పి కూడా తెలంగాణకు మద్దతునిస్తోంది. మరి ఏకాభిప్రాయ సాధన తెలంగాణను ఏర్పాటు చేయడం కోసమా? తెలంగాణను అడ్డుకోవడం కోసమా? ఇక ప్రణబ్ కమిటీ ఆవశ్యకత ఏంటి? మొదటి ఎస్.ఆర్.సి నివేదికలో తెలంగాణ గురించి స్పష్టమైన సూచనలు, అభిప్రాయాలుండగా ప్రణబ్ కమిటీని ఎందుకు వేసినట్టు? ఇప్పుడు మళ్లీ రెండవ ఎస్.ఆర్.సి నిర్ణయం తీసుకొంది. మరి ప్రణబ్ కమిటీ నివేదిక ఏమయినట్టు? ఇవన్నీ కాలయాపన చర్యలు. అంతేకాదు రెండవ ఎస్.ఆర్.సి ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకమైన నివేదికలను తెప్పించే కుట్రకు కూడా పాల్పడవచ్చు.

ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో పి. జనార్ధన్ రెడ్డి వంటివారు తెలంగాణను బాహాటంగానే సమర్థిస్తున్నారు. ఈ విషయంలో రాజశేఖర్‌రెడ్డి వైఖరిపై విరుచుకుపడుతున్నారు కూడా. అయినా తన పార్టీలోని ముఖ్యుల అభిప్రాయాలను సహితం కాంగ్రెస్ పార్టీ ఎందుకు పట్టించుకోవడం లేదు? ఎందుకు ఒక ప్రాంతపు

ప్రజలందరి ఆకాంక్షలను తొక్కిపడుతోంది? తెలంగాణ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రకటిస్తూ నెహ్రూ, ఒకవేళ తెలంగాణ, ఆంధ్రలకు పొసగకపోతే భవిష్యత్తులో ఆలుమగల వలె రెండు ప్రాంతాలు విడిపోవచ్చని సూచించాడు. మరి ఆ నెహ్రూ పార్టీ ఇప్పుడెందుకు తెలంగాణను విడిపోనివ్వడం లేదు? దీని వెనుక ఆ పార్టీ వర్గ స్వభావముంది. వలసవాదులకు, సామ్రాజ్యవాదులకు, బహుళజాతి సంస్థలకు ఊడిగం చేసే దాని స్వభావరీత్యానే అది ప్రత్యేక తెలంగాణను వ్యతిరేకిస్తోంది.

**తెలుగుదేశం పార్టీ** కూడా ప్రత్యేక తెలంగాణకు పచ్చి వ్యతిరేకమైన పార్టీనే. 'ఆరు కోట్ల ఆంధ్రుల' ఆత్మగౌరవం కాపాడ్డం కోసమంటూ తెలుగుదేశం పుట్టింది. అప్పటికి ప్రత్యేక అస్తిత్వమంటూలేని, తెలుగు ప్రజలు తెలుగుదేశాన్ని విశేషంగా ఆదరించారు. అయితే కోస్తాకు చెందిన ఎన్.టి.ఆర్ 'ఆరు కోట్ల ఆంధ్రుల' ప్రయోజనాల కోసంగాక కోస్తాంధ్రుల ప్రయోజనాలకు, అందులోనూ కమ్మకుల ప్రయోజనాలకు పెద్దపీఠం వేశాడు. ఇప్పటికీ కోస్తా కమ్మ కులాల ప్రయోజనాలకే తె.దే కట్టుబడి వుంది. సమైక్యాంధ్రలోనే తెలుగు ప్రజల ప్రయోజనాలుంటాయని దాని వాదన. తెలుగు ప్రజలంటే దాని దృష్టిలో ఆంధ్ర ప్రజలు మాత్రమే. ఆ 'తెలుగు' ప్రజల ప్రయోజనాల కోసం, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను బలిపెట్టడానికి సిద్ధపడింది. అందుకే అది ప్రత్యేక తెలంగాణను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కనుక తెలంగాణ ఉద్యమంపై దాని పాలనలో తీవ్ర నిర్బంధానికి పాల్పడింది. బెల్లి లలిత వంటి తెలంగాణ ఉద్యమకారులను పాశవికంగా హత్య చేసింది.

2004 ముందస్తు ఎన్నికల్లో తె.దే.పాకు ఒక ముఖ్యమైన నినాదం సమైక్యాంధ్ర. ఆ నినాదం చిత్తుగా ఓడిపోయినప్పటికీ చంద్రబాబు తన వైఖరిని మార్చుకోలేదు. అయితే తె.దె.పాలోనే తెలంగాణ ఎమ్మెల్యేల్లో ముఖ్యంగా దేవేందర్ గౌడ్ వంటి వారిలో తెలంగాణ పట్ల సానుకూల వైఖరి వుంది. తన పార్టీలోని భిన్నాభిప్రాయమే కాక ఇటీవల కాలంలో ఉధృతమవుతున్న తెలంగాణ పోరాటం కూడా చంద్రబాబును చికాకు పెడుతోంది. అందుకే తెలంగాణ గురించి ఎటువంటి వ్యాఖ్యాలు చేయవద్దని తన పార్టీ నాయకులను ఆదేశించాడు. త్వరలో తమ పార్టీ వైఖరిని ప్రకటిస్తామని చెప్తున్నాడు.

దీనిని బట్టి తె.దే.పా తెలంగాణ అనుకూల వైఖరిని తీసుకుంటుందని భావించగలమా? ఒకవేళ అలా తీసుకోదల్చినట్టయితే కాలయాపన ఎందుకు? పరిస్థితులు, ప్రజాభిప్రాయాలు, పోరాటాలు అన్నీ తేట తెల్లంగానే ఉన్నాయి. ఇంకా పరిశీలించవల్సిందీ, ఆలోచించవల్సిందీ ఏముంది? కానీ దాని ఉద్దేశం అది కాదు. తెలంగాణను వ్యతిరేకించి ఇప్పటికే ప్రతిపక్షంలోనున్న తన స్థానాన్ని మరింత దిగజార్చుకునే సాహసం చేయదల్చుకోవడం లేదు. అది కొన్నాళ్లపాటు తటస్థ వైఖరి నయమనుకుంటోంది.

**సి.పి.ఐ, సి.పి.ఎం**లు తమ వేర్లను కోస్తాలో కల్గి ఉన్నాయి. అందుకే పేరుకు కమ్యూనిస్ట్ పార్టీలైనా వలసవాద ప్రయోజనాలను కాపాడ్డంలో ఇవెన్నడూ శషభిషలకు గురికావు. నిజానికి ఆనాడే విశాలాంధ్ర నినాదాన్ని తీసుకురావడంలో వీటి పాత్ర ఉన్నది. అయితే నేడు వీస్తోన్న తెలంగాణ గాలికి ఎదురునిలబడితే కుప్పకూలడం ఖాయమని భావించిన సి.పి.ఐ తన వైఖరిని మార్చుకుని తెలంగాణకు మద్దతు ప్రకటించింది. ఇన్నాళ్లూ సమైక్యతా మంత్రం చదువుతూ అభివృద్ధి ప్యాకేజీ చాలునన్న సి.పి.ఎం, కాంగ్రెస్ ఇస్తే మేం వద్దనం అని ఇప్పుడు ప్రకటించింది. ఎట్లాగూ కాంగ్రెస్ ఇవ్వదనే భరోసాతో అది దాని వైఖరిని సడలించుకున్నట్టు నటిస్తోంది. లేకుంటే తెలంగాణలో దానికి పుట్టగతులుండవని గ్రహించింది. అట్లా దాని అవకాశవాద వైఖరిని చాటుకుంది.

**బి.జె.పి** 1998లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా ఒక ఓటు రెండు రాష్ట్రాలు అనే నినాదంతో ప్రచారం చేసింది. కానీ ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చాక తెలంగాణను విస్మరించింది. తెలుగుదేశంతో స్నేహ సంబంధాలను నెలకొల్పుకోవడం కోసం అది తెలంగాణ నినాదాన్ని పక్కన పెట్టింది. తెలుగుదేశంతో తన సంబంధాలు బెడిసి కొట్టిన తర్వాత అది మళ్లీ తెలంగాణ పాటెత్తుకొంది. తెలంగాణలో తన స్థానాన్ని కొంచెమన్నా మెరుగు పరుచుకోవడానికి దానికి ఇంతకు మించిన సదవకాశం లేదనిపించింది. అంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి మద్దతు నివ్వడం కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకోసం, అవకాశవాద పొత్తులకోసమే అది పాకులాడుతుందన్నది స్పష్టం. ఒకవేళ అది తెలంగాణ నినాదంపై గట్టిగా నిలబడినప్పటికీ ఒక మతతత్వ పార్టీగా, పచ్చి ప్రగతిశీల వ్యతిరేక పార్టీగా దానిని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ దరిచేరనీయరు.

పార్లమెంటరీ పార్టీ కాకపోయినా ఇక్కడ **తల్లీ తెలంగాణ** సంస్థ గురించి కూడా చెప్పుకోవాలి. సినీనటి విజయశాంతి తెలంగాణ సాధన కోసమే తల్లీ తెలంగాణను స్థాపించినట్టు చెప్పుకుంటోంది. త్వరలో తల్లీ తెలంగాణ పార్టీని కూడా స్థాపిస్తానని చెప్పుకుంటోంది. పోరాటం ద్వారానే తెలంగాణ సాధ్యమని ఆమె

పదే పదే నొక్కి చెప్తున్నప్పటికీ అటువంటి పోరాటాలను నిర్మించేవైపు ఆమె కృషి ఉండడం లేదు. అడపా దడపా కొన్ని కార్యక్రమాలకు మాత్రమే ఆమె పరిమితమవుతోంది.

## 'తెలంగాణ' ఏర్పాటుపై కొన్ని అహేతుక వాదనలు

ప్రత్యేక తెలంగాణను వ్యతిరేకించే కొన్ని వాదనలను చూద్దాం. వీటిలో ముఖ్యమైనది చిన్న రాష్ట్రాలు అభివృద్ధికి ఆటంకమనేది. ఈ వాదనలో ఎటువంటి శాస్త్రీయతా లేదు. ఏ రాష్ట్రపు అభివృద్ధి అయినా ఆ రాష్ట్రంలో ఉండే వనరుల మీద ఆధారపడి వుంటుంది. (అన్నింటికంటే కీలకమైనది ఉన్న వనరులను సక్రమంగా వినియోగించగలిగిన పాలనా వ్యవస్థ అనే విషయాన్ని ప్రస్తుతం పక్కన పెడుదాం) కానీ భౌగోళిక విస్తీర్ణత మీద కాదు. అట్ల చూసుకుంటే ఒక ప్రత్యేక రాష్ట్రంగా స్వావలంభనతో మనగలిగే అన్ని వనరులూ తెలంగాణకు ఉన్నాయి. అసలు ఈ వనరులే లేకుంటే విశాలాంధ్ర నినాదం ముందుకే వచ్చేదికాదు. భౌగోళిక విస్తీర్ణం సంగతి చూసుకున్నా తెలంగాణ మరీ చిన్నదేం కాదు. ఇందులో పది జిల్లాలున్నాయి. ప్రస్తుతం దేశంలో తెలంగాణ కంటే చిన్న రాష్ట్రాలు దాదాపు ఇరవై దాకా ఉన్నాయి. (రాష్ట్రాలే కాదు తెలంగాణ కంటే చిన్న దేశాలూ అనేకం ఉన్నాయి.) మరి చిన్న రాష్ట్రాలు అభివృద్ధికి ఆటంకమయితే వాటిని ఎందుకు ఏర్పాటు చేసినట్టు? 'అభివృద్ధి'లో ముందు పీఠిన వున్న పంజాబ్ కూడా తెలంగాణ కంటే చిన్న రాష్ట్రమే. కాసేపు విశాలాంధ్రను ఏర్పాటు చేసింది దోపిడీ ప్రయోజనాలకోసమే అన్నదాన్ని పక్కన పెడుదాం. సదుద్దేశంతోనే చేశారనుకుందాం. అయినప్పటికీ విశాలాంధ్ర ఏర్పాటు అహేతుకమైనది, అశాస్త్రీయమైనది. విభిన్న చారిత్రక నేపథ్యాల మూలంగా విభిన్న అభివృద్ధులు సాధించిన ప్రాంతాలను ఒకే పాలన కిందికి తీసుకురావడం అశాస్త్రీయమైనది. అందుకే మొదటి ఎస్.ఆర్.సి తెలంగాణను విడిగా అభివృద్ధి చేయాలని శాస్త్రీయమైన సూచననే చేసింది. రెండు లేదా అంతకంటే ఎక్కువ అసమాన అభివృద్ధులు కల్గిన ప్రాంతాలు ఒకే పాలనా వ్యవస్థ కింద ఉన్నప్పుడు ఆ పాలనా వ్యవస్థ చేసే విధానాలు అన్ని ప్రాంతాలకూ సమానంగా న్యాయం చేయలేవు. పైగా ఒక ప్రాంతానికి న్యాయం చేసే విధానాలు మరో ప్రాంతానికి అన్యాయం చేస్తాయి. అన్నింటికీ న్యాయం చేయాలంటే ఒకే పాలనా వ్యవస్థ పలు విధానాలను రూపొందించాల్సి వస్తుంది. ఇది అనేక చిక్కులతో కూడుకున్న వ్యవహారం. కనుక ఇలా ఒకే రాష్ట్రంలో ఇముడని ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రాలుగా విభజిస్తే పరిపాలనకు కూడా సౌలభ్యంగా ఉంటుంది.

చిన్న రాష్ట్రాల మూలంగా ఉండే సౌలభ్యత ఇంత స్పష్టంగా అర్థమవుతున్నప్పటికీ చిన్న రాష్ట్రాలు అభివృద్ధికి ఆటంకం అని మాట్లాడే వాళ్లెవ్వరికైనా నిజమైన అభివృద్ధి దృక్పథం లేనట్టే. కొన్ని ప్రాంతాలను కొల్లగొట్టి మరికొన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే అభివృద్ధి నిరోధకులు వీళ్లు.

వేర్పాటువాదమన్నది మరొకవాదన. ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకోవడమే వేర్పాటువాదమైతే మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రులు ఎందుకు వేరు పడ్డట్టు? భాషలు వేరైనా, సంస్కృతులు వేరైనా మేమంతా కల్సే ఉంటాం అని ఎందుకు అనుకోనట్టు? ఒక ప్రాంతపు ప్రజల స్వాభిమాన పోరాటాన్ని వేర్పాటు వాదమనడం చరిత్రను వక్రీకరించడమే. తెలంగాణ ప్రజలు ఆంధ్ర ప్రజలను శత్రువులుగా చూడ్డంలేదు. విడిపోయి మిత్రులుగానే ఉందామనుకుంటున్నారు. మనుషులైనా, జంతువులైనా, ప్రాంతాలయినా కల్సిపోవడం, విడిపోవడం అనేది ఒక సహజ పరిణామక్రమం. దేనికైనా అభివృద్ధే గీటురాయి. వేర్పాటువాదమనే అభాండాన్ని వేసి ఒక జాతి, ఒక ప్రాంతపు అభివృద్ధిని తొక్కి పడ్తున్నవాళ్లే ఒక జాతి, ఒక ప్రాంతం పట్ల వివక్షను చూపుతున్న వాళ్లే నిజమైన వేర్పాటు వాదులు.

ఒకే భాష, ఒకే రాష్ట్రం అన్నది ఇంకొక వాదన. హిందీ మాట్లాడే రాష్ట్రాలు ఐదు ఉన్నప్పుడు, తెలుగు మాట్లాడే రాష్ట్రాలు రెండో, మూడో, నాలుగో ఉంటే అభ్యంతరం ఎందుకుండాలి? నిజం చెప్పాలంటే తెలంగాణ భాష రాష్ట్రంలోని మిగితా ప్రాంతాల భాషకు భిన్నంగా ఉంటుంది. భాషేకాదు, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పండగల ప్రాధాన్యతలు, ఆహారపు అలవాట్లు అన్నీ మిగితా ప్రాంతాలతో పోలిస్తే విభిన్నంగానే ఉంటాయి. తెలంగాణ నుంచి వెలువడుతున్న పత్రికలు తెలంగాణ భాషను రాయవు. తెలంగాణ నుంచి విడుదలౌతున్న సినిమాలు తెలంగాణ భాషను రౌడీలు, విలన్ల భాషగా మార్చినయి. తెలంగాణ నుంచి ప్రసారమయ్యే టి.వీ, ఛానెళ్లు తెలంగాణా సంస్కృతిని విస్మరిస్తాయి. ఒకే భాష, ఒకే రాష్ట్రం అంటే ప్రజలంతా తమ తమ మాతృ భాషలను వదిలేసి ఈనాడు అధికార భాషగా చెలామణీ అవుతున్న ఒకటి రెండు జిల్లాల భాషనే నేర్చుకోవడమా? తెలంగాణ ప్రజలకు తమ భాషను, సంస్కృతిని కాపాడుకోవాలంటే ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పర్చుకోవడం తప్ప మరో మార్గం లేదు.

## రోజు రోజుకూ ఉధృతమవుతున్న ఉద్యమం

గత సంవత్సరం నుంచి ఉధృతంగా కొనసాగుతున్న తెలంగాణ ఉద్యమం పది సంవత్సరాల క్రితమే పునః ప్రారంభమైంది. ఆనాడు ఏర్పడిన తెలంగాణ జనసభ ప్రత్యేక

తెలంగాణ ఉద్యమాన్ని రాజేసింది. అంతేకాదు ప్రజాస్వామ్య తెలంగాణ అనే భావనను ముందుకు తీసుకొచ్చింది కూడా. అందుకు ప్రతిగా తెలుగుదేశం ప్రభుత్వంచే తీవ్ర అణచివేతకు గురైంది. ప్రస్తుతం కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులూ ఇంకా అనేక సాంఘిక బృందాలు వివిధ వేదికలుగా ఏర్పడి ఉద్యమిస్తున్నారు. ఈ వేదికలన్నింటినీ ఏకం చేస్తూ కొన్ని ఐక్యవేదికలు ఏర్పడి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతున్నాయి. తెలంగాణా సాధనే ఏకైక లక్ష్యంగా చెప్పుకుంటున్న రాజకీయ పార్టీగా తె.రా.స చేయాల్సిన రాజకీయ కృషిని ఈ వేదికలు చేస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ప్రతిరోజూ ఏదో ఒక వేదిక కార్యక్రమం జరుగని రోజు ఉండడం లేదంటే అతిశయోక్తి కాదు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేస్తున్నారు. ఇటీవల తెలంగాణ ధూంధాం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలను ప్రజలు సొంతం చేసుకొని విశేషంగా పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ ఎన్నికను కూడా తెలంగాణ ఎన్నికవలె భావించారు. ఈ ఎన్నిక ముందు కాంగ్రెస్, తెలుగుదేశంలు ప్రజల్లో తెలంగాణ ఆకాంక్ష పెద్దగా లేనట్టు తేలిగ్గా కొట్టిపడేసే ప్రయత్నం చేశాయి. కానీ తెలంగాణ ప్రజలు ఈ ఎన్నిక ద్వారా తమలోని ఆకాంక్షను మరోసారి వెల్లడించ దల్చుకున్నారు. చంద్రశేఖర్, తెరాసల మీద అసంతృప్తి ఉన్నప్పటికీ ఈ ఎన్నిక ఒక రెఫరాండం వంటిది అని ప్రచారం అయ్యేటప్పటికి చంద్రశేఖర్ ఓడిపోతే మొత్తం తెలంగాణ ఆకాంక్షనే ఓడిపోతుందన్నట్టుగా తెలంగాణ ప్రజలు భావించారు. అందుకే మునుపెన్నడూ లేనట్టుగా అనేకమంది తెలంగాణ మేధావులు, విద్యార్థులు చంద్రశేఖర్ తరఫున పల్లె పల్లె తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ ప్రచారం చూసి బెంబేలెత్తిన కాంగీ, తె.దేలు తమ గెలుపుకోసం ఎన్నో ప్రయత్నాలు చేశాయి. ఎందరో చోటామోటా నాయకులను కొనేయాలని ప్రయత్నం చేశాయి. ఓటర్ల గుమ్మాల ముందు నోట్ల వర్షాలు కురిపించాయి. అయినా ఓటును మాత్రం ప్రభావితం చేయలేక పోయినయ్. ఈ ఎన్నికలో ప్రజలు ఎవరికీ ఓటువేయలేదు. తమలోని ఆకాంక్షకే ఓటు వేసుకున్నారు. దాన్నే గెలిపించారు కూడా.

ఇలా తమలో ఉన్న ప్రగాఢ ఆకాంక్ష వల్ల తెలంగాణ నినాదాన్ని భుజానికెత్తుకున్న అన్ని వేదికలనూ, తె.రా.సనూ ప్రజలు ఆదరిస్తున్నారు. వాటిని సొంతం చేసుకుంటున్నారు. అయితే ఈ ఉద్యమాలు విడి విడి పోరాటాలుగా కొనసాగకూడదు. ఇవన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన చారిత్రక సమయం ఆసన్నమైంది. ఈ వేదికలన్నీ ఐక్యమై ఉద్యమాన్ని బలోపేతం చేసి ఉద్యమానికి ఇప్పటిదాకా దూరంగా ఉంటున్న వివిధ బృందాలను ఐక్యం చేసుకోవాలి. ఉదాహరణకు ఈ ఉద్యమంలో ఇప్పటిదాకా మహిళల పాత్ర చాలా నామమాత్రంగానే వుంది. జనాభాలో సగభాగమున్న మహిళల భాగస్వామ్యం లేకుంటే ఏ ఉద్యమం విజయవంతం కాదనే చారిత్రక సత్యాన్ని ఈ ఉద్యమాలు గుర్తించాలి. మహిళలను విశేషంగా కదిలించే కార్యక్రమాలు తీసుకోవాలి. మహిళలు కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తించి ఉద్యమాల్లో విస్తృతంగా పాల్గొంటూ నాయకత్వ పాత్రను సైతం వహించాలి. అంతేకాదు ఈ ఉద్యమాలు కాంగ్రెస్, తె.దేలతో సహా వివిధ బూర్జువా రాజకీయ పార్టీల్లోని తెలంగాణ శక్తులను ప్రభావితం చెయ్యగలగాలి. తె.రా.సను కూడా ఉద్యమ బాట పట్టించగల్గాలి.

అంతేకాదు దురాక్రమణ లక్ష్యంతో తెలంగాణలోకి చొచ్చుకు వచ్చిన ఆంధ్ర భూస్వాములు, పెట్టుబడిదారుల పట్ల విపరీతమైన ద్వేషాన్ని ప్రకటిస్తూనే పొట్ట చేతబట్టుకొని వలస వచ్చిన ఆంధ్ర ప్రజల పట్ల సౌభ్రాతృత్వాన్ని చూపాలి. రేపు ఏర్పడబోయే నూతన రాష్ట్రంలో వారికి సముచిత స్థానం ఉంటుందని విద్యగరపాలి. తెలంగాణ పోరాటం పట్ల వాళ్లలో ఉన్న అపోహలను భయాలను తొలగించాలి. ఇదే సమయంలో ఉద్యమాన్ని తప్పుదారి పట్టించే విద్రోహ శక్తుల పట్ల జాగరూకతతో ఉండాలి.

## ప్రత్యేక తెలంగాణలో ప్రజల వెతలు తీరుతాయా?

ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డం వల్ల తెలంగాణను దోచి ఆంధ్రను అభివృద్ధి చేసే ఆంధ్ర వలస పాలకుల పాలన అంతమవుతుంది. ఫలితంగా తెలంగాణకు చెందిన నదీ జలాలు తెలంగాణ భూముల్లోనే పారుతాయి. ఇక్కడి నీళ్లతో ఇక్కడి బొగ్గుతో ఇక్కడే కరెంటు ఉత్పత్తి అవుతుంది. ఇక్కడి ఉద్యోగావకాశాలు ఇక్కడి ప్రజలకే దక్కుతాయి. ఇక్కడి విద్యా సంస్థల్లో ఇక్కడి విద్యార్థులకే ఎక్కువ అవకాశాలుంటాయి. ఇక్కడ అవసరమైన విద్యాసంస్థలను స్థాపించుకునే అధికారం తెలంగాణ పాలకులకే ఉంటుంది. తెలంగాణలోకి స్థానికేతరుల వలసలూ, తెలంగాణ నుంచి స్థానికుల వలసలు తగ్గుతాయి. ఒకవేళ తెలంగాణలోకి వలస వచ్చినా వారు పరాయి రాష్ట్రంలో అధికార దర్పాన్ని ప్రదర్శించరు. ఎందుకంటే వారి అధికారానికీ, అహంకారానికీ బాసటగా నిలిచే వలస పాలన ఇక్కడ ఉండదు. ఇక్కడి భాషనూ, సంస్కృతినీ వెక్కిరించేవాళ్లుండరు. ఇటువంటివే మరెన్నో ప్రయోజనాలుంటాయి.

అయితే ఇక్కడ అధికారంలోకి వచ్చేది తెలంగాణకు చెందిన భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాలే. వాళ్లు కూడా సామ్రాజ్యవాదానికి

*(తరువాయి 32వ పేజీలో....)*

పత్రికా ప్రకటన

# సి.పి.ఐ(మావోయిస్ట్)నూ, విప్లవ ప్రజా సంఘాలను నిషేధించిన ఒరిస్సా ప్రభుత్వ ఉత్తర్వులను ఖండించండి!

# నిషేధాన్ని అధిగమిస్తూ ప్రజాయుద్ధాన్ని పురోగమింప చేద్దాం!!

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జె.ఒ.సిలో భాగంగా నవీన్ పట్నాయక్ ఒరిస్సా రాష్ట్రాన్ని నిర్బంధ రాజ్యంగా మారుస్తున్నాడు. బూర్జువాలకు అమ్మివేసాడు. దోపిడీదారులతో సుమారు 45 ఒప్పందాలు చేసుకొన్నాడు. పోస్కో, జిందాల్, వేదాంత అల్యూమినియం, టాటాలతో ఒప్పందాలు చేసుకొని ప్రతిఘటించిన ఆదివాసీలను కళింగనగర్, కాశీపూర్, రాయిగఢ్, నవరంగపూర్‌లలో ఇప్పటి వరకు 26 మందిని పొట్టన పెట్టుకున్నాడు. ఐ.ఎం.ఎఫ్ ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వేలాది ఉద్యోగస్తులను, కార్మికులను తొలగించడం సామ్రాజ్యవాద అనుకూల ప్రపంచీకరణ, ఉదారీకరణ, ప్రైవేటీకరణ విధానాలు అమలు చేస్తూ రాష్ట్ర సహజ వనరులను తాకట్టు పెట్టి దేశంలో వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటిగా ఒరిస్సా రాష్ట్రాన్ని దిగజార్చాడు. ఖనిజ సంపదలకు నిలయమైన పశ్చిమ ఒరిస్సా, దక్షిణ ఒరిస్సా ఆదివాసీ ప్రాంతాలలో దోపిడీకి అడ్డులేకుండా ఉండేందుకు ఆదివాసీ ఆందోళనలను, మావోయిస్టు ఉద్యమాలను అణచివేయడంలో భాగంగా ప్రజలను చైతన్యపరుస్తున్న ఏడు విప్లవ ప్రజాస్వామిక సంఘాలనూ, మావోయిస్టు పార్టీని నిషేధించాడు. ఏడు సంఘాలలో "దమన్ విరోధ్ మంచ్"ను కూడా నిషేధించడం అంటే కనీస ప్రజాస్వామిక హక్కులను సైతం కాలరాయడం. ఇది పార్టీ అనుబంధ సంస్థ కాదు. ప్రజాస్వామిక హక్కుల కొరకు పోరాడుతున్న సంస్థ. జననాట్య మండలిని ఒరిస్సాలో నిషేధించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జననాట్యమండలి గత మూడు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక నిర్బంధాలను అధిగమిస్తూ పని చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జననాట్య మండలిని నిషేధించలేదు. కానీ అప్రకటిత నిషేధాన్ని అమలు చేస్తోంది. కనీసంగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా అనుమతించడంలేదు. తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నది. ఒరిస్సాలో ఈ సంస్థ పనిచేయడం లేదు. నిషేధం ముందు కూడా బహుముఖ దాడిలో భాగంగా ఆంధ్రా-ఒరిస్సా పోలీసు బలగాలు కూంబింగ్‌లు చేస్తూ అరెస్టు చేయడం, సభలు, సమావేశాలకు అనుమతి ఇవ్వకపోవడం భువనేశ్వర్ సమావేశం నుంచి వస్తున్న పితూరీ ఏందన దళం (సాంస్కృతిక దళం) కార్యకర్తలను మల్కన్‌గిరిలో అరెస్టు చేయడం, బెయిల్స్ ఇవ్వకుండా ఏండ్ల తరబడి జైళ్లలో వుంచడం మంద్రబాజు, బారిపాదర కేసులలో ఆదివాసులకు జీవిత శిక్షలు విధించడం చేస్తూ ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్నాడు.

ఒక్కమాటలో చెప్పాలంటే ఆదివాసుల అడవి, భూమి, నీటి వసతులు తదితర అటవీ సంపదను సామ్రాజ్యవాదులకు, బహుళజాతి సంస్థలకు దాసోహం చేయడానికి వ్యతిరేకంగా మాపార్టీ సాయుధంగా పోరాడుతున్నందునే ఈ నిషేధాన్ని విధించారు.

ఆదివాసీలు, పీడిత ప్రజలు నేడు ఒరిస్సాలో కొనసాగుతున్న ప్రజాయుద్ధంలో మమేకం కావడం వలన, నవీన్ పట్నాయక్ ప్రభుత్వం విప్లవోద్యమంపై కొనసాగిస్తున్న దాడిని ఎదుర్కోమని కోరుతున్నాం.

ఒరిస్సాలోని మేధావి, ప్రజాస్వామిక శక్తులు తమ న్యాయమైన సమస్యలపై ఎల్.పి.జి విధానాలకు వ్యతిరేకంగా, నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఒక విప్లవోద్యమంపై తీవ్ర అణచివేత (ఎన్‌కౌంటర్ల హత్యాకాండ)కు పాల్పడుతూ, మరోవైపు మేధావి, ప్రజాస్వామిక శక్తుల కనీస నిరసనను కూడా సహించడం లేదు. నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ప్రజాస్వామిక శక్తుల నుండి వెలువడుతున్న ఆందోళనను, నిరసనను అణచివేయడం కొరకు ప్రజాసంఘాలపై నిషేధం విధించింది.

ప్రగతిశీల మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థులందరూ మావోయిస్టు పార్టీ, ఇతర సంఘాలపై ప్రభుత్వం విధించిన ప్రజాస్వామిక నిషేధాన్ని ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఒరిస్సాలో కొనసాగుతున్న ప్రజాయుద్ధానికి మద్దతునివ్వాలని, నిషేధానికి వ్యతిరేకంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఒరిస్సాలో మావోయిస్టు పార్టీపై నిషేధం విధించడాన్ని ఆంధ్ర డి.జి.పి స్వరణ్‌జిత్‌సేన్ ఒక ఫాసిస్టుగా, పాలకవర్గాల బంటుగానే స్పందిస్తూ సంతోషం వ్యక్తపరచడం అందరూ వూహించిందే. నిషేధం విధించక ముందే ఒరిస్సాలోని రాయగడ, మల్కన్‌గిరి జిల్లాల్లో

*(తరువాయి 11వ పేజీలో.....)*

పత్రికా ప్రకటన

# అమెరికా దురాక్రమణదారులూ, ఇరాక్‌లోని వారి కీలుబొమ్మ పాలనా, సద్దాం హుస్సేన్‌కు విధించిన మరణశిక్షను ఖండించండి! సద్దాంను కాదు, మానవత్వానికే కళంకితమైన దుర్మార్గాలకు పాల్పడిన జార్జి బుష్‌ను ఉరితీయాలి!!

అమెరికా దురాక్రమణదారులూ, ఇరాక్‌లోని వారి కీలుబొమ్మ పాలనా కలిసి సద్దాం హుస్సేన్ నేరాలపై న్యాయవిచారణ అనే బూటకపు తంతును నవంబర్ 5న పూర్తి చేసి, సద్దాంకు మరణశిక్ష విధించారు. 1982లో దుజైల్ అనే షియా గ్రామంలో 148 మందిని చంపించాడనే ఆరోపణపై ఇరాక్ దేశాధ్యక్షుడైన సద్దాంకు ఈ శిక్ష విధించారు. మాజీ సైనిక ఇంటెలిజెన్స్ అధ్యక్షుడూ, ప్రధాన న్యాయమూర్తి అయిన మరో ఇద్దరికి కూడా మరణశిక్ష విధించి, అనేక మందికి క్రూర కారాగార శిక్ష వేశారు. అమెరికా కాంగ్రెస్ ఎన్నికలకు ముందే ఈ తీర్పును వెలువరింపజేయటం, బుష్ పాలన నీచమైన కుట్రనూ, దురుద్దేశాలనూ చూపిస్తుంది. బుష్ పరిపాలన అమెరికా ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోగా, ఆ ప్రజలు ఇరాక్‌లో ఆక్రమణ కొనసాగింపుపైనా, ఆక్రమణ బలగాలు ఎదుర్కొంటున్న పరాజయాలపైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. బుష్ పాలన సద్దాం మరణశిక్షను ఓటర్లను ప్రలోభపెట్టడానికి ఎరగా ఉపయోగించుకుంటున్నది.

సద్దాం తరపు న్యాయవాదులిద్దరిని క్రూరంగా హత్యచేసి, ఇద్దరు న్యాయమూర్తులను మార్చి, ఇందుకు ఏర్పాటు చేసిన బూటకపు ప్రత్యేక న్యాయస్థానానికి కీలుబొమ్మ అధికారులను న్యాయమూర్తులుగా నియమించి, అమెరికా దురాక్రమణదారుల మార్గదర్శకత్వంలో సాగిన ఈ మొత్తం విచారణా క్రమానికీ, మరణ శిక్షకూ ఎటువంటి విలువా లేదు. దేశ పాలకుల్ని శిక్షించే హక్కు, ఆదేశ ప్రజలదే. ఇరాక్ నుంచి అమెరికా దురాక్రమణదారులు వైదొలిగితేనే ఇది జరిగేది. ఈ తీర్పు ద్వారా షియాలు, కుర్దుల్ని ఒకపక్కా, సున్నీలను మరొక పక్కా చేసి, వారి మధ్య మరింత విభజన పెంచడాన్ని బుష్ పాలన లక్ష్యంగా పెట్టుకుంది. షియా ముస్లింలు ఈ తీర్పును అభినందించటం దురదృష్టకరం. అది అమెరికా దురాక్రమణదారులకే ప్రయోజనం చేకూర్చుతుంది. సద్దాంను శిక్షించే హక్కు షియా ప్రజలకుంది. కానీ, మొట్టమొదటి కర్తవ్యం, ఇరాక్ గడ్డమీద అమెరికా ఆక్రమణను కూలదోసి, సర్వసత్తాక ఇరాక్‌ను నిర్మించి, ఆ తర్వాత అమాయక ప్రజల మరణానికి బాధ్యులైన వారందర్నీ విచారించాలి.

148 మంది ప్రజల్ని చంపించినందుకు మరణశిక్ష విధిస్తే, 2003 మార్చిలో ఇరాక్‌ను దురాక్రమణ చేసినప్పటి నుంచి 6 లక్షల 50 వేల మందికి పైగా ఇరాక్ పౌరులను చంపినందుకూ, అబూగ్రాహిబ్, గ్వాంటినమోబే ఇంకా తదితరచోట్ల అతడి హింసోన్మత్త, క్రూరత్వాలకు బుష్‌ను ఎన్నిసార్లు ఉరి తీయాలి? వాస్తవంగా కనీసం రెండవ ప్రపంచ యుద్ధం నుంచైనా వియత్నాం, లావోస్, కాంబోడియా, నికరాగువా, ఎల్‌సాల్వడార్, గ్వాటిమాలా, హైతీ, డొమినికన్ రిపబ్లిక్, కాంగో, సోమాలియా ఇంకా అనేక మూడో ప్రపంచ దేశాల్లో లెక్కలేనన్ని నేరాలకు పాల్పడిన ప్రతీ అమెరికా అధ్యక్షున్ని ఉరితీయాలి. వియత్నాంలోని మైలాయ్ మారణకాండ ముందు దుజైల్ సంఘటన ఏపాటిది. గాజా, వెస్ట్ బ్యాంక్ (పాలస్తీనా పశ్చిమ ప్రాంతం), ఇంకా ఇతర పాలస్తీనా భూభాగాల్లో పౌర నివాస ప్రాంతాలపై ప్రతీ రోజు బాంబుల వర్షం కురిపించటమూ, లెబనాన్ భూభాగంలో జన హనన ఆయుధాల్ని ఉపయోగించటమూ, పాలస్తీనా ప్రజలపై జాతి నిర్మూలనా దాడులకు పాల్పడటం కొనసాగిస్తున్న ఏరియల్ షరాన్ లాంటి ఇజ్రాయిలీ నియంతల్ని ఉరికంబం ఎక్కిస్తే సరైన శిక్ష అవుతుంది. ఇరాక్ మీద యుద్ధం సామూహిక జన హనన ఆయుధాలను (లేనేలేవు) ఉపయోగించకుండా సద్దాంను అడ్డుకోడానికి కాదు, ప్రధానంగా బుష్ ప్రాతినిధ్యం వహిస్తున్న దుర్మార్గపూరిత చమురు లాబీనీ, ఆయుధ పరిశ్రమల గుంపునూ సంతృప్తిపరిచే అపారమైన చమురు వనరుల కబ్జాకోసమే. సున్నీ, షియా, కుర్దు, ఇరాక్ ప్రజలు, తమ దేశాన్ని ఆక్రమించిన విదేశీ సామ్రాజ్యవాద బలగాల్ని తరిమేయడానికి పోరాట శ్రేణుల్లో చేరాలి. వారు తమ మధ్య విభేదాల్ని పరిష్కరించుకొని, వలసపాలకుల ఆధ్వర్యంలో వెలువరిస్తున్న తీర్పుల్ని తిప్పికొట్టాలి. అమెరికా ఆదేశిత తీర్పును ఆమోదించటమంటే, ఇరాక్ ప్రజల మీద అమెరికా-బ్రిటీష్ సామ్రాజ్యవాదులు విధించిన వలస పాలనకు సాధికారత చేకూర్చడమే.

# ఖైర్లాంజి దళితుల హత్యలపై తీర్మానం

2006 సెప్టెంబర్ 29న మహారాష్ట్రలోని భండారా జిల్లా, మొహాడీ తాలూకా ఖైర్లాంజి గ్రామంలో దళిత కుటుంబంపై భూస్వామ్య దురహంకార అగ్రకుల శక్తులు దాడి చేసి నలుగురిని క్రూరంగా హత్యగావించాయి. ఈ దాడిలో కుటుంబ పెద్ద అయిన భాట్‌మాంగే ఒక్కడే బతికి బయటపడ్డాడు. ఈ కుటుంబం తమ స్వంత భూమినే సాగుచేసుకుని జీవిస్తున్నది. భాట్‌మాంగే భార్య సురేఖ, కుమార్తె ప్రియాంక, కొడుకులు రోషన్, సుధీర్‌లను కొట్టి చంపారు. సురేఖ, ప్రియాంకలపై సామూహిక అత్యాచారం జరిపి, బట్టలూడదీసి నగ్నంగా ఎడ్లబండిపై ఊరంతా తిప్పి, మర్మాంగాలను గాయపరిచారు. ఈ దురాగతాలు మానవత్వానికే సిగ్గుచేటు. స్థానిక బి.జె.పి, ఎన్.సి.పి రాజకీయనాయకులు పోలీసులా, అధికారులా, ఆస్పత్రి అధికారులా సహాయ సహకారాలతో సంఘటన మొత్తాన్ని బయటికి రాకుండా కప్పిపుచ్చి, ఇందులో పాల్గొన్న వాళ్లకు పూర్తి అండదండలందించారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా దళిత ప్రజానీకం ఈ క్రూర హత్యలకు వ్యతిరేకంగా యాదృచ్ఛికంగానే వీధుల్లోకొచ్చి, మిలిటెంట్‌గా పోరాడారు. కాన్పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానంతో దళితుల్లో మరింత ఆగ్రహావేశాలు రగిలి, వరుస బంద్‌లకు పిలుపునిచ్చి, రెండు రైళ్ళు కూడా తగులబెట్టడం జరిగింది. కాంగ్రెస్, ఎన్.సి.పి నాయకత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వం నేరస్థులను శిక్షించి, భాట్‌మాంగేకు న్యాయం కల్పించడానికి బదులు, ఆందోళనాకారులపై పోలీసు నిర్బంధాన్ని ప్రారంభించింది. ప్రజల్ని అణచివేయడానికి లాఠీఛార్జీలూ, కర్ఫ్యూలూ, కాల్పులూ, విస్తృతంగా అరెస్టులూ ప్రయోగించారు. ప్రభుత్వం అమలు చేసిన నిర్బంధాన్ని సమర్థించుకోవడానికి, ఈ ఆందోళనలో నక్సలైట్లున్నారని అతిశయోక్తులు కల్పించి ప్రచారం చేసింది. కానీ, అణచివేతకు గురయ్యేవారికి మావోయిస్టులు ఎల్లప్పుడూ అండదండగా నిలబడుతారని దళితులకు బాగానే తెలుసు. ప్రజలు దీన్ని స్ఫూర్తిగా తీసుకుని వారి ఆందోళనను తీవ్రం చేశారు. పార్లమెంటులోని దళిత నాయకులు ఈ ప్రజా ఆందోళనను పాలక పార్టీలతో బేరసారాలాడటానికి ఉపయోగించుకున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం అగ్ర వర్ణాల ఆధిపత్యంలోని కులదురహంకార ఫాసిస్టు ప్రభుత్వం. ఇది సామ్రాజ్యవాద దోపిడిని తీవ్రం చేసే భూస్వామ్య పునాదిని చెక్కుచెదరకుండా వుంచడానికే ప్రయత్నిస్తోంది.

సి.పి.ఐ (మావోయిస్టు) ఐక్యతా కాంగ్రెస్ - 9వ కాంగ్రెస్ ఖైర్లాంజి హత్యల్ని తీవ్రంగా ఖండిస్తూ, పోరాడుతున్న దళిత ప్రజానీకం పక్షాన దృఢంగా నిలబడుతుంది. ఆత్మగౌరవం, సమానత్వాల కోసం జరుగుతున్న దళితుల పోరాటాలను సమర్థిస్తూ, ఈ హత్యలను తిప్పికొట్టవలసిందిగా ప్రజలకు, పి.ఎల్.జి.ఎకు పిలుపునిస్తున్నాం. బ్రాహ్మణవాద కుల పీడనలకూ అన్ని రకాల వివక్షా, అంటరానితనాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటాన్ని సాగించాల్సిందిగా ఈ కాంగ్రెస్ తీర్మానిస్తోంది. భూస్వామ్య ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేయకుండా దళితులు విముక్తి సాధించలేరు. ఆ దిశగా నూతన ప్రజాస్వామిక విప్లవంలో విడదీయరాని భాగంగా, కుల నిర్మూలనకై దళితుల్ని కదిలించడానికి ఈ కాంగ్రెస్ ప్రతిజ్ఞ చేస్తోంది.

★

---

జార్జి బుష్, ఇతర సామ్రాజ్యవాదుల నాయకత్వంలోని అమెరికా సామ్రాజ్యవాదులు సృష్టించిన ఈ బూటకపు తీర్పును ఖండించాల్సిందిగా భారత ప్రజలకు పిలుపునిస్తున్నాం. సారాంశంలో మరణశిక్షకూ, అమెరికా దురాక్రమణకూ మౌనంగా మద్దతిచ్చే, యు.పి.ఎ ప్రభుత్వ అనుమానాస్పద వైఖరిని ఖండించ వలసిందిగా, భారతదేశంలోని అన్ని సెక్షన్ల ప్రజానీకానికీ పిలుపునిస్తున్నాం. ఏదేశ న్యాయ ప్రక్రియలోనైనా, విదేశీ అధికారానికి జోక్యం చేసుకునే హక్కులేదనీ, సద్దాం, ఇతరులపైనా సామ్రాజ్యవాదులు విధించిన మరణశిక్షకు ప్రపంచ ప్రజల దృష్టిలో వీసమెత్తు విలువైనా లేదనీ ముక్తకంఠంతో ప్రకటిద్దాం. పిల్లలూ, వృద్ధుల్నీ కూడా వదిలిపెట్టకుండా, వర్ణించనలవికాని మానవత్వ వ్యతిరేక నేరాలకు పాల్పడిన బుష్‌నూ, బ్లేయిర్‌నూ, ఇతర సామ్రాజ్యవాదుల్నీ ఉరితీయాలని డిమాండ్ చేస్తూ, పోరాడుదాం.

**ఆజాద్**
పత్రికా ప్రతినిధి
కేంద్రకమిటీ
**సి.పి.ఐ(మావోయిస్టు)**

**తేదీ: నవంబర్ 7, 2006**

పత్రికా ప్రకటన

# సింగూరు రైతాంగాన్ని సమర్థిస్తున్నాం

టాటాల ఏజెంట్‌నని చెప్పుకుంటున్న బుద్ధదేవ్ భట్టాచార్య నాయకత్వంలోని ఫాసిస్టు పోలీసు బలగాలకూ, సి.పి.ఐ (ఎం) గూండాలకూ వ్యతిరేకంగా సింగూర్ యుద్ధ రంగంగా మారింది. తమ పంటపొలాలను టాటా కార్ల ఫ్యాక్టరీ బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని ధైర్యంగా ప్రతిఘటించిన రైతాంగ రక్తంతో సింగూరు రక్తసిక్తమైంది. తమ విలువైన భూముల్ని అంగుళం కూడా టాటాలకు ఇచ్చేది లేదంటూ రణనినాదంతో సింగూరు రైతాంగం పోరాడుతుంటే, ఇందుకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లోని సి.పి.ఐ (ఎం) ఫాసిస్టు మూకలకు 'టాటాలకు భూమి' అనేది వేదమంత్రమైపోయింది.

సి.పి.ఐ (మావోయిస్టు) పార్టీ సింగూరు రైతులకు నైతిక మద్దతునందించటమేగాక, వారి పోరాటానికి ప్రారంభం నుంచే నేరుగా నాయకత్వం వహిస్తూ రైతాంగాన్ని కదిలిస్తున్నది. ఫాసిస్టు బుద్ధదేవ్, అతని పార్టీ, మీడియాలోని ఒక సెక్షన్‌ను వెనకేసుకొని, సింగూర్ రైతులు టాటా మోటార్స్ కంపెనీ ద్వారా అభివృద్ధి కావాలనే కలలు కంటున్నారనీ, భూముల్ని వాలంటరీగా (స్వతసిద్ధంగా) దానం చేయడానికి ఒకరికొకరు పోటీ పడుతున్నారనీ భ్రమల్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇక శాంతి కాముకతను వ్యతిరేకించే బుద్ధదేవ్ పోలీసులు, టాటాలకు భూమిని అప్పగించే తమ గొప్ప విధికి కట్టుబడి, ఇందులో తమకే సంబంధం లేకపోయినా సి.పి.ఎం కార్యకర్తల మద్దతుతో బుద్ధదేవ్ మాటలనే చిలకపలుకుల్లా వల్లిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారు. అలీముద్దీన్ వీధి నుంచి ఈ పచ్చి అబద్ధాల కోరులూ, సి.పి.ఎం నాయకులూ మరెందుకింతగా ఎగబడి సింగూర్‌కు వేలాది పోలీసు బలగాల్ని పంపి, టాటాలకివ్వాలనుకున్న భూమికి కిలోమీటర్ల కొద్దీ బలవంతంగా ఫెన్సింగ్ వేయించారు? సాయుధ పోలీసు మూకలూ, సి.పి.ఐ(ఎం) గూండాలూ రైతులకోసం గుడిసె గుడిసెనూ గాలించి, వాళ్ళ ఎండుగడ్డీ, కట్టెల్ని ధ్వంసం చేసి, మహిళలపై అత్యాచారాలు ఎందుకు చేసినట్లు? వందలాది సింగూరు రైతుల్ని ఎందుకంత క్రూరంగా చిత్రహింసలు పెట్టారు? టాటా అధికారులు సింగూర్‌లో అడుగుపెట్టిన మొదటిరోజే సింగూరు రైతులు వాళ్ళనెందుకు వెళ్ళగొట్టినట్లు? మొట్టమొదటి రోజే ఆందోళన చేస్తున్న రైతులకు నచ్చజెప్పడానికి (మోసగించడానికి) అక్కడి స్థానిక సి.పి.ఐ(ఎం) రైతు నాయకుడు అందుబాటులో లేడని, ధైర్యంలేని జ్యోతిబసు ఎందుకు చెప్పినట్లు? పోలీసులెందుకు హద్దుమీరి, సింగూర్‌లో భయోత్పాతం సృష్టించడానికి ఆజ్ఞలు జారీచేసినట్లు? అనేక మంది రైతుల్ని అందులోనూ ఎక్కువగా మహిళల్ని, పిల్లల్ని కూడా ఎందుకు అరెస్ట్ చేసినట్లు?

సి.పి.ఎంకు చెందిన హిట్లర్లూ, ఛోటా హిట్లర్లూ (ఛోటా మోటా నాయకులు), తమ తైనాతీలు తమకనుకూలంగా తప్పుడు కథల్ని ప్రజల్లో ప్రచారం చేస్తుంటే, రైతులకు చెందిన బహుళ పంటల భూముల్ని స్వాధీనం చేసుకుని టాటాలకూ, సలీంలకూ, జిందాల్‌లకూ, బహుళజాతి కంపెనీలూ మొదలైన వారికి కట్టబెట్టడానికి నిర్ణయించుకున్నారు. ఇలాంటి కథలు నమ్మడానికి జనం తెలివితక్కువ వాళ్ళేంకాదు. సింగూరు రైతులు తమ జీవనాధారం కోసమూ, భారత దళారీ నిరంకుశ పెట్టుబడిదారు టాటా దురాక్రమణ నుంచి తమ పరిసరాల్నీ, వ్యవసాయాన్నీ రక్షించుకోవడం కోసమూ రక్తం చిందిస్తుంటే, అమెరికా రాయబారి మల్‌ఫోర్డ్ బుద్ధదేవ్‌ను కలిసి, ముందుకు పోవాలని సంకేతమివ్వటమేగాక, ఈ అమెరికా సామ్రాజ్యవాద రాయబారి, ఫాసిస్టు బుద్ధా మీద ప్రశంసలు గుప్పించాడు. బడా వ్యాపార సంస్థల్నించీ, వివిధ వాణిజ్య మండళ్ళ నుంచీ, ప్రపంచ బ్యాంకు అధికారుల నుంచీ, సామ్రాజ్యవాద యజమానులూ మొదలైన వారి నుంచి సి.పి.ఎం నాయకత్వంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికీ, దాని ముఖ్యమంత్రి బుద్ధదేవ్ బాబుకూ అందిన బహుమతుల మీద బహుమతులు, వాళ్ళని ఆకలిగొన్న హైనాలుగా మార్చటమేగాక, ఎంత మూర్ఖంగా తెగబడి మాట్లాడటానికైనా తయారు చేశాయి. ఒకటి ఓట్లు పోగేసుకోవడం ఇంకొకటి సామ్రాజ్యవాద యజమానులకూ, వారి స్వదేశీ ఏజెంట్లకూ, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వాములకూ సేవ అందించటం అనే ద్వంద్వ ప్రమాణాలు, ఈ సి.పి.ఐ(ఎం) యొక్క అసలు లక్షణాలు.


దేశమంతా ఉడుకుతున్న అగ్ని పర్వతంలా వుంది. బహుళజాతి సంస్థలూ, భారత దళారీ బూర్జువాజీ, భూస్వాములూ, వడ్డీ వ్యాపారులా దోపిడీ, లూటీలతో, వ్యవసాయాన్ని సర్వనాశనం చేసే ప్రపంచ బ్యాంకు, డబ్ల్యు.టి.ఒ విధానాలూ, ప్రజావ్యతిరేక ప్రైవేటీకరణ, ఉదారీకరణ, ప్రపంచీకరణ విధానాలూ మొదలైవాటితో ప్రజలు ఘోరంగా నలిగిపోతున్నారు. మా పార్టీ విప్లవ కమ్యూనిస్టు పార్టీ. ప్రజల్ని మేల్కొల్పడం, వారికి నాయకత్వం వహించి ఈ వ్యవస్థను నాశనం చేయడానికి వారికి రాజకీయ చైతన్యం కల్పించడం మా

*(తరువాయి 9వ పేజీలో.....)*

# విముక్తి పోరు నేత, మిలిటరీ వ్యూహ

# మహిళా ఉద్యమ నేత, ప్రజాసేన  వైద్యురాలు

డిసెంబర్ 27, 2006 భారత విప్లవోద్యమ చరిత్రలో ఒకానొక అత్యంత విషాదకరమైన రోజు. యావత్ భారత దేశం తన విముక్తికి అంకితమైన ఒక గొప్ప విప్లవకారుడిని కోల్పోయింది. యావత్ పార్టీ శ్రేణులు తమ ప్రియతమ నేతనూ, మార్గదర్శకున్నీ, రాజకీయ గురువునూ, ఒక స్నేహితున్నీ, ఆత్మీయున్నీ కోల్పోయారు. భారత ప్రజా విముక్తి గెరిల్లాసేన ఒక అద్భుతమైన వ్యూహకర్తనూ, ఒక సమర్థుడైన, నిష్ణాతుడైన రాజకీయ కమిస్సార్‌ను కోల్పోయింది.



బి.కె, బాలక్రిష్ణ, బాలన్న, దేవన్న, నవీన్‌గా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రెండు రాష్ట్రాలకే కాక దేశవ్యాప్తంగా ఎందరెందరికో సుపరిచితుడైన కామ్రేడ్ వడ్కాపూర్ చంద్రమౌళినీ, కరుణ, సత్య, కవిత, లోతా రాజేశ్వరిగా ఎ.ఒ.బి ప్రజలకు సుపరిచితురాలైన అతని రాజకీయ, జీవిత సహచరి కామ్రేడ్ విజయలక్ష్మిని పాలకవర్గాలు పెంచి పోషిస్తున్న నరహంతక, పచ్చినెత్తురు తాగే ఎస్.ఐ.బి పోలీసులు వెంటాడి, వేటాడి ఒరిస్సా రాష్ట్రంలోని ఒక పట్టణంలో డిసెంబర్ 26వ తేదీన పట్టుకొని ఒక రోజంతా చిత్రహింసలు పెట్టి డిసెంబర్ 27న రాత్రి ఎ.ఒ.బిలోని ఈస్ట్ డివిజన్ విశాఖ జిల్లా జంపర్లోవ అడవుల్లో క్రూరంగా కాల్చి చంపారు.

ఈ విషాదకర వార్త డిసెంబర్ 28న దేశమంతా పాకింది. ఆంధ్రప్రదేశ్‌లో 'ఎన్‌కౌంటర్లు' సహజమైనవిగా అలవాటయిన నేటి దుస్థితిలో సహితం ఈ 'ఎన్‌కౌంటర్' వార్త విప్లవ ప్రజానీకాన్నీ, పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి  లోను చేసింది. ఎందుకంటే ఈ యిద్దరు కామ్రేడ్స్ భారత నూతన ప్రజాస్వామిక విప్లవ పోరులో ముఖ్య భూమికను పోషిస్తున్నవారు.

ముఖ్యంగా కామ్రేడ్ బి.కె భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవానికి సారథ్యం వహిస్తోన్న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యుడు. అంతేకాదు ప్రజా విముక్తి గెరిల్లా సేనకు సారథ్యం వహిస్తోన్న కేంద్ర మిలిటరీ కమీషన్ సభ్యుడు  కూడా. మొన్నటి దాకా విడి విడిగా కొనసాగిన రెండు ప్రధాన విప్లవ స్రవంతులు ఏకమై, కాంగ్రెస్‌ను జరుపుకోబోతున్న ఒక చారిత్రక సన్నివేశంలో, కాంగ్రెస్‌లో ప్రత్యక్షంగా పాల్గొనడం కోసం ముఖ్యమైన పార్టీ శ్రేణులు ఒకచోట చేరి కా. బి.కె రాక కోసం ఎదురు చూస్తుండగా, కాంగ్రెస్ విజయవంతం అయిందన్న వార్త కోసం దేశ వ్యాప్తంగా వున్న యావత్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఎదురుచూస్తుండగా కాంగ్రెస్‌కు సారథ్యం వహించాల్సిన వారిలో ఒకరైన కా. బి.కె, కా. కరుణతో సహా అమరుడయ్యాడన్న వార్త  పార్టీ శ్రేణులనూ, ప్రజలనూ తీవ్ర దుఃఖంలో ముంచెత్తింది.

దాదాపు కాంగ్రెస్ జరిగే రోజులను అంచనావేసి, ఎలాగైనా కాంగ్రెస్‌ను భగ్నం చేయాలనే కృత నిశ్చయంతో దేశ వ్యాప్తంగా శత్రువు తన నిఘాను పెంచాడు. కాంగ్రెస్ జరుగుతుందనే సమాచారం దొరికితే విమానాల్లోంచి బాంబులు కురిపించయినా ఉన్నత శ్రేణి నాయకత్వంపై మారణకాండకు పాల్పడి కాంగ్రెస్‌ను అడ్డుకోవాలని శత్రువు పెద్ద ఎత్తున పథకం వేసి పెట్టుకున్నాడు. ఒకవేళ శత్రువు నుంచి అటువంటి దాడి ఎదురుపడితే ఆ శత్రు దాడిని తిప్పికొట్టి మొత్తం కాంగ్రెస్ ప్రతినిధులను రక్షించవలసిన కీలకమైన బాధ్యతను స్వీకరించిన కా. బి.కె, కాంగ్రెస్‌కు హాజరుకాకుండానే అమరుడవడం ఎంతో దుఃఖ భరితం. అదే సమయంలో కాంగ్రెస్‌కు వెళ్తూ మార్గ మధ్యంలో శత్రు చేతికి చిక్కి, తీవ్ర చిత్రహింసల్ని భరించి కూడా కాంగ్రెస్ జరగబోతుందనే సమాచారపు వాసనను కూడా శత్రువును పసిగట్టనీయని వారిద్దరి దృఢ సంకల్పం సమస్త పార్టీ శ్రేణులకూ గర్వకారణం.

పార్టీ శ్రేయస్సు కంటే తమ ప్రాణాలు తృణప్రాయమని భావించి ఎన్ని చిత్రహింసలనైనా భరించి పార్టీ రహస్యాలను కాపాడి గెలుపులోనూ శత్రువుకు ఓటమినే చవిచూపించి అమరులైన

# కర్త కామ్రేడ్ వడ్కాపూర్ చంద్రమౌళికీ, కామ్రేడ్ విజయలక్ష్మికీ ప్రజా యుద్ధ లాల్‌సలాం!

ఎందరో విప్లవవీరులు నెలకొల్పిన ఆదర్శాలను సగర్వంగా కొనసాగించి అమరులైన కామ్రేడ్స్ బి.కె, కరుణలకు శిరసు వంచి వినమ్రంగా అరుణారుణ జోహార్లు అర్పిద్దాం. వారి జీవితాల్లోని ఆదర్శాలను ఎత్తిపడుదాం.

తన 25 ఏళ్ల విప్లవ జీవితంలో సాధారణ పార్టీ సభ్యుడి నుండీ అత్యున్నత స్థాయి కమిటీ సభ్యుడిగా ఎదిగిన కా. బి.కె ఉద్యమ జీవితమంతా ఎంతో ఆదర్శవంతమైనది, ఉత్తేజపూరితమైనది, అనుసరణీయమైనది.

### ఉత్తర తెలంగాణా ఉప్పెనలోంచి ఎగిసిన పోరు కెరటం

దేశ విముక్తి కోసం ఎందరో పోరువీరులను అంకితమిచ్చింది ఉత్తర తెలంగాణా. ఆ ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లాకు మరీ ప్రత్యేకత ఉంది. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాలను అణచివేశానని విర్రవీగిన శత్రువును గేలి చేస్తూ కరీంనగర్, ఆదిలాబాద్ రైతాంగ పోరుజ్వాల ఎగిసింది. ఆ పోరుజ్వాల నేటికీ పాలకవర్గాల గుండెల్లో పెనుమంటను రగిలిస్తూ వాటికి క్షణం ప్రశాంతత లేకుండా చేస్తోంది. అటువంటి చారిత్రక ప్రాధాన్యత కల్గిన కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకా, వడ్కాపూర్ గ్రామంలో 44 ఏళ్ల క్రితం ఒక మధ్య తరగతి వడ్రంగం వృత్తికారుల ఇంట్లో కా. బి.కె పుట్టాడు. అతనికి ముగ్గురు అన్నదమ్ములు, ఒక చెల్లి. తల్లిదండ్రులు ఆయనకు పెట్టుకున్న పేరు చంద్రమౌళి.

అతనికి పద్నాలుగు, పదిహేను సంవత్సరాల వయసు వచ్చేనాటికి జగిత్యాల జైత్రయాత్ర ప్రారంభమైంది. ఆ పోరాటం కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులనందర్నీ ఉత్తేజితులను చేసినట్టుగానే కా. బి.కెనూ ఉత్తేజపరిచింది. ఆ ఉత్తేజం 1981 నాటికి ఇంటర్మీడియెట్ చదువుతున్న కా. బి.కెను రాడికల్ విద్యార్థిని చేసింది. రాడికల్ విద్యార్థి సంఘంలో చురుగ్గా పని చేస్తూ ఎందరో విద్యార్థులను అతను పోరాటాల్లోకి కదిలించాడు. అదే సంవత్సరం ఆనాడు పార్టీ తీసుకున్న గ్రామాలకు తరలండి క్యాంపెయిన్‌లో చురుగ్గా పాల్గొన్నాడు. ఆ క్యాంపెయిన్ ఎందరో విద్యార్థులను గ్రామీణ ప్రాంతంలోని అట్టడుగు ప్రజలతో మమేకం చేసింది. ప్రజల కష్టాలను కడగండ్లను వారికి అర్థం చేయించింది. అదే విధంగా కా. బి.కె తమ గ్రామం వంటి ఎన్నో గ్రామాలను తన చుట్టూ ఉన్న ప్రజలవంటి ఎందరో ప్రజలను చూశాడు. పూర్లు వేరైనా ప్రజల కష్టాలు ఒకటేననీ, వాళ్ల మీద అమలవుతున్న దోపిడీ ఒకటేనని అర్థం చేసుకున్నాడు. ఆ కష్టాలు కన్నీళ్లు పోయే మార్గం కూడా ఒకటేనని గ్రహించాడు. ఇక ఆ మార్గంలో నడవడానికి ఏ మాత్రం వెనుకాముందాడలేదు. ఫలితంగా 1982లో వృత్తి విప్లవకారుడిగా మారాడు.

1983 నుంచి అతను పెద్దపల్లి ప్రాంతంలోని సుల్తానాబాద్ ఏరియాలో ఆర్గనైజర్‌గా పని చేశాడు. ఆ ప్రాంతంలో ఆర్గనైజర్‌గా పని చేసినంత కాలమూ అతను మొద్దుకుంట, కుదురుపాక, వడ్కాపూర్, సుల్తానాబాద్ వంటి గ్రామాల్లో తిరుగుతూ రైతాంగాన్నీ, ప్రజలను భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లోకి విస్తృతంగా కదిలించాడు. అది ఆంధ్రప్రదేశ్‌లో నిర్బంధం తీవ్రంగా విరుచుకు పడిన కాలం. ఆ నిర్బంధం మధ్యనే శత్రుదాడులను చాకచక్యంగా తప్పించుకుంటూనే నీళ్లలో చేప వలె నిత్యం ప్రజల్లో కల్సిపుంటూ, వారిని పోరాటాల్లోకి చురుగ్గా కదిలించేవాడు. తీవ్ర నిర్బంధంలో సహితం వివిధ వర్గాల ప్రజలను సంఘటితపర్చడం కోసం పథకాలు రూపొందించేవాడు.

### మన్యం కొండలపై ప్రసరించిన విప్లవ తేజం

ఆనాడు ఎదుర్కొంటున్న తీవ్ర నిర్బంధం నుంచి తన శ్రేణులను రక్షించుకోవడానికి ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయడానికీ, ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ఒక వెనకతట్టు ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికి గానూ ముందు చూపుతో 1980 నుంచి పార్టీ దండకారణ్య ప్రాంతానికి కొన్ని శ్రేణులను పంపడం మొదలుపెట్టింది. అందులో భాగంగా 1985లో కా. బి.కెను తూర్పు కనుమలకు వెళ్లమని కోరింది. తూర్పు కనుమలు అంటే ఎత్తయిన కొండలు దట్టమైన అడవుల ప్రాంతం. భౌగోళికంగా ప్రజా యుద్ధానికి ఎంతో అనుకూలమైన ప్రాంతం. అయితే ఇక్కడ పని చేయడానికి శారీరకంగానే గాక మానసికంగా కూడా ఎంతో సంసిద్ధత అవసరం. భౌగోళికంగా కఠిన ప్రదేశం అవ్వడం వల్లనే కాదు, కువి, భగత, వాల్మీకి, కొండరెడ్లు వంటి విభిన్న తెగల, భాషల, సంస్కృతుల ప్రజలు నివసించే పూర్తి ఆదివాసీ ప్రాంతం ఇది. ఇక్కడ పని చేయడమంటే వీటన్నింటినీ అర్థం చేసుకుంటూ,

అందరితో కల్సిపోతూ వీళ్లను సంఘటితం చేయడం. ఇదొక సవాల్ వంటిదే. దీన్ని స్వీకరించే సత్తా కా. బి.కెకు ఉందని గ్రహించే పార్టీ అతని ముందు ఈ సవాల్‌ను పెట్టింది. పార్టీ అంచనాలు ఏ మాత్రం తప్పకుండా కా. బి.కె ఈ సవాల్‌ను స్వీకరించాడు. ఏ ప్రాంతంలో తను పుట్టి పెరిగాడో, ఏ ప్రాంతం తనను విప్లవకారుడిగా తీర్చిదిద్దిందో ఆ ప్రాంతానికీ, ఏ ప్రజల్లో తను ఒకరిగా కల్సిపోయాడో, ఏ ప్రజలకు తను తల్లో నాలుక అయ్యాడో ఆ ప్రజలకూ వీడ్కోలు చెప్పి మన్యం కొండల్లో అల్లూరికి వారసుడిలా అడుగుబెట్టాడు. అంతవరకూ తనకెప్పుడూ పరోక్షంగా కూడా పరిచయం లేని ఒక కొత్త ప్రపంచమది. వివిధ తెగల ప్రజలకు చెందిన వివిధ భాషలను ఆహారపు అలవాట్లనూ, వేషధారణనూ, మూఢ నమ్మకాలనూ అర్థం చేస్కోకుండా, వారిని ప్రేమించకుండా, వారిలో ఒకరిగా కల్సిపోకుండా వారి విశ్వాసాన్ని చూరగొనకుండా ఆ ప్రజలను విప్లవోన్ముఖులను చేయడం సాధ్యం కాదు. వీటన్నింటిని తెల్సుకోవడానికీ, అర్థం చేస్కోవడానికీ, నేర్చుకోవడానికి కా. బి.కె ఎంతో ఓపిగ్గా కృషి చేశాడు. ప్రజల పట్ల అతనికున్న ప్రేమ, విశ్వాసాలే అతనికి అవసరమైన ఓపికను కల్పించాయి. తన ఈ కృషి అనతి కాలంలోనే అతన్ని స్థానిక ఆదివాసీ ప్రజలకు ఆత్మీయుడిగా మలచింది.

క్యాడర్‌తో సన్నిహితంగా మసిలే, వారి సమస్యలను అర్థం చేసుకునే, వారికి అవసరమైన సహకారాన్ని అందించే అతనిలోని సుగుణం అతని పట్ల క్యాడర్‌లో ఎనలేని విశ్వాసాన్ని కల్పించింది.

కా. బి.కె ఈస్ట్ డివిజన్‌కు వచ్చిన తర్వాత గతం కంటే శత్రు నిర్బంధం అనేక రెట్లు పెరిగింది. నక్సలైట్లే దేశభక్తులనే డైలాగులు వల్లించి అధికారంలోకి వచ్చిన ఎన్.టి. రామారావు హయాంలో నిర్బంధం తీవ్రమైంది. చిన్న ప్రాంతంలోనే అయిదు, ఆరు పోలీసు క్యాంపులు పెట్టి గ్రామాల మీద విచ్చల విడిగా దాడులు చేయడం, ప్రజలను చిత్రహింసలు పెట్టడం, అరెస్టు చేయడం, హత్య చేయడం, గ్రామాలను దిగ్బంధనం చేయడం తగులబెట్టడం పోలీసుల నిత్యకృత్యంగా ఉండేది. ఈ కాలంలో ఎందరో సంఘ సభ్యులను పోలీసులు హత్య చేశారు. మహిళల మీద అత్యాచారాలు చేశారు. వందకు పైగా గ్రామాలను తగులబెట్టారు. దళాల మీద సహితం విచ్చలవిడిగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్లలో డివిజనల్ కమిటీ సభ్యుడు కా. చంటి, కమాండర్లు కామ్రేడ్స్ మాస్టర్ రాజన్న, సత్తిబాబు వంటి కొందరు విలువైన కామ్రేడ్స్ అమరులయ్యారు. ఈ నిర్బంధం, అమరత్వాల మధ్య మిగిలిన కామ్రేడ్స్‌ను దృఢంగా నిలబెడ్తూ మరోవైపు నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని ఉన్నాడు. నిత్య నిర్బంధంలో కూడా ప్రజలను కలుస్తూ నిర్బంధాన్ని ఎదిరించేలా చైతన్యపరుస్తూ వారిని వివిధ పోరాటాల్లోకీ, ప్రతిఘటనా చర్యల్లోకి సంఘటితం చేశాడు.

నిజంగా పార్టీకీ, ప్రజలకూ అదొక గడ్డుకాలం. గ్రామాలను తగులబెట్టడం వల్ల సర్వస్వం కోల్పోయిన ప్రజలు తిండికి మలమలమాడిన కాలం. అధిక శాతం ప్రజలు సగం కాలిన ధాన్యాన్నే దంచుకొని జావగాచుకొని తాగేవాళ్లు. ప్రజలకు లేని తిండి దళాలకు ఎక్కడి నుండి వస్తుంది? ప్రజలతో పాటు దళాలు కూడా అదే మూడు వాసన వచ్చే జావతో ఆకలి చల్లార్చుకోవాల్సిన పరిస్థితి. ఈ గడ్డు కాలాన్ని కా. బి.కె ఎంతో చైతన్యవంతంగా ఎదుర్కుంటూ మిగితా క్యాడర్‌లో కూడా అలా ఎదుర్కునే సంసిద్ధతను పెంచాడు.

ఆనాటికి మన్యం ప్రజలపై సి.పి.ఎం, ప్రజాపంథా వంటి రివిజనిస్టు పార్టీల ప్రభావం ఉండేది. ఆ ప్రభావాన్ని తుడిచిపెట్టి ప్రజల్లో నిజమైన విప్లవ రాజకీయాలను ప్రచారం చేయడంలో వారిని సరైన విప్లవ పంథాలోకి తీసుకురావడంలో కా. బి.కె విశేషమైన కృషి చేశాడు. ఈస్ట్ డివిజన్ మొదటి మహిళా అమరురాలైన కా. లోతా రాజేశ్వరి కుటుంబంపై కూడా సి.పి.ఎం ప్రభావం బలంగా ఉండేది. ఆమె తండ్రి సి.పి.ఎంలో క్రియాశీల కార్యకర్తగా పని చేశాడు. కానీ ఆనాడు పార్టీ చేసిన కృషి వల్ల అతను సి.పి.ఎం రాజకీయాలను చీదరించుకొని విప్లవపార్టీ రాజకీయాల్లోకి వచ్చాడు. తమ కూతుర్ని కూడా మనస్ఫూర్తిగా దళంలోకి పంపాడు. రివిజనిజానికి వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన ఈ పోరాటం, రివిజనిస్టు పార్టీలకు కంటగింపైంది. ఫలితంగా అవి దళాలపై, సంఘ సభ్యులపై భౌతిక దాడులకు పాల్పడ్డాయి. ఆ దాడులను తిప్పికొట్టడంలో, ఆ ముఠాలను మరింతగా రాజకీయంగా ఎండగట్టడంలో కా. బి.కె కృషి ప్రముఖమైంది.

1990 తర్వాత తీవ్ర నిర్బంధం మూలంగా డివిజనల్ కమిటీ పూర్తిగా దెబ్బతిని పోయింది. పరిస్థితి ఎంత దయనీయంగా తయారయిందంటే అయిదు దళాలుగా ఉన్న డివిజన్ ఉద్యమం రెండు దళాలకు కుదించుకుపోయింది. ఈ పరిస్థితిలో కా. బి.కె దాదాపు ఒంటరిగానే కృషి చేసి రెండవ శ్రేణి నాయకత్వాన్ని తయారు చేశాడు. ఉద్యమ పరిస్థితిని తిరిగి పునరుజ్జీవింప చేయటంలో ప్రముఖ పాత్ర వహించాడు.

ఇట్లా తాను ఈస్ట్‌లో అడుగుపెట్టిన నాటి నుంచి నిత్య నిర్బంధాన్ని ఎదుర్కుంటూనే ఎన్‌కౌంటర్లలో ముఖ్యమైన క్యాడర్‌ను కోల్పోతూనే ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అధ్యయనం చేస్తూ ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించాడు.

ఆదివాసీలపై కొనసాగుతున్న ఆదివాసేతర భూస్వాముల, కాంట్రాక్టర్ల, సావుకార్ల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితపరిచాడు. ఆదివాసీల భూములను ఆదివాసేతరులు ఆక్రమించుకోవడాన్ని వ్యతిరేకిస్తూ, అటవీ ఉత్పత్తులను చౌకగా దోచుకునే కాంట్రాక్టర్లూ, సావుకార్ల దోపిడీకి వ్యతిరేకంగా, కాఫీ ప్లాంటేషన్లలో కార్మికులపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను కదిలించాడు. ఆదివాసీ మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాల వివక్షలకూ, తెగలోని పితృస్వామ్యానికి వ్యతిరేకంగా వారిని చైతన్యపర్చడంలో, వారిని ప్రత్యేక మహిళా సంఘాల్లోకి సంఘటితం చేయడంలోనూ తన కృషి ప్రధానమైనదే. ఈస్ట్ డివిజన్‌లో 90లలో మహిళలు భూస్వాముల, కాంట్రాక్టర్ల, సావుకార్ల దోపిడీకి వ్యతిరేకంగా, తునికాకు గిట్టుబాటు ధర కోసం, సారా నిషేధం కోసం, పోలీసు నిర్బంధానికి వ్యతిరేకంగా అనేక వీరోచిత పోరాటాలు చేశారు. ఈ పోరాటాలకు కా. బి.కె చోదక శక్తి అయ్యాడు.

తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొంటున్న నేటి పరిస్థితుల్లో సహితం ఈస్ట్ డివిజన్ ప్రజలు పార్టీని దృఢంగా అంటిపెట్టుకోవడం వెనుక, నేటికీ పోరాటాల్లోకి చురుగ్గా కదులుతుండడం వెనుక బి.కె తదితర కామ్రేడ్స్ వేసిన బలమైన పునాదులే కారణం.

## సాధారణ కార్యకర్త నుంచీ కేంద్ర కమిటీ సభ్యుడి దాక

ఉద్యమ ఎదుగుదల, ఆ ఉద్యమ సంబంధంలో వున్న మనుషుల ఎదుగుదలా గతితార్కిక సంబంధాన్ని కల్గి వుంటాయి. ప్రజల సమస్యలను సరిగా అర్థం చేస్కోవడం, ఆ సమస్యల పరిష్కారానికి సరైన పోరాట ఎత్తుగడలను రూపొందించడంలో చురుగ్గా, క్రియాశీలకంగా ఉండడం, క్యాడర్‌తో సరైన సంబంధాలు నెలకొల్పుకోవడం, వారి ఎదుగుదలకు అవసరమైన సహకారాన్ని అందించడం వంటి కా. బి.కెలోని లక్షణాలు ఉద్యమ ఎదుగుదలకు ఎంతగానో దోహదం చేసాయి. అదే సమయంలో ఎదుగుతున్న ఉద్యమం అతన్నీ ఎదిగింపచేసింది.

1981లో ఉద్యమానికి పరిచయం అయి, వెంటనే 1982లో పూర్తికాలపు కార్యకర్తగా వచ్చినప్పటి నుంచీ అతనిలోని చురుకైన ఆచరణ, పార్టీ పట్ల నిబద్ధతను చూసి పార్టీ 1983లోనే కేంద్ర ఆర్గనైజర్‌గా పదోన్నతినిచ్చింది. కేంద్ర ఆర్గనైజర్‌గా పని చేస్తూ నిత్య నిర్బంధంలో కూడా ఒక పోరాట వెల్లువను సృష్టించిన తనలోని నాయకత్వ లక్షణాలు, పట్టుదల, క్రియాశీలత త్వరితంగా 1985లోనే అతన్ని కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యుడిని చేశాయి. ఆ తర్వాత బదిలీ కారణంగా అతడు ఈస్ట్ డివిజనల్ కమిటీ సభ్యుడయ్యాడు. 1987లో ఈస్ట్ డివిజన్ కార్యదర్శి అయ్యాడు. 1993లో దండకారణ్యం ఫారెస్ట్ కమిటీ ప్రత్యామ్నాయ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 1995లో ఈస్ట్ డివిజన్, దండకారణ్యం నుంచి విడిపోయి ఆంధ్రప్రదేశ్‌లో భాగమైన తర్వాత జరిగిన ఎ.పి రాష్ట్ర మహాసభలో అతడు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. అదే సమయంలో ఈస్ట్, శ్రీకాకుళంలను కలిపి ఏర్పాటు చేసిన రీజనల్ కమిటీకి కార్యదర్శిగా పని చేశాడు. 2001లో ఏర్పడిన ఎ.ఒ.బి స్పెషల్ జోనల్ కమిటీకి మొదటి కార్యదర్శి అయ్యాడు. 2001లో జరిగిన 9వ కాంగ్రెస్‌లో కేంద్ర కమిటీలోకి ఎన్నికయి, కేంద్ర మిలిటరీ కమీషన్ సభ్యుడు కూడా అయ్యాడు. 2004 సెప్టెంబర్ 21న ఐక్యపార్టీగా ఏర్పడిన సి.పి.ఐ (మావోయిస్ట్)లో కూడా కేంద్ర కమిటీ సభ్యుడిగా కేంద్ర మిలిటరీ కమీషన్ సభ్యుడిగా కొనసాగాడు.

## శత్రువు ముఖంపై అతనొక సర్‌ప్రైజ్ అటాక్

నిత్య నిర్బంధంలో తమ మీద జరిగిన ఎన్నో ఎన్‌కౌంటర్లలో శత్రు దాడిని తిప్పికొట్టే క్రమంలో కా. బి.కె ఒక సాహస గెరిల్లా యోధుడిగా పరిణమించాడు. శత్రు దాడిని తిప్పికొట్టిన అనుభవంతోనే శత్రువుపై దాడి చేయడం నేర్చుకున్నాడు. క్రమంగా ఒక అద్భుతమైన మిలిటరీ యోధుడుగా, వ్యూహకర్తగా తయారై శత్రువు పాలిట పీడకలగా మారాడు.

అతనిలోని ఈ మిలిటరీ నైపుణ్యం వల్ల ఎ.పి రాష్ట్ర కమిటీలో మిలిటరీ కార్యకలాపాల కోసం ఏర్పాటు చేసిన స్కోమా (సబ్ కమిటీ ఆన్ మిలిటరీ అఫైర్స్) సభ్యుడయ్యాడు. ఆ తర్వాత సి.ఎం.సిలోనూ సభ్యుడయ్యాడు.

కా. బి.కె మిలిటరీ అనుభవాలను వివరంగా రాయాలంటే పెద్ద పుస్తకమే తయారవుతుంది. తమ మీద దాడి జరిగిన సందర్భాల్లో సాహసంగ పోరాడుతూ మిగితా కామ్రేడ్సందరినీ సమన్వయం చేస్తూ టీంనంతటిని సురక్షితంగానో, తక్కువ నష్టాలతోనో అతను బయట పడేసిన సందర్భాలెన్నో.

1991లో తూర్పు గోదావరి జిల్లా, అడ్డతీగల మండలం మోహనాపురం గ్రామ హాస్టల్ విద్యార్థులతో దళం మాట్లాడుతున్న సందర్భంలో చిన్న పిల్లలున్నారనే విచక్షణ లేకుండా పోలీసు మూకలు కాల్పులు జరిపిన సంఘటనలో గాయపడిన ఒక కామ్రేడ్‌ను భుజానెత్తుకొని పోలీసులపై కాల్పులు జరుపుతూనే కా. బి.కె తప్పించుకున్నాడు. తప్పించుకొని వెళ్తూ ఒక కాలువ దాటుతుండగా కాలువ దగ్గర మాటువేసిన పోలీసులు మళ్లీ కాల్పులు జరిపితే, గాయపడిన కామ్రేడ్‌ను కిందికి దించి పోలీసుల

పైకి కాల్పులు జరిపి కొంచెం అవకాశం చిక్కించుకొని మళ్లీ ఆ కామ్రేడ్‌ను భుజానేసుకొని పెద్ద కొండ ఎక్కిన తీరు వివరంగా వింటే వళ్లు గగుర్పొడుస్తుంది.

1998లో శ్రీకాకుళం డివిజన్‌లో డి.ఐ.జి స్వయంగా పర్యవేక్షిస్తూ రెండు వేల పోలీసులను మోహరించి హెలికాప్టర్ ద్వారా సమన్వయం చేసిన కోపర్‌డంగ్ ఎన్‌కౌంటర్‌లో గాయపడి సహితం కా. బి.కె వీరోచితంగా ప్రతిఘటించాడు. ఇందులో 13 మంది కామ్రేడ్స్ అమరులైనప్పటికీ కొందరు పోలీసులను చంపి దాదాపు 60 మంది సురక్షితంగా తప్పించుకోవడంలో అతను ముఖ్యమైన పాత్రను పోషించాడు.

శత్రువుపై చేసిన పలు ఆంబూష్‌లకు, దాడులకు కా. బి.కె నాయకత్వం వహించాడు. ఎ.ఒ.బి ప్రాంతంలో 1986లో సీలేర్ అవుట్ పోస్ట్‌పై చేసిన దాడి మొదలుకొని 2005లో ఆర్.ఉదయగిరి పోలీస్ స్టేషన్‌పై చేసిన దాడి వరకూ అన్నీ అతని నేతృత్వంలో జరిగినవే.

పార్టీ చరిత్రలో మొట్టమొదటిసారి ఒక జిల్లా కేంద్రం (కోరాపుట్)లోని ఆయుధాగారంపై చేసిన దాడికి తనే నాయకత్వం వహించాడు. ఈ దాడి అనేక విధాలుగా ప్రత్యేకమైనది. అనేక కేంద్రాలపై ఏకకాలంలో దాడి చేయడం, కంపెనీ స్థాయిలో బలగాలను మోహరించడం వంటివన్నీ ఆనాటికి పార్టీకి మొదటి అనుభవాలే. ఈ దాడిలో 536 తుపాకులను పి.ఎల్.జి.ఎ స్వాధీనం చేసుకొంది. ఈనాటికీ ఉద్యమ చరిత్రలో అత్యధిక తుపాకులను స్వాధీనం చేసుకున్న రికార్డ్ ఇదే. అట్లా కా. బి.కె ఒక విలువైన అనుభవాన్ని పార్టీ చరిత్రలో నిక్షిప్తం చేసాడు.

మరెన్నో మిలిటరీ చర్యలకు పొలిటికల్ కమిస్సార్‌గా నేతృత్వాన్ని అందించి ఎంతో మందిని తనవంటి కమాండర్లుగా తీర్చిదిద్దాడు.

ఇలా పలు దాడులకు నేతృత్వం వహిస్తున్న క్రమంలో అతనొక మంచి వ్యూహకర్తగా పరిణితి చెందాడు. ఏ దాడికైనా రెక్కీని క్షుణ్ణంగా పరిశీలించడం, పకడ్బంధీగా ప్లాన్ రూపొందించడంలో పి.ఎల్.జి.ఎకు మార్గదర్శకుడయ్యాడు.

ఈ క్రమంలో ఎ.పి, ఎన్.టి, ఎ.ఒ.బిల్లోని ప్రజల, పార్టీ శ్రేణుల విశ్వాసాన్ని అపారంగా చూరగొన్నాడు. బి.కె ఉన్నాడంటే ఏ దాడైనా విజయవంతం అయితీరుతుందన్న విశ్వాసాన్ని పొందాడు. ఎ.పి, ఎన్.టి, ఎ.ఒ.బిలలో విరుచుకుపడుతున్న శత్రు దాడిని ఓడించడం గురించి పి.ఎల్.జి.ఎ నేతగా అతనెంతో నిశితంగా ఆలోచించేవాడు.

అనేక దాడులకు ప్రత్యక్ష, పరోక్ష నేతృత్వాన్ని అందించడమే గాక క్యాడర్‌ను మిలిటరీపరంగా అభివృద్ధి చేయడంలో భాగంగా రెండు దశాబ్దాల పాటు అనేక మిలిటరీ క్యాంపులలో ఇన్‌స్ట్రక్టర్‌గా క్యాడర్‌కు శిక్షణ ఇచ్చాడు. ఫిజికల్ ఫిట్‌నెస్, ఫీల్డ్‌క్రాఫ్ట్, ఫీల్డ్‌డ్రిల్ ఫార్మేషన్స్, ఐఎడిలు, ఆంబుష్, రెయిడ్‌ల వంటి ఏ అంశాన్నయినా లోతుగా అర్థం చేయించడమే కాక వాటిని గ్రౌండ్‌లో ఫీల్డ్‌లో స్వయంగా డిమానిస్ట్రేట్ చేసి చూపించేవాడు.

తన రోజువారీ జీవితంలోనూ క్రమం తప్పకుండా చేసే ఎక్సర్‌సైజ్‌లు, క్రమశిక్షణాయుతమైన జీవితం అతన్ని ఒక ఇన్‌స్ట్రక్టర్‌గా సుదీర్ఘకాలం నిలబెట్టింది. స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నప్పటికీ తను రోజూ ఎక్సర్‌సైజ్ చేయడమే గాక తన చుట్టూ వున్న క్యాడర్‌ను చేసేలా ప్రోత్సహించేవాడు.

## సిద్ధాంతం ఆచరణల మేళవింపు

ఉద్యమానికి అవసరమైనట్టుగా తనను తాను మలుచుకోవడంలో భాగంగా కా. బి.కె లోతైన సైద్ధాంతిక అధ్యయనాన్ని చేపట్టాడు. స్వయంగా మార్క్సిస్టు మహోపాధ్యాయుల రచనలను అధ్యయనం చేయడం ద్వారా, సహచరులతో విస్తృతంగా చర్చించడం ద్వారా ఏ విషయాలపట్లనైనా అవగాహనను పెంచుకునేవాడు. అంతేగాక ఏదైనా విషయాన్ని అవగాహన చేస్కోవాలంటే అనేక ప్రశ్నలు రూపొందించుకొని వాటికి సమాధానాలు అన్వేషించేవాడు. ఇంకా ఎలా అధ్యయనం చేస్తే బాగుంటుందోనని నిరంతరం పరితపించేవాడు. విషయాలను తెలుసుకోవడంలో నిరంతరం విద్యార్థిగా ఉండేవాడు. ఎల్లప్పుడూ విమర్శనాత్మక దృష్టిని కలిగివుండేవాడు. అధ్యయన తరగతుల్లో, మహాసభల్లో తానెప్పుడు ప్రముఖపాత్ర వహించేవాడు. అభిప్రాయాలను చర్చించడంలో సూటిగా, చురుగ్గా నిర్మొహమాటంగా ఉండేవాడు. మహోపాధ్యాయుల రచనలు చదవడమేగాక ప్రజల సమస్యలను, సంస్కృతినీ అధ్యయనం చేయడం ద్వారా తన సైద్ధాంతిక అధ్యయనానికి మెరుగు పెట్టుకునేవాడు. ఈ కృషి ఫలితంగా సైద్ధాంతికంగా లోతైన అవగాహనను సాధించాడు. సిద్ధాంతాన్ని ఆచరణలో అమలుచేసి ఆచరణ ద్వారా తన జ్ఞానాన్ని మరింత సుసంపన్నం చేసుకుంటూ సిసలైన మార్క్సిస్టుగా ఎదిగాడు.

లోతైన తన సైద్ధాంతిక అవగాహన వల్ల పాత పీపుల్స్‌వార్‌లో వచ్చిన రెండు సంక్షోభాలలో కూడా తను స్పష్టమైన మావోయిస్ట్ పంథాను దృఢంగా అంటిపెట్టుకొని సరైన వైఖరిని అవలంభించాడు. తను బాధ్యత వహిస్తున్న కామ్రేడ్స్ కూడా సరైన వైఖరి అవలంభించేలా వారికి తోడ్పడ్డాడు.

9వ ఐక్యతా కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టడం కోసం డాక్యుమెంట్లను రూపొందించడంలో, సుసంపన్నం చేయడంలో తనవంతు పాత్రను పోషించాడు.

అంతేకాదు క్యాడర్‌ను సైద్ధాంతికంగా అభివృద్ధి చేయడంలో భాగంగా, వివిధ అంశాల్లో, వివిధ స్థాయిల వారికి అనేక రాజకీయ తరగతులను బోధించిన మార్క్సిస్టు ఉపాధ్యాయుడు కా. బి.కె.

## 'మన్యం' ఆకాశం నుంచి కురిసిన సాహితీ వెన్నెల



రాజకీయంగా, ఆర్గనైజేషనల్‌గా, మిలిటరీపరంగా విశేష ప్రతిభను కనబరిచిన కా. బి.కె మంచి సాహిత్యకారుడు కూడా. అతడొక కవి, కథకుడు, గేయరచయిత. ప్రధానంగా మన్యం ప్రజల సమస్యలు, అమరుల త్యాగాలు, ప్రజా యుద్ధంలో భాగంగా ప్రజల సాహస చర్యలు అతని రచనలకు వస్తువులు అయ్యాయి. 'మన్యం' 'వనవాసి' అనే కలం పేర్లతో అతను తరుచుగా తన రచనాశక్తిని చాటుకున్నాడు. తను రాసిన పాటలు కొన్ని విస్తృత ప్రాచుర్యాన్ని పొందాయి. తను రాయడమే కాకుండా ఇతరులను ప్రోత్సహించడం, ఇతరులు రాసిన వాటిని చదివి అభిప్రాయాలు, సూచనలు చెప్పడంలో చొరవగా ఉండేవాడు.

ఈస్ట్ డివిజన్ నుంచి ప్రారంభించిన 'తూర్పుకనుమ' అనే సాహితీ, సాంస్కృతిక పత్రిక వెనుక తన కృషి, ప్రోత్సాహం ప్రధానమైనవి. క్యాడర్‌లో సాహిత్యం పట్ల ఆసక్తిని పెంచడంలో భాగంగా, ఒక సాహితీ వాతావరణాన్ని తీసుకు రావడంలో భాగంగా వివిధ క్యాంపుల సందర్భంగా సాహితీ వేదికలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహించేవాడు.

సాహితీపరమైన రచనలే కాక 25 ఏళ్ల మన్యం పోరాట చరిత్రను తను ఒక పుస్తకంగా రాశాడు. చరిత్రను రికార్డ్ చేయడంలో విప్లవోద్యమం బలహీనతను ఎదుర్కొంటున్న నేటి స్థితిలో తను ఈ రచన చేయడం విశేషంగా చెప్పుకోతగినది.

## క్యాడర్ హృదయాలను తాకిన ఆత్మీయ స్పర్శ

కా. బి.కెతో వ్యవహరిస్తున్నప్పుడు అతనొక పెద్ద నాయకుడనే భావన, బెరుకూ క్యాడర్‌కు ఎప్పుడూ రాదు. కొత్తగా పరిచయమైనప్పటికీ చిరకాల పరిచయస్తుడి వలె భావించగల్గుతారు. అటువంటి స్నేహపూరిత స్వభావం తనది. క్యాడర్‌ను ప్రేమించడం వయోస్థాయీ బేధాలు లేకుండా వారితో స్నేహం చేయడం, వారిపట్ల ఆత్మీయతను కనబరచడం, వారి బాగోగులను, సాధక బాధకాలను స్వయంగా పట్టించుకోవడం ఎంత పని వత్తిడి వున్నా క్యాడర్‌తో కొద్ది సేపయినా గడపడం బి.కెలోని ఒక గొప్ప సుగుణం. ఈ సుగుణమే అతన్ని క్యాడర్ అందరికీ ఆప్తుడిని చేసింది. తాము సతమతమవుతున్న సమస్యలను మనసు విప్పి చెప్పుకోవచ్చనే భరోసాను అతని నుండి దాదాపు కామ్రేడ్సందరూ పొందే వుంటారు.

క్యాడర్‌ను ప్రేమిస్తూనే, వారిపట్ల ఆత్మీయతను కనబరుస్తూనే వారిలోని లోపాలనూ బలహీనతలను గుర్తింప చేయడంలో ఏమాత్రం శషభిషలకు లోనయ్యేవాడు కాదు. ఆ లోపాల నుంచి బయటపడ్డానికి తన స్నేహహస్తాన్ని అందించడానికీ ముందుండేవాడు.

## అతనిలోని శ్రమైక జీవన సౌందర్యం

కా. బి.కె నాయకుడిగా ఏ ప్రత్యేకతలనూ కోరుకునేవాడు కాదు. క్యాడర్ అందరితో కల్సి శ్రమలో పాల్గొనడంలో తాదాత్మకతను పొందేవాడు. క్యాంపుల సందర్భంగా కర్రలు తేవడం, గిన్నెలు తోమడం వంటి పనులు సాధ్యమైనంత తరచుగా చేసేవాడు. తాను ఎ.ఒ.బిలో గడిపిన చివరి రోజుల్లో జోన్ మహాసభ సందర్భంగా సమావేశాల్లో తలమునకలవుతూ సహితం నాలుగైదు సార్లు గిన్నెలు తోమాడు. స్పాండిలైటిస్‌తో బాధ పడుతున్నప్పటికీ అవసరమైనప్పుడు బరువులు మోయడానికి సిద్ధంగా ఉండేవాడు. ఆర్.ఉదయగిరి దాడిలో అమరులైన కామ్రేడ్స్ సతీష్, కిరణ్‌ల మృతదేహాలను మోసే బ్యాచ్‌లో తాను కూడా వుండి క్యాడరందరినీ ఉత్తేజపరిచాడు.

## వైవాహిక జీవితంలోని సుఖ దుఃఖాలు

కా. బి.కె వైవాహిక జీవితం అంత సాఫీగా నడువలేదు. 1987లో కా. బి.కె, కా. మద్దిల స్వర్ణలతలు జీవిత భాగస్వాములయ్యారు. కానీ పెళ్లయి పదిరోజులు కూడా గడువక ముందే 1987 ఏప్రిల్ 26న విశాఖ జిల్లా లంకపాకల వద్ద జరిగిన ఎన్‌కౌంటర్లో కా. స్వర్ణ అమరురాలయింది. అది నిర్బంధం నిప్పులు చిమ్ముతున్న కాలం. కనుక ఆ విషాదం నుంచి వెంటనే తేరుకొని ప్రజలకూ, క్యాడర్‌కూ అండగా నిలబడాల్సిన అవసరం ఉండిందానాడు. ఆ అవసరాన్ని గుర్తించి తన విషాదాన్ని దిగమింగి శత్రువుపట్ల మరింత కసిని పెంచుకున్నాడు.

# కామ్రేడ్ విజయలక్ష్మి (కరుణ)

సుకుమారంగా, సున్నితంగా కనిపించే ఆమెలో ఎంత దృఢత్వం దాగుందో ప్రత్యక్షంగా చూసిన శత్రువు అబ్బురపడి వుంటాడు. పొట్టిగా, బక్కపలుచగా, నిరాయుధంగా వున్న ఆమెను వస్తాదుల్లాంటి సాయుధ పోలీసులు తమ దారికి తెచ్చుకోలేక ఓడిపోవడం చూసి బహుశా కామ్రేడ్ బి.కె గర్వపడి వుంటాడు.


చాడ విజయలక్ష్మి

కాంగ్రెస్‌కు ప్రతినిధిగా వస్తున్న తన సహచరుడితోపాటు ప్రయాణిస్తూ శత్రువు చేతిలో చిక్కి తీవ్ర చిత్రహింసలను భరించి సహితం కాంగ్రెస్ జరగబోతుందనే రహస్యాన్ని కాపాడి అందుకు ప్రతిగా తన ప్రాణాన్నే తృణప్రాయంగా అర్పించిన కా. కరుణకు కాంగ్రెస్‌తో సహా సమస్త పార్టీ శ్రేణులూ, పి.ఎల్.జి.ఎ, విప్లవ ప్రజలు వినమ్రంగా జోహార్లు అర్పించారు.

ఉత్తర తెలంగాణ కొలిమి ఎగజిమ్మిన మరో అగ్నికణం కామ్రేడ్ కరుణ. ఆమె అసలుపేరు విజయలక్ష్మి. జగిత్యాల జైత్రయాత్రకు జన్మనిచ్చిన కరీంనగర్ జిల్లా దాదాపు 37 ఏండ్ల క్రితం కరుణకూ జన్మనిచ్చింది. నవాబ్‌పేట ఆమె పుట్టిన ఊరు. వాళ్ళది మధ్యతరగతి రైతు కుటుంబం. ఆమెకు ఇద్దరు అక్కలూ,ఒక తమ్ముడు వున్నారు. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో తల్లి కష్టపడి పిల్లల్ని పెంచి పెద్ద చేసింది. కామ్రేడ్ కరుణను మేనమామ కాలేజీ దాకా చదివించాడు. ఆమె మేనత్త కొడుకు జయ్‌పాల్ (మహేందర్ రెడ్డి) ఆర్.ఎస్.యులో పని చేస్తుండేవాడు. 1985లో అతని ప్రభావం కామ్రేడ్ కరుణమీద పడింది. వీళ్లిద్దరూ ఇటువంటి రాజకీయాల వైపు ఆకర్షితులవడం గమనించి ఆందోళన పడిన పెద్దలు పెళ్లి చేస్తే బాధ్యతగా ఇంటిపట్టున ఉంటారనుకొని ఆ ఇద్దరినీ వివాహ బంధంతో ఒక్కటి చేసారు. పెళ్లయ్యే నాటికి కరుణకు 15,16 సంవత్సరాల వయసు మాత్రమే. పెళ్లయ్యాక ఇద్దరూ తమ సామాజిక బాధ్యతను మరింతగా గుర్తించారు. కామ్రేడ్ జయ్‌పాల్ మీద పోలీసు వేట మొదలైంది. అతని కోసం పలుసార్లు ఇంటి మీద దాడులు కూడా జరిగాయి.

ఆ తర్వాత కా. బి.కె మరొకామెను పెళ్లిచేసుకున్నాడు. కానీ కొద్ది కాలానికి ఆమె రాజకీయంగా బలహీనపడి ఉద్యమం నుంచి వెళ్లిపోయింది. ఉద్యమానికి తనను తాను మరింతగా అంకితం చేసుకొని ఆ బాధ నుండి బయటపడ్డాడు. అట్లా వైవాహిక జీవితంలోని విషాదాలూ, వైఫల్యాలు తన రాజకీయ జీవితాన్ని ప్రభావితం చేయకుండా దృఢంగా నిలబడ్డాడు.

1996లో కా. కరుణ అతని జీవితంలోకి ప్రవేశించింది. వారిద్దరి సహచర్యం ప్రేమాస్పదంగా, ఆదర్శంగా, విప్లవాత్మకంగా, పరస్పరం సహాయకారిగా ఉండేది. సీనియర్ కామ్రేడ్‌గా ఉన్నతస్థాయిలో ఉన్న కామ్రేడ్‌గా కా. బి.కె కరుణకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేవాడు.

ఇట్లా అనేక ఆదర్శాలను నెలకొల్పి, బహుముఖ ప్రజ్ఞను కనబరిచి ఉద్యమాభివృద్ధికి ఇతోధికంగా దోహదపడిన కా. బి.కెను హత్యచేసి విప్లవోద్యమానికి తీవ్ర నష్టాన్ని కల్గించామని పాలకవర్గాలు మురిసిపోతున్నాయి. కానీ విప్లవకారులు ఎప్పుడూ విడి వ్యక్తులుగా బతకరు. వాళ్ల ఆలోచనలను, ఆశయాలను, వారి ప్రజ్ఞలను, నైపుణ్యాలను వెదజల్లి వాళ్లొక సమిష్టి శక్తిగా, సమూహంగా రూపాంతరం చెందుతారు. శత్రువు చంపగలిగేది వ్యక్తులనే గానీ వారి శక్తులను కాదు. ఆ శక్తులు అంతిమ విజయం వరకూ విప్లవానికి వెన్నంటే వుంటాయి.

కామ్రేడ్స్ పులి అంజన్న, శ్యాం, మహేష్, మురళిలను చంపి ఇక అంతా ముగిసిపోతుందని శత్రువు కన్న కలలను ప్రజలు ఎట్లా భగ్నం చేశారో, కామ్రేడ్ బి.కెను చంపి శత్రువు కంటున్న కలలను కూడా తప్పక భగ్నం చేస్తారు.

కామ్రేడ్ బి.కె నెలకొల్పిన ఆదర్శాలనూ, అతనిలోని రాజకీయ, మిలిటరీ, సైద్ధాంతిక ప్రతిభలనూ, నైపుణ్యాలను పెంపొందించుకుందాం. అతను భౌతికంగా లేని లోటును పూరించుకుందాం. అంతిమ విజయాన్ని సుసాధ్యం చేసే దిశలో మరింత దృఢంగా నడుద్దాం. అది మాత్రమే మనం కామ్రేడ్ బి.కెకు ఇవ్వగలిగిన నివాళి.

**జోహార్ కామ్రేడ్ బి.కె!**

**కొనసాగిద్దాం కామ్రేడ్ బి.కె ఆశయాలను!!**

★

ఈ దాడులకు కా. కరుణ ఏమాత్రం బెంబేలు పడకపోగా మరింత దృఢంగా తయారయి, 1986లో పూర్తికాలం కార్యకర్తగా మారింది.

తన సహచరుడు విశాఖ నగరంలో ఆర్గనైజర్‌గా పని చేస్తుండటం వల్ల తను కూడా అక్కడే వుంటూ టెక్నికల్ రంగంలో పని చేసింది. అదే సమయంలో ఉద్యమానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో నర్సింగ్ శిక్షణను పొందింది. అదే కాలంలో ఆర్గనైజేషన్‌లో భాగం కావాలనే ఆకాంక్షతో కార్మిక మహిళలతో సంబంధాలు ఏర్పర్చుకుంది.

తన ప్రేమపూరిత స్వభావంతో ఆ కాలంలో విశాఖలో పని చేసిన కామ్రేడ్స్ అందరికీ, నర్స్‌గా ఆస్పత్రిలో పని చేస్తుండిన కాలంలో తన ఓపిక, అంకిత భావం, సేవా తత్పరతతో రోగులకేగాక డాక్టరుకూ, సర్దుకుపోయే సహకరించే తన స్వభావరీత్యా ఇరుగుపొరుగు వారికీ ఆమె అభిమాన పాత్రురాలైంది.

1994లో కా. జయ్‌పాల్‌ను విశాఖలో పోలీసులు కాల్చి చంపారు. ఆ పిడుగుపాటు వార్తను రేడియోలో విన్నప్పుడు ఆమె రూంలో ఒంటరిగా వుంది. ఆ దుఃఖాన్ని నిబ్బరంగా ఎదుర్కొని కన్నీటిని కంటిలోనే ఇంకించుకొని చుట్టుపక్కల వాళ్లెవరికీ అనుమానం రాకుండా అందరికీ ఊరుకెళ్తున్నానని చెప్పి పార్టీ కాంటాక్టు కోసం బయల్దేరింది. అయితే ఆమెకు వెంటనే పార్టీ కాంటాక్టు దొరకలేదు. దాని కోసం ఎదురుచూస్తూ ఒక పరిచయస్తుల ఇంట్లో వున్న సమయంలో ఒకరోజు రాత్రి ఆ ఇంటతను తాగి వచ్చి విచక్షణను మరిచి ఆమెను లైంగికంగా వేధించాడు. వారించిన అతని భార్యను కొట్టి వేరే గదిలో బంధించాడు. కా. కరుణ భయంతో ఒక గదిలోకి పరుగెత్తి తలుపులు వేసుకొని రాత్రంతా గడిపింది. రాత్రంతా అతను తలుపులు బాదుతూనే వున్నాడు. తెల్లవారాక ఎలాగోలా ఆ ఇంటి నుంచి తప్పించుకుంది. సహచరుడి అమరత్వపు గాయం నుండి కొంచెమన్నా తేరుకోకుండానే అప్పటికింకా ఎవ్వరి నుండి కనీస ఓదార్పును కూడా పొందకుండానే ఎదురుపడిన ఈ సంఘటన ఆమెను బాగా కలిచివేసింది.

ఆ తర్వాత తనను తానే ఓదార్చుకొని కొంచెం కోలుకున్నాక ఆమెకు పార్టీ కాంటాక్టు దొరికింది. బాధ్యులు కలిసిన వెంటనే గ్రామీణ ప్రాంతంలో సాయుధ దళాల్లో పనిచేయాలన్న తన ఆకాంక్షను వారి ముందు పెట్టింది. ఆ విషాద సమయంలోనూ ఆమెలో చెక్కుచెదరని దృఢ నిశ్చయాన్ని పార్టీ అభినందించింది. తర్వాత ఆమె కొన్నాళ్ళు శ్రీకాకుళం పట్టణంలోని మురికి వాడల్లో పని చేసి, ఆ తర్వాత అదే జిల్లాలోని గ్రామీణ ప్రాంతానికి వెళ్లి శాక్ సభ్యురాలిగా ఉద్దానం దళంలో భాగమైంది. తర్వాత కొన్నాళ్ళకు జంఝావతి దళంలోకి బదిలీ అయింది. ఒకవైపు తన మనసును తొలిచివేస్తున్న అత్యంత విషాదాన్ని అనుభవిస్తూనే మరోవైపు అక్కడి ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడంలో వారిని పోరాటాల్లోకి కదిలించడంలో ఆమె ముఖ్యమైన పాత్రను వహించింది. ప్రజల సమక్షంలోనే తన బాధను మర్చిపోయే ప్రయత్నం చేసింది.

కరుణది చాలా దుర్బలమైన శరీరం. దానికితోడు తిండి తినడంపట్ల కొంచెం కూడా శ్రద్ధాసక్తులు వుండేవికావు తనకు. అయినప్పటికీ ఆమెలోని దృఢ చిత్తమే అన్ని కష్టాలను ఎదుర్కొనేలా చేసింది. గత జీవితంలో అలవాటు లేనప్పటికీ గంటలతరబడి నడిచేది. సాధ్యమైనంత వరకు బరువులనూ మోసేది.

1996లో తన జీవిత సహచరుడిగా కామ్రేడ్ బి.కెను ఎంచుకుంది. ఆమె సహచర్యం కా. బి.కెకు ఒక నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఒక నాయకుడిగా అతని బాధ్యతలను అర్థం చేసుకొని అతనికి అన్ని విధాలుగా సహకరించింది.

1998లో ఆమె ఈస్ట్ డివిజన్‌కు బదిలీ అయింది. ఈస్ట్ డివిజన్‌లో గాలికొండ దళ డిప్యూటి కమాండర్‌గానూ, కమాండర్‌గానూ పని చేసింది. ఆ కాలంలో అనేక పోరాటాల్లోకి ప్రజలను విస్తృతంగా కదిలించడానికి విశేషంగా కృషి చేసింది. ఆ పోరాటాల ఫలితంగా ఆ ప్రాంతం ఒక బలమైన రిక్రూట్ కేంద్రంగా తయారయింది. తన సమర్థతలను పెంచుకుంటూ 2002లో కోరుకొండ ఏరియా కమిటీ కార్యదర్శి బాధ్యతలను స్వీకరించింది. 2003 మధ్యలో జరిగిన డివిజనల్ ప్లీనంలో డివిజనల్ కమిటీ సభ్యురాలిగా ఎన్నికయింది. ఈస్ట్ డివిజన్ ఉద్యమ చరిత్రలో ఆమె మొదటి మహిళా జిల్లా కమిటీ సభ్యురాలు. పెరుగుతున్న బాధ్యతలకు అనుగుణంగా తనలోని సమర్థతలను పెంచుకోవడానికి ఆమె తీవ్రంగా కృషి చేసింది. అందుకు అవసరమైన అధ్యయనాన్ని చేపట్టింది. ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్ల వంటి నష్టాల వల్ల ఒకసారి ఆమె ఏక కాలంలో దళ కమాండర్‌గానూ, ఎ.సి కార్యదర్శిగానూ, జిల్లా కమిటీ సభ్యురాలిగాను పలు బాధ్యతలను నిర్వహించింది. ఆ సమయంలో ఆమెను దాన, వీర, శూర, కరుణ అంటూ కా. బి.కె బనాయిస్తుండేవాడు.

2004 మధ్యలో జోన్ వ్యాప్తంగా మహిళా ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా డివిసి స్థాయి సభ్యులతో ఎ.ఒ.బి ఎస్.జడ్.సి ఒక మహిళా కో-ఆర్డినేషన్ కమిటీ (ఎం.సి.సి)ని ఏర్పాటు చేసింది. ఈస్ట్ డివిజన్ మహిళా ఉద్యమ ప్రతినిధిగా కా. కరుణ ఆ ఎం.సి.సిలో భాగమైంది. మహిళా ఉద్యమాన్ని బలోపేతం చేసే

ఉద్దేశంతో కామ్రేడ్ కరుణను పార్టీ మిగతా బాధ్యతల నుంచి రిలీవ్ చేసి పూర్తిగా మహిళా ఉద్యమ బాధ్యతలను ఇచ్చింది. ఆ బాధ్యతలను స్వీకరించిన కరుణ ఆ తర్వాత వచ్చిన చర్చల కాలం వెసులుబాటును ఉపయోగించుకొని డివిజన్ వ్యాప్తంగా తిరుగుతూ మహిళా ఆర్గనైజర్లను సమన్వయిస్తూ మహిళా సంఘాన్ని బలోపేతం చేసింది. ఆ సమయంలో మద్య నిషేధ పోరాటంలో మహిళలు మిలిటెంటుగా కదిలి చింతపల్లిలోని మద్యం షాపులను దగ్ధం చేసారు. మణిపూర్‌లో భద్రతా దళాలు మనోరమ అనే మహిళను అత్యాచారం, హత్య చేసిన సంఘటనకు నిరసనగా ఈస్ట్ డివిజన్ మహిళలు విస్తృతంగా కదిలి రాస్తారోకోలు చేసారు. ఈ పోరాటాలన్నీ కరుణ నేతృత్వంలోనే జరిగాయి. డివిజన్ వ్యాప్తంగా సంఘటితమైన మహిళా సంఘం ప్రథమ మహాసభను జరుపుకొని మొదటిసారిగా జిల్లా వ్యాప్తంగా కార్యనిర్వాహక కమిటీని ఏర్పర్చుకుంది. ఆ కమిటీకి కా. కరుణ అధ్యక్షురాలిగా ఎన్నికైంది.

కామ్రేడ్ కరుణ మిలటరీ రంగంలోనూ చెప్పుకోదగ్గ పాత్రనే నిర్వహించింది. తమ మీద దాడులు జరిగిన పలు సందర్భాల్లో ఒక కమాండర్‌గా పోలీసుల దాడులను తిప్పికొడుతూ రిట్రీట్ అవడంలో నైపుణ్యాన్ని ప్రదర్శించింది. కోపర్‌డెంగ్ హోరాహోరి పోరులో కా. కరుణ కూడా వుంది. తన శాయశక్తులా ప్రతిఘటిస్తూ నాయకత్వాన్ని కాపాడ్డంలో తగిన పాత్రను పోషించింది. 2005 ఫిబ్రవరిలో మల్కన్‌గిరి డివిజన్‌లో పూజారిగూడ ప్రాంతంలో ఎం.సి.సి సమావేశం జరుగుతున్న క్యాంపుపై పెద్ద ఎత్తున శత్రువు చేసిన దాడిలో ధైర్యంగా నిలబడింది. ఈస్ట్ డివిజన్‌లో గెరిల్లాలు చేసిన అనేక ఆంబుషుల్లో ఆమె చురుగ్గా పాల్గొంది. జోన్‌లో మంచి ప్రభావం వేసిన అన్ని దాడుల్లో ఆమె పాల్గొంది. చారిత్రాత్మక కోరాపుట్ దాడిలోను ఆమె భాగం పంచుకుంది.

నగరంలో ఉన్న కాలంలో నర్సుగా పనిచేసిన కా. కరుణ శ్రీకాకుళం, ఈస్ట్ డివిజన్‌లలో గెరిల్లాలకూ, ప్రజలకు నైపుణ్యం కలిగిన డాక్టరైంది. ఆమెకున్న వైద్య పరిజ్ఞానం మిలటరీ రంగంతో ఆమెకొక అవినాభవ సంబంధాన్ని ఏర్పర్చింది. దాదాపు ఈస్ట్ డివిజన్‌ను కేంద్రంగా చేసుకొని పి.ఎల్.జి.ఎ చేసిన అన్ని దాడుల్లో ఆమె డాక్టరుగా పాల్గొంది. తూటాలు, బాంబుల పేలుళ్ల మధ్యనే చాకచక్యంగా, సాహసంగా అటూ ఇటూ తిరుగుతూ దాడుల్లో గాయపడిన కామ్రేడ్స్‌కు పలు సందర్భాల్లో ప్రాథమిక చికిత్స చేసింది. పలు ఘటనల్లో తీవ్రంగా గాయపడిన కామ్రేడ్స్‌కు నిపుణులైన డాక్టర్లు కూడా చేయలేని వైద్య చికిత్సను చేసింది. ఒక దాడిలో ఒక కామ్రేడ్‌కు చేతివేళ్ళు దెబ్బతినిపోగా ఆ చేతిని తిరిగి మామూలు స్థితికి వచ్చేలా చేసింది. చనిపోతారనుకున్న కామ్రేడ్స్‌ను కూడా బతికించిన సందర్భాలు వున్నాయి. గాయాలతో రక్తం కారిపోతున్నప్పటికీ ఏమాత్రం కంగారు పడకుండా గాయపడిన కామ్రేడ్స్‌కు ధైర్యం చెప్పి కొండంత అండగా వుండేది. రక్తంతో తడిసిన గుడ్డలను శుభ్రంగా ఉతికి పేషంట్లను ఎప్పుడూ పరిశుభ్రమైన వాతావరణంలో వుంచేది. వాళ్ళను మళ్లీ యుద్ధ రంగంలో యోధులుగా నిలబెట్టడానికి ఆమె ఎంతో కృషి చేసేది. ఒక డాక్టరుగా అమె ఎంతో ఓపికను, సహనాన్ని, సేవా తత్పరతను ప్రదర్శించేది. పెరుగుతున్న పి.ఎల్.జి.ఎ అవసరాలరీత్యా కామ్రేడ్ కరుణకు మరింత ఉన్నత శిక్షణను ఇప్పించి ఆమె నేతృత్వంలో ఒక మెడికల్ డిపార్టుమెంటును ఏర్పాటు చేయాలని సి.ఎం.సి నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ని కా. కరుణ మనస్ఫూర్తిగా అంగీకరించి డివిజన్ బాధ్యతల నుండి రిలీవై నూతన బాధ్యతల్లోకి వెళ్తున్న క్రమంలోనే శత్రు చేతికి చిక్కి 2006, డిసెంబర్ 27వ తేదీన అమరురాలైంది.

కామ్రేడ్ కరుణ అమరత్వంతో ఉద్యమం ఫీల్డ్ నుంచి ఎదిగిన ఒక మహిళా నాయకురాలినీ, మిలిటరీ యోధురాలినీ, మిలిటరీ వైద్యురాలిని కోల్పోయింది. ఆమెలోని ఆదర్శాలను, పట్టుదలను, గుండె నిబ్బరాన్ని, సాహసాన్ని, సేవా తత్పరతను అలవర్చుకోవడం ద్వారానే ఆమె లేని లోటును పూడ్చుకోగలం. ఆమె కలలు కన్న నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయగలం.

★

*(.....19వ పేజీ తరువాయి)*

ఊడిగం చేస్తారు. కనుక ఇక్కడ భూస్వాముల దోపిడీ వుంటుంది. ఇక్కడి పెట్టుబడులేకాక దేశ, విదేశాల నుంచి ఎక్కడి పెట్టుబడులైన ఇక్కడికి ప్రవహించే, దోపిడీ చేసే అవకాశమూ ఉంటుంది.

ప్రజల వెతలు తీరాలంటే ప్రత్యేక ప్రజాస్వామ్య తెలంగాణ కావాలి. ప్రత్యేక తెలంగాణను సాధించడం కంటే దానిని ప్రజాస్వామీకరించడం అనేది మరింత కష్టతరమైన ప్రక్రియ. ప్రత్యేక తెలంగాణను సాధించిన తర్వాత కూడా ప్రజాస్వామీకరణ పోరాటం సాగవల్సిందే. ఈ పోరాటం ఎక్కడికక్కడ దోపిడీకి అడ్డుకట్టలు వేయ ప్రయత్నిస్తుంది. ఇక ఈ సుదీర్ఘ పోరాటం ద్వారా ప్రజలు సంతరించుకునే చైతన్యం, సాధించుకునే ప్రజాస్వామిక వాతావరణం దాదాపు 40 యేళ్లుగా తెలంగాణలో సాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని వేగవంతం చేస్తుంది. నూతన ప్రజాస్వామిక తెలంగాణకు దారులు వేస్తుంది. ★

# పోరు దారిలో అలుపెరుగని సుదీర్ఘ పయనం
# కామ్రేడ్ కడారి రాములు (రవి, హరి)

జగిత్యాల జైత్రయాత్రతో కదం కలిపి 29 ఏళ్లుగా ఆ యాత్రను అప్రతిహతంగా కొనసాగిస్తున్న క్రమంలో కామ్రేడ్ హరి (కడారి రాములు) 2006, అక్టోబర్ 7వ తేదీన నేలకొరిగాడు. అమరుడయ్యేనాటికి అతను ఈస్ట్ డివిజనల్ కమిటీ సభ్యుడుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అతని అమరత్వంతో ఎ.ఒ.బి విప్లవోద్యమానికి తీవ్ర నష్టం వాటిల్లింది.

కా. హరి కత్తుల కోలాటమాడిన కరీంనగర్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలం గట్ల దామెర గ్రామంలో దాదాపు 45 యేళ్ల క్రితం పుట్టాడు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టినందువల్ల అతను బడి ముఖం ఎన్నడూ చూడలేదు. పాలబుగ్గల జీతగాడిగా తన పసిరెక్కలతో దొరలకు వెట్టి చాకిరీ చేస్తూ పెరిగి పెద్దయ్యాడు.



దామెర గ్రామం కరీంనగర్ వరంగల్ సరిహద్దులో వుంటుంది. వరంగల్ పట్టణానికి అతి సమీపంలో ఉన్నప్పటికీ ఆ వూళ్లో కరుడుగట్టిన భూస్వామ్యం అమల్లో ఉండేది. ముఖ్యంగా దామెర పక్కనే ఉన్న అన్నసాగర్ గ్రామ భూస్వామి జగన్మోహన్ రెడ్డి ఆగడాలకు అంతుండేది కాదు. మహిళల మీద అతను పాల్పడ్డ అత్యాచారాలకు లెక్కలేదు. మహిళలతో నగ్నంగా బతుకమ్మలాడించిన నీచుడు.

ఇటువంటి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జగిత్యాల, సిరిసిల్లాలు భగ్గునమండాయి. ఆ పోరుమంటల సెగలు ఎందరెందరినో వేడెక్కించినట్టుగా వరంగల్ పట్టణ విద్యార్థులనూ వేడెక్కించాయి. వాళ్లను సామాజిక బాధ్యతను గుర్తించే రాడికల్ విద్యార్థులుగా మార్చాయి. ఈ రాడికల్ విద్యార్థులు జగిత్యాల, సిరిసిల్లాల పోరాట విత్తులను పట్టుకొని పల్లెపల్లెనా వెదజల్లడానికి గ్రామాలకు తరలారు. అట్లా అన్నసాగర్ ప్రాంతానికీ వెళ్లారు. భూస్వామి జగన్మోహన్ రెడ్డి ఈ విద్యార్థులను కొట్టి పోలీసులకు పట్టించాడు. అయినా ఆ విద్యార్థులు పట్టువదలక మళ్లీ ఆ ప్రాంతానికి రావడంతో కామ్రేడ్ హరి తదితరులు తమకోసం వచ్చిన విద్యార్థులకు అండగా నిలిచారు. భూస్వాముల ఆగడాలను ప్రశ్నించారు.

అట్లా కా. హరికి రాడికల్ రాజకీయాలు పరిచయమయ్యాయి. ఆ రాజకీయాల ప్రభావంతో వెంటనే తమ గ్రామంలో రైతుకూలీ సంఘం నిర్మాణానికి పూనుకున్నాడు. దానితో కా. హరి విప్లవ జీవితం మొలకెత్తింది. రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో జీతగాళ్లు, కూలీలు ఐక్యమై జీతాలు, కూలీరేట్ల పెరుగుదలకోసం ఉద్యమించారు. విజయాలనూ సాధించుకున్నారు.

దొర గడీలలో జరిగే పంచాయితీలను వ్యతిరేకిస్తూ ప్రజా పంచాయితీలను నిర్వహించి భూస్వాముల అక్రమాలను అడ్డుకున్నాడు. క్రమంగా భూస్వాముల చెరలో వున్న భూమి స్వాధీన పోరాటానికి నాయకత్వం వహించాడు. సారా రేట్ల తగ్గింపు కోసం కూడా ప్రజలను కదిలించి సారా కాంట్రాక్టర్ల మెడలు వంచాడు. ఈ పోరాటాల వల్ల భూస్వాములకూ, సారా కాంట్రాక్టర్లకూ వాళ్ల కాపలా కుక్కలైన పోలీసులకు అతను కంటగింపయ్యాడు. దానితో పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి చిత్రహింసలపాలు చేసారు. అరెస్టులూ, చిత్రహింసలూ అతన్ని పోరుపథం నుంచి వెనక్కునెట్టలేదు పైగా అతనిలో మరింత వర్గకసిని పెంచాయి. మరింత చురుగ్గా పోరాటాల్లో పాల్గొంటూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న రైతుకూలీ సంఘ నాయకుడయ్యాడు.

రోజు రోజుకూ విస్తరిస్తోన్న ఉద్యమాన్ని అణచడం కోసం ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం మొదలుపెట్టింది. పలువురు సంఘనాయకులను, పార్టీ ఆర్గనైజర్లను బూటకపు ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపింది. భూస్వాములూ వారి గూండాలు సహితం సంఘ నాయకులపై, కార్యకర్తలపై హత్యాకాండకు పాల్పడ్డారు.

ఈ భూస్వామ్య వ్యతిరేకపోరును ప్రభుత్వ వ్యతిరేక పోరుగా మార్చి ఉత్తర తెలంగాణను విముక్తి ప్రాంత లక్ష్యంతో గెరిల్లా జోన్‌గా మార్చడానికి పార్టీ పిలుపునిచ్చింది. ఆ సందర్భంగా అప్పటికి ఆరేళ్లుగా రైతుకూలీ సంఘానికి చురుకైన నాయకత్వాన్ని వహిస్తోన్న కా. హరిని గెరిల్లా దళంలో చేరమని పార్టీ కోరింది. పార్టీ పిలుపుకు ఏ మాత్రం తటపటాయించలేదు అతను. అతనికి

అప్పటికే పెళ్లయింది. తన జీవిత సహచరి (సుగుణ)కి విప్లవావసరాన్ని అర్థం చేయించి 1983 చివర్లో పూర్తికాలం కార్యకర్తగా రిక్రూట్ అయ్యాడు. రవి అనే పేరుతో వరంగల్ జిల్లాలోని అన్నసాగర్ దళంలో సభ్యుడయ్యాడు.

అతను దళంలోకి వచ్చాక నిర్బంధం మరింత తీవ్రతరమైంది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్.టి.ఆర్ నిర్బంధాన్ని మరింత పెంచాడు. బూటకపు ఎన్‌కౌంటర్లు, మాయం చేయడాలు పెచ్చరిల్లాయి. 1978 నుండి 1983 వరకు ప్రజల ముందు లొంగిపోయిన భూస్వాములు పెత్తందార్లు తిరిగి పెత్తనం చెలాయించసాగారు. పోలీసులు ఇన్ఫార్మర్లను తయారు చేసుకొని దళాలపై దాడులకు పాల్పడసాగారు. ఈ కఠిన పరిస్థితులకు తోడు 1985లో సత్యమూర్తి సృష్టించిన సంక్షోభం కొందరు కార్యకర్తల్లో నిస్పృహను కల్గించింది. దానితో లొంగుబాట్లు పెరిగాయి. ఇదే సమయంలో అన్నసాగర్ దళ నాయకుడిని పోలీసులు పట్టుకొని బూటకపు ఎన్‌కౌంటర్లో కాల్చి చంపారు. ఈ పరిస్థితులన్నింటినీ గుండెనిబ్బరంతో ఎదుర్కున్న కా. హరి అన్నసాగర్ దళ కమాండర్ బాధ్యతలను చేపట్టాడు. దళాన్ని ముందుకు నడిపించాడు. ఆ సమయంలో పలువురు భూస్వాములు, ఇన్‌ఫార్మర్లు, పెత్తందారులపై భౌతిక దాడులకు నాయకత్వం వహించాడు. అన్నసాగర్ జగన్‌మోహన్‌రెడ్డిని వెంటాడి హతమార్చాడు. ఉద్యమాన్ని అణచడంలో కీలకపాత్ర వహించిన సారా కాంట్రాక్టర్ వరహాల రాజును వరంగల్ నడిబొడ్డున హతమార్చాడు. 1988లో మడికొండలో ఎస్.ఐ సత్యనారాయణ రెడ్డిని హత్య చేసిన యాక్షన్ టీంలో సభ్యుడిగా ఉన్నాడు.

ఇట్లా విప్లవ వ్యతిరేకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ అదే సమయంలో ఎన్నో ప్రజా పోరాటలకు నాయకత్వం వహించాడు. రిక్రూట్‌మెంట్‌ను గణనీయంగా పెంచాడు. అతని నాయకత్వంలో పూర్తికాలం కార్యకర్తలుగా తయారైన వాళ్లు జిల్లా అంతటా విస్తరించారు.

1990లో వరంగల్‌లో జరిగిన రైతుకూలీ సంఘం మహాసభలను విజయవంతం చేయడానికి ప్రజలను కదిలించడంలో విశేషంగా కృషి చేశాడు.

ఆ తర్వాత విప్లవోద్యమంపై రెండవ అణచివేత క్యాంపెయిన్ మొదలైంది. పల్లెలు బి.ఎస్.ఎఫ్ పదఘట్టణల కింద నలిగిపోయాయి. ఈ సమయంలో కా. హరి బి.ఎస్.ఎఫ్ బలగాలను ప్రతిఘటించడానికి ప్రజలను సంఘటితం చేశాడు. ఫలితంగా అన్నసాగర్ దళ ప్రాంతంలో ప్రజలు బి.ఎస్.ఎఫ్ బలగాలను ప్రతిఘటించి సంఘనాయకులను కాపాడుకున్నారు. పోలీసు క్యాంపులు వేసిన గ్రామాల్లో ప్రజలు పోలీసులకు సహాయ నిరాకరణ చేశారు. ఒక గ్రామంలో పోలీసులు మహిళలను వేధించడంతో ఆ మహిళలు ప్రతిఘటించారు. దానితో పోలీసు అధికారులు వచ్చి ప్రజలకు క్షమాపణ చెప్పి క్యాంపు ఎత్తివేసుకున్నారు.

మరోవైపు దళాన్ని మిలిటరీ పరంగా తర్ఫీదు చేస్తూ పోలీసు దాడులను తిప్పికొట్టేలా తయారు చేశాడు. ఫలితంగా ఎన్నో పోలీసు దాడుల నుంచి సురక్షితంగా తప్పించుకోగల్గారు. 1992లో మల్లికుదుర్ల గ్రామంలో అన్నసాగర్ దళం షెల్టర్ తీసుకొని వుండగా పక్కా సమాచారంతో వచ్చిన బి.ఎస్.ఎఫ్ దళాల నుండి పట్టపగలే ప్రజల సహకారంతో దళమంతా తప్పించుకుంది. 1993లో మీదికొండ గుట్టల్లో కా. హరి నేతృత్వంలో మూడు దళాలు సమావేశమయిన సందర్భంలో పోలీసులు చుట్టిముట్టి దాడి చేయగా కొద్ది నష్టాలతో మిగతా వాళ్లంతా బయటపడ్డారు. గోరికొత్తపల్లి గ్రామంలో షెల్టర్ తీసుకొని వున్న సందర్భంలో పోలీసులు చుట్టుముట్టగా కా. ఆర్.కె తదితరులతో సహా ప్రతిఘటిస్తూ కా. హరి సురక్షితంగా బయటపడ్డాడు.

ఈ నిర్బంధానికి నిరసనగా కాంగ్రెస్ నాయకుడు హయగ్రీవచారిని అంతం చేయడంలో కా. హరి ప్రధాన పాత్రను పోషించాడు.


1996లో ఆకునూరు గ్రామంలో విద్యార్థుల పరీక్షలకు సెక్యూరిటీగా వచ్చిన సి.ఆర్.పి.ఎఫ్‌పై ఆయుధాల స్వాధీన లక్ష్యంతో కా. హరి నాయకత్వంలో దాడి జరిగింది. ఈ దాడిలో ఒక పోలీసు చావగా, ఒక రైఫిల్ స్వాధీనమయింది.

అయితే ఈ సమయంలో తాను సిద్ధాంత అధ్యయనంలో వెనుకబడుతున్న విషయం గుర్తించాడు. కమిటీ ముందు తన సమస్యను పెట్టి పరిష్కారాన్ని కోరాడు. ఆ సమస్యను పరిష్కరించడంలో భాగంగా కా. హరికి సిద్ధాంత అధ్యయనం కోసం వెసులుబాటును కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ 1998-2000 కాలంలో అతనికి ఒక్క పర్కాల సెంటర్ బాధ్యతనే ఇచ్చింది. ఆ తర్వాత 2000లో ప్రొటెక్షన్ యూనిట్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్లటూన్ కమాండర్‌గా ఉంటూ సిద్ధాంత అధ్యయనంపై కేంద్రీకరించి తన అవగాహనను పెంపొందించుకున్నాడు. 2003లో ఉత్తర తెలంగాణ ఎస్.జడ్.సి చేపట్టిన రిట్రీట్ ఎత్తుగడల్లో భాగంగా ఎ.ఒ.బికి వెళ్లి ఈస్ట్ డివిజన్ సభ్యుడయ్యాడు. గుర్తేడు ఏరియా బాధ్యతలను నిర్వహిస్తూ ప్రజలపై, కార్యకర్తలపై చెరగని ముద్రను వేశాడు. సుదీర్ఘకాలం (20 యేళ్లు) వరంగల్ జిల్లా మైదాన ప్రాంతంలో పని చేసినప్పటికీ ఆదివాసీ ప్రాంతంలో పని

# నిత్య నిర్బంధంలో ఉద్యమాన్ని రాజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు

# కామ్రేడ్ సామల వెంకటేశ్వర్లు (నవీన్, సుదర్శన్, సత్యం)

వరంగల్ జిల్లా కేసముద్రం గ్రామానికి చెందిన పేద కుటుంబంలో కామ్రేడ్ సుదర్శన్ పుట్టాడు. తండ్రి హమాలి కార్మికుడు. తల్లి వ్యవసాయ కూలి. అతని స్వంత పేరు సామల వేంకటేశ్వర్లు. 1980ల దశకం చివర్లో పూర్తికాలం విప్లవ కార్యకర్తగా పార్టీలోకి వచ్చాడు. ఖమ్మం జిల్లా పాల్వంచలో ఐ.టి.ఐ పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ ప్రాంతంలో మొదట దళ సభ్యునిగా చేరాడు. ఆ తర్వాత పార్టీ సంబంధాలు తెగిపోయి రెండు సంవత్సరాలకు పైగా వివిధ పనులు చేసుకుంటూ గడిపాడు. మళ్ళీ పార్టీ కాంటాక్టు దొరికి నల్గొండ జిల్లాకు దళ సభ్యుడిగా వచ్చాడు. క్రమంగా 1995 నాటికి దళ కమాండర్‌గా ఎదిగాడు.



క్యాడర్ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించేవాడు. తోటి కామ్రేడ్స్ సమస్యలను అర్థం చేసుకొని వాటి నుంచి బయటపడ్డానికి ఎంతగానో సహకరించేవాడు.

పార్టీలోకి రాకముందే పెండ్లి చేసుకున్న సుదర్శన్ త్వరలోనే తన జీవిత సహచరి సరితను పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా తీసుకువచ్చి, ఒక ఆదర్శ కామ్రేడ్‌గా తీర్చిదిద్దాడు.

1998లో జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు. 2001లో నల్గొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దివాకర్ అమరుడు కావటంతో 2002లో కా. సుదర్శన్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు. దివాకర్ అమరుడైన ఎన్‌కౌంటర్‌లో కా. సుదర్శన్ జీవిత సహచరి కా. సరిత కూడా అమరురాలైంది. 2003లో నల్లమల ఫారెస్ట్

---

చేయడానికి ఎటువంటి ఇబ్బందీ పడలేదు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ నిత్య నిర్బంధంలో సహితం వారిని పోరాటాల్లోకి కదిలించాడు. ఉద్యమాన్ని ఉన్నత దశకు తీసుకుపోవడం కోసం నిరంతరం శ్రమ పడేవాడు. తన అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా కమిటీలో తనకు అప్పగించిన సమిష్టి పనుల్లో బాధ్యతగా ఉంటూ కమిటీ ఫంక్షనింగ్‌లో తన అనుభవాన్ని అందించాడు. ప్రతి సమస్యనీ విమర్శనాత్మకంగా చూస్తూ, పనిపట్ల వ్యక్తులపట్ల అనుకూల దృక్పథంతో ఒక మంచి కమ్యూనిస్టుగా ప్రజల మనిషిగా ఈస్టు ఉద్యమంలో ఒకరిగా ఒదిగిపోయాడు. ఎంతో విశాల దృక్పథంతో వ్యవహరించే వాడు.

కా. హరి పూర్తికాలం కార్యకర్తగా వచ్చిన తర్వాత తన సహచరి సుగుణను కూడా చిన్న పాపను ఇంటి దగ్గర వదిలి దళంలోకి వచ్చేలా ప్రోత్సహించాడు. అతని సహకారంతో ఉత్తర తెలంగాణ మైదాన ప్రాంతంలోకి మొదటి మహిళా దళ సభ్యురాలిగా ఆమె ఉద్యమ ప్రవేశం చేసింది. ఆమె రాక ఆ తర్వాత మరెందరో మహిళా కామ్రేడ్స్‌కు దారులు వేసింది. సహచరి అభివృద్ధికి కా. హరి ఎంతగానో సహకరించాడు. 1993 నాటికి ఆమె డిప్యూటి కమాండర్‌గా ఎదిగింది. 1995లో గ్రెనేడ్ ప్రమాదంలో ఆమె అమరురాలయింది. 2004లో కా. హరి ఈస్ట్ డివిజన్‌లో పని చేస్తున్న మరో కామ్రేడ్‌తో తన జీవితాన్ని పంచుకున్నాడు. వారిద్దరి సహచర్యం అన్యోన్యంగా గడిచింది.

కా. హరి పాటలు రాయడంలో ఎంతో ఆసక్తిని కనబరిచేవాడు. అమరులపైన ఎన్నో పాటలు రాశాడు. కోనలోవ దళంలో పని చేసి అమరురాలైన కా. కుమారి గురించి అతనొక అద్భుతమైన పాటను రాశాడు. ఎల్లప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ, సహచర కామ్రేడ్స్‌ను అభిమానిస్తూ వారి అభిమానాన్ని చూరగొన్న కా. హరి అనారోగ్యంతో ఉన్నప్పటికీ ఉద్యమావసరాల రీత్యా మరో ఇద్దరు కామ్రేడ్స్‌తో కల్సి విశాఖ జిల్లా కొయ్యూరు మండలం, గుర్రాలగొంది గ్రామానికి వెళ్ళి ప్రజలతో మాట్లాడుతుండగా పోలీసులు దాడి చేశారు. ఈ దాడిని వీరోచితంగా తిప్పికొడుతూ కామ్రేడ్ హరి అమరుడయ్యాడు.

అట్లా జగిత్యాల జైత్రయాత్రలో ఎత్తిన అతని పిడికిలి మన్యం కొండలపై ఎర్రజెండయి ఎగిరింది. ఆ ఎర్రజెండ నీడలో మన్యం ప్రజలు తప్పక విముక్తి ప్రాంతాన్ని నిర్మిస్తారు. వీరుల మరణం వృధా కాదని చాటుతారు.

డివిజన్ (ఎన్.ఎఫ్.డి) కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు. ఎన్.ఎఫ్.డిలో పని చేసిన కాలంలో అతను సత్యం అనే పేరుతో క్యాడర్‌కూ, ప్రజలకూ చేరువయ్యాడు. తీవ్ర నిర్బంధం మధ్య ఎన్.ఎఫ్.డి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి క్రియాశీలకమైన పాత్ర నిర్వహించాడు. ఆగస్టు 2005లో రాష్ట్ర కమిటీలోకి ప్రమోట్ అయ్యాడు. కష్టపడి పని చేయటం, అంకిత భావం, త్యాగశీలత, నిర్మాణ, మిలిటరీ రంగాల్లో గల శక్తియుక్తులు అతని ఆచరణలో అనేకసార్లు రుజువయ్యాయి. దాదాపు 20-25 సార్లు ప్రత్యేక పోలీసు, గ్రేహౌండ్స్ బలగాలను ధైర్యంగా ఎదుర్కొని బయటపడ్డాడు. పోలీసు బలగాలపై జరిపిన అనేక మిలిటరీ చర్యల్లో సమర్థుడైన కమాండర్‌గా నాయకత్వం వహించాడు. 2005లో ఒంగోలు పట్టణంలో ప్రకాశం జిల్లా ఎస్.పి.మహేష్‌చంద్ర లడ్హాపై పట్టపగలు జరిపిన వీరోచిత దాడికి నాయకత్వం వహించాడు. బుల్లెట్ ప్రూఫ్ కారు గాలిలోకి ఎగిరినప్పటికి తృటిలో బతికి బయటపడ్డ లడ్హాపై దాడి సంఘటన క్రూరమైన పోలీసు అధికారులా, రాజకీయ నాయకుల గుండెల్లో దడ పుట్టించింది. దోపిడీ పాలకవర్గాల కావలి కుక్కలైన పోలీసులు సుదర్శన్ మీద మొత్తం 107 కేసులు పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా సంఘాల నాయకులనూ, సానుభూతిపరులనూ కోబ్రాల పేరుతో హత్యలు చేయిస్తున్న హంతక ముఠా నాయకుడూ, పీడిత ప్రజల శత్రువూ అయిన డి.జి.పి స్వరణ్‌జిత్ సేన్, సుదర్శన్‌ను క్రూరుడు, కరడుగట్టిన తీవ్రవాది అనీ, అతడి ఎన్‌కౌంటర్‌తో పోలీసులు ఎంతగానో ఊపిరి పీల్చుకున్నారనీ అన్నమాటలే సుదర్శన్‌కు విప్లవం పట్ల గల అంకిత భావాన్నీ, అతడి నిజాయితీని నిరూపిస్తాయి. ప్రజల పట్ల విప్లవకారుడి అంకిత భావానికి నిదర్శనం కా. సత్యం. పార్టీ క్యాడర్ పట్ల, పి.ఎల్.జి.ఎ యోధుల పట్ల ఎంతో గౌరవంగా వుంటూ వారికి ఎల్లప్పుడూ స్ఫూర్తినిచ్చేవాడు. ఎల్లప్పుడూ ప్రజలతో, క్యాడర్‌తో వుంటూ వారిలో గొప్ప విశ్వాసాన్ని పెంపొందించే వాడు. అందరితో సన్నిహిత సంబంధాలు నెరపేవాడు. పార్టీ నాయకత్వంలోనూ, క్యాడర్‌లోనూ వున్న బలహీనతలను విమర్శించటంలోనూ, పార్టీ విధానాల పట్ల అతని అభిప్రాయాలను వెల్లడించటంలోనూ సూటిగా వుండేవాడు.

2006 సెప్టెంబర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో కా. సుదర్శన్‌ను ఎన్.ఎఫ్.డి కార్యదర్శి బాధ్యతల నుండి రిలీవ్ చేసి, పి.ఎల్.జి.ఎకు చెందిన ఒక కంపెనీ నాయకత్వ బాధ్యతలు నిర్వహించడానికి దండకారణ్యానికి పంపించాలని నిర్ణయమైంది. మరొక పక్షం రోజుల్లో దండకారణ్యానికి వెళ్ళవలసి వుండగా, దురదృష్టవశాత్తు అతను శత్రువు చేతికి చిక్కాడు. అక్టోబర్ 5వ తేదీన ఒక పని మీద బెంగుళూరు వెళ్లిన కామ్రేడ్ సత్యం ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు పోలీసుల చేతికి చిక్కాడు. మరుసటి రోజు ఉదయం వరకూ పోలీసులు తీవ్ర చిత్రహింసలు పెట్టి క్రూరంగా హత్యగావించారు.

పోలీసులు అత్యంత పాశవికంగా తీవ్ర చిత్రహింసలకు గురిచేసినా కా. సత్యం నుంచి ఒక్క రహస్యాన్ని కూడా రాబట్టలేక పోయారు. చివరి శ్వాస వరకు అతను దృఢంగా నిలబడ్డాడు. క్రూరమైన ఎస్.ఐ.బి పోలీసుల చేతిలో చిక్కి కూడా అతను ప్రదర్శించిన విప్లవ నిబద్ధత, మొక్కవోని ధైర్యం, పట్టుదల ఎ.పిలోనే గాక యావత్తు దేశంలోని విప్లవ కార్యకర్తలకు, పి.ఎల్.జి.ఎ యోధులకు, విప్లవ ప్రజానీకానికి స్ఫూర్తిదాయకం. అమరుడయ్యేనాటికి అతని వయసు 35 సంవత్సరాలు. బతికినంత కాలం నిబద్ధతతో విప్లవ విలువల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సుదర్శన్ నవయువతరానికి తిరుగుబాటు చిహ్నంగా నిలచిపోయాడు.

అక్టోబర్ 8న తన స్వగ్రామంలో జరిగిన సుదర్శన్ అంతిమయాత్రలో పాల్గొన్న వేలాది ప్రజా సమూహమే సుదర్శన్‌కు ప్రజల్లో గల ఆదరణను చాటి చెబుతుంది. పెద్దయెత్తున చేరుకున్న ప్రజలతోపాటు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ యువనేతకున్న ప్రజాదరణ పార్టీల హద్దుల్ని కూడా చెరిపేసింది. ఎవరూ పాల్గొనకుండా పోలీసులు కల్పించిన అడ్డంకుల్ని ఛేదించుకుని తమకు తోచిన పద్ధతుల్లో ప్రజలు అంతిమయాత్రకు చేరుకుని తమ ప్రియతమ నాయకుణ్ణి చివరిసారిగా చూసుకుని శ్రద్ధాంజలి ఘటించారు.

బూటకపు ఎన్‌కౌంటర్‌తో నిజాన్ని (కామ్రేడ్ సుదర్శన్ హత్యను) పూడ్చిపెట్టినా, సత్యమనే ఆయుధం (విప్లవ సిద్ధాంతం)తో ప్రజలు దోపిడీని పూడ్చిపెడతారు!

★

**ఎంత దారుణంగా అణచివేయాలని ప్రయత్నించినా జీవితం అజేయమైనది. ఒక మూల నశిస్తే వంద చోట్ల నుంచి ఉద్భవిస్తుంది. అది జీవితం! ఎప్పుడూ మృత్యువు కంటే బలవత్తరమైనదే.**

**– జూలియస్ ఫ్యూజిక్ 'రక్తాక్షరాలు' నుండి**

# ఖమ్మం జిల్లా పోరు నేతలు

# కామ్రేడ్స్ రాంబాబు, స్వరూపలకు లాల్‌సలాం

కామ్రేడ్ జగదీష్ మావోయిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి, కామ్రేడ్ స్వరూప ఇదే జిల్లాలో దళ కమాండర్‌గా పని చేసి, నూతన బాధ్యతలోకి వెళ్లాల్సిన కామ్రేడ్. వీళ్లిద్దరూ జీవిత భాగస్వాములు కూడా. వీరు తీవ్ర అనారోగ్య కారణాల వల్ల చికిత్స కోసం 2006, మేలో అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చారు. చికిత్స చేయించుకుంటున్న క్రమంలో కా. జగదీష్ కుటుంబ సభ్యులను కలిసే ప్రయత్నం చేశారు. వీరిని కలువడానికి జగదీష్ కుటుంబ సభ్యులు వస్తుండగా వారిపై నిఘా వేసిన పోలీసులు వాళ్లందరినీ అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు. కా. జగదీష్ బావ ద్వారా సమాచారాన్ని రాబట్టి జగదీష్, స్వరూపలను పట్టుకొని తీవ్రంగా చిత్రహింసలు పెట్టి, 2006, జూన్ 21న హత్య చేసి ఎన్‌కౌంటర్ కట్టు కథను ప్రచారం చేశారు. విముక్తి పోరుకు తమ జీవితాలను అంకితం చేసి ఒరిగిపోయిన ఈ వీరులిద్దరికీ అరుణారుణ జోహార్లు అర్పిద్దాం.



కామ్రేడ్ జగదీష్ వరంగల్ జిల్లా, తాడ్వాయి మండలం, బీరెల్లి గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పెరిగాడు. తల్లి దండ్రులు అతనికి పెట్టుకున్న పేరు రాంబాబు. 10వ తరగతి వరకు వరంగల్‌లో చదువుకున్నాడు. విద్యార్థి దశలోనే అతనిపై విప్లవ రాజకీయాల ప్రభావం పడింది. మొదట్లో ఈ గ్రామంలో సి.పి.ఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి వర్గం ప్రభావం వుండింది. 1980 తర్వాత అప్పటి పీపుల్స్‌వార్ నాయకత్వం కింద సంఘటితం అయిన గ్రామాల్లో బీరెల్లి గ్రామం కూడా ఒకటి.

1990లో ఉత్తర తెలంగాణలో ఎగిసిన భూస్వామ్య వ్యతిరేక పోరాట వెల్లువలో కామ్రేడ్ జగదీష్ పోరుబాట పట్టాడు. సంఘ కార్యకలాపాల్లో పాల్గొంటూ గ్రామంలో జరిగే అవినీతికి వ్యతిరేకంగా, సారా, బీడు భూముల ఆక్రమణ వంటి పోరాటాల్లో ప్రజలను సంఘటితం చేయడంలో చురుకుగా పాల్గొన్నాడు.

1991 కల్లా చెన్నారెడ్డి ప్రభుత్వం విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి పూనుకొని సి.ఆర్.పి.ఎఫ్, బి.ఎస్.ఎఫ్‌ను దించింది. తుపాకుల మోతలు, అరెస్టులు, చిత్రహింసలు, కార్యకర్తల ఇండ్ల కూల్చివేత, పంట చేన్ల ధ్వంసం, మహిళలపై అత్యాచారాలు, ఎదురుకాల్పుల పేర సంఘ కార్యకర్తలను, ప్రజలను హత్య చేయడం సర్వసాధారణమైంది. దళాల కోసం మైదానాలు, అడవులు అనే తేడా లేకుండా వేటను తీవ్రతరం చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే తెల్ల బీభత్సం రాజ్యమేలి తెలంగాణ వల్లకాడుగా మారిపోయింది.

ఈ పరిస్థితిలో కా. జగదీష్‌పై శత్రు నిఘా పెరిగింది. శత్రువు అతన్ని పట్టుకొని చంపడానికి పూనుకున్నాడు. దాంతో పార్టీ పిలుపు మేరకు ఎలాంటి తటపటాయింపులు లేకుండా 1992లో పూర్తి కాలం కార్యకర్తగా వచ్చాడు.

1992లో దళ జీవితాన్ని ప్రారంభించి మొదట మహాదేవ్‌పూర్ దళంలో 3 నెలలు పని చేసి ఆ తర్వాత నర్సంపేట ఇల్లెందు ప్రాంతానికి కొత్తగా వేసిన పాండవ దళంలో సభ్యునిగా వెళ్లి ఆ ప్రాంతంలో రెండు సంవత్సరాల కాలం పని చేశాడు. ఈ ప్రాంతంలో విప్లవ ముసుగులో వున్న న్యూడెమోక్రసీ దివాళాకోరు రాజకీయాలను మరోపక్క ఎమ్.సి.పి.ఐ గూండాయిజాన్ని అర్థం చేసుకుంటూ దళ జీవితాన్ని అలవర్చుకుంటూ మిలిటరీ అవగాహనను పెంచుకున్నాడు.

ఆ తర్వాత 1995లో ఏర్పాటు చేసిన సాయుధ జననాట్య మండలి దళం డిప్యూటి కమాండర్‌గా, బాధ్యతలు తీసుకొని దాదాపు రెండు సంవత్సరాలు సాంస్కృతిక రంగంలో పని చేశాడు.

ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అనేక గ్రామాలలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి విప్లవ రాజకీయాలను ప్రజలలోకి తీసుకెళ్ళడంలో విశేష కృషి చేశాడు. కా. జగదీష్ కవిగా, అనేక కవితలు రాశాడు. ప్రజల సమస్యలపైన వెంటనే స్పందించి పాటలు రాసే విధంగా తన కమిటీలో చర్చ నిర్వహించేవాడు. సామ్రాజ్యవాద సంస్కృతికి వ్యతిరేకంగా, మహిళా సమస్యలపైనా అనేక పాటలు రాసి ప్రజల్లోకి తీసుకెళ్ళాడు.

1997లో పార్టీ కా. జగదీష్‌ను సాంస్కృతిక రంగం నుండి మార్చి ఆర్గనైజేషన్ రంగంలో పని చేయడానికి మణుగూరు

ప్రాంతానికి పంపింది. జగదీష్ మణుగూరు ప్రాంత ప్రజల జీవిత పరిస్థితులను, వారి సమస్యలను అర్థం చేసుకొని ప్రజలు ఏ సమస్యలపై కదులుతారో వారి నాడిని తెలుసుకొని పోరాటానికి సన్నద్ధం చేసేవాడు. మణుగూరు ప్రాంతంలో సి.పి.ఐ రివిజనిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేశాడు.

కా. జగదీష్ ఎల్.జి.ఎస్ కమాండర్‌గా ఎ.సి కార్యదర్శిగా 2000 వరకు ఈ ప్రాంతంలో పని చేసి పార్టీని బలోపేతం చేశాడు.

ఈ కాలంలోనే తన రాజకీయ చైతన్యాన్ని సిద్ధాంత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి తీవ్రమైన కృషి చేశాడు. కాన్ఫరెన్స్‌ల్లో, రాజకీయ తరగతులల్లో పాల్గొంటూ పార్టీ పంథాపై పట్టును పెంచుకున్నాడు. విషయాలను విమర్శనాత్మకంగా పరిశీలించడం, క్రమశిక్షణతో మెలగడం, కొత్త విషయాలను ఆలోచించడం, జాతీయ, అంతర్జాతీయంగా జరిగే మార్పులను అర్థం చేసుకోవడం ద్వారా తన కార్యాచరణకు పదును పెట్టుకునేవాడు. తన తోటి సభ్యులకు, కార్యకర్తలకు, దళ సభ్యులకు రాజకీయాలు బోధించి చైతన్యవరిచేవాడు. క్యాడర్‌ను నిరంతరం ఉత్సాహపరుస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ వాళ్ళు ఎదుర్కునే సమస్యలను అర్థం చేయిస్తూ వాళ్ల పట్టుదలగా పని చేసే విధంగా కృషి చేసేవాడు.

కా. జగదీష్ 2000 సంవత్సరంలో జరిగిన జిల్లా మహా సభలో ప్రత్యామ్నాయ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. తర్వాత ఆరు నెలలకు పూర్తి కాలం జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు. 2001 నుండి డి.సి.ఎంగా కిన్నెర దళం బాధ్యతలు చేపట్టాడు.

డి.కె, ఎన్.టి గెరిల్లా జోన్‌ల మధ్య భద్రాచలం డివిజన్ ప్రాంతం ఖాళీగా వుండడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దండకారణ్య ఉద్యమాన్ని దెబ్బతీయడానికి పూనుకుంటూ వచ్చింది. ఈ ప్రాంతంలో పార్టీని విస్తరింపజేసి రెండు జోన్స్ మధ్య సమన్వయానికి ఆటంకం లేకుండా వుండడానికి ఈ ప్రాంతాన్ని విస్తరించాలని ఎన్.టి ఎస్.జడ్.సి చేసిన తీర్మానాన్ని అమలు చేయడానికి ఖమ్మం జిల్లా కమిటీ కా. జగదీష్ నాయకత్వంలో దళాన్ని పంపించింది. కా. జగదీష్ అనారోగ్యంగా వున్నప్పటికీ ఈ గుట్టల ప్రాంతానికి వచ్చాడు. రెండు సంవత్సరాల కాలంలోనే ఈ డివిజన్‌లో పార్టీని విస్తరించడానికి తీవ్రమైన కృషి చేశాడు.

2005 సెప్టెంబర్‌లో కా. జగదీష్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. ఖమ్మం జిల్లాలో విప్లవోద్యమానికి అడ్డంకిగా వున్న రకరకాల రివిజనిస్టులైన సి.పి.ఎం, సి.పి.ఐ, న్యూడెమోక్రసీ పార్టీలను రాజకీయంగా, సైద్ధాంతికంగా ఎండగట్టాడు. విప్లవోద్యమాన్ని విస్తరింపజేసి ఎ.ఒ.బి, డి.కె గెరిల్లా జోన్‌ల మధ్య సమన్వయాన్ని సాధించడానికి ఎనలేని కృషి చేశాడు. దండకారణ్యంలో సల్వాజుడూం పేర కొనసాగుతున్న దాడిని ఖమ్మం ప్రజలు ఎదిరించే విధంగా కృషి చేశాడు. దండకారణ్య ఉద్యమంపై ఎ.పి, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సంయుక్తంగా దాడి చేయడానికి పూనుకున్న నేటి పరిస్థితిలో డి.కె, ఎన్.టి సరిహద్దులో శత్రువును ఎదుర్కోవడానికి కా. జగదీష్ తీవ్రంగా కృషి చేశాడు.

కా. జగదీష్ మిలిటరీ రంగంలో కూడా విశేషంగా కృషి చేశాడు. చంద్రబాబు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నిర్దేశిత విధానాలను అమలు చేయడానికి ఫాసిస్టు హత్యాకాండను కొనసాగిస్తే ఉద్యమాన్ని రక్షించుకోవడానికి ప్రతిఘటన చర్యలు చేపట్టి ఇన్‌ఫార్మర్లు, రాజకీయ నాయకులా, పోలీసు బలగాలపై దాడులు చేయడానికి తీవ్రమైన కృషి చేశాడు. కా. జగదీష్ 1997 జనవరిలో కరకగూడెం పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడంలో పాల్గొని శత్రువును నాశనం చేసి ఆయుధాలు తీసుకొచ్చాడు.

2001లో ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన టి.సి.ఓ.సిని విజయవంతం చేయడానికి తీవ్రంగా కృషి చేశాడు. ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడానికి డైరెక్షనల్ మైన్ పథకం రూపొందించడంలో చురుకుగా పాల్గొని దాన్ని అమలు చేయడానికి తీవ్రమైన కృషి చేశాడు. 2001లోనే యాక్షన్ టీంను ఏర్పాటు చేసి శత్రువుపై దాడులు చేయడానికి పథక రచన చేశాడు. 2003లో వెంకటాపూర్ ప్రాంతంలో టి.డి.పి నాయకుడైన సూరిబాబును చంపి పాలకవర్గాల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు.

కామ్రేడ్ జగదీష్ చిన్ననాటి నుండే శారీరకంగా బలహీనంగా, బక్కపలచగా వుండేవాడు. కానీ అతను తన శారీరక సమస్యను ఏనాడూ తన సైనిక జీవితానికీ, విప్లవ జీవితానికి అడ్డంకిగా భావించలేదు. తన శరీరాన్ని విప్లవ జీవితానికి అనుగుణంగా మలుచుకున్నాడు. అల్సర్, అమీబియాసిస్ సమస్యతో ఎల్లప్పుడూ సతమతమయ్యేవాడు. 2002 నుండి తన అనారోగ్య సమస్య తీవ్రంగా ముందుకు వచ్చింది. 2003లో టైఫాయిడ్ జ్వరం వచ్చి మృత్యువుతో పోరాడాడు. 2004లో పచ్చ కామెర్లు వచ్చి అది తీవ్రంగా మారి 'హెపటైటిస్ బి'గా మారిపోయి తన ప్రాణాలకే ముప్పు వచ్చింది.

'హెపటైటిస్ బి' వచ్చిందని తెలియగానే తన ప్రాణానికి ముప్పు ముంచుకొచ్చిందని అతను గుర్తించాడు. తనకు పట్టుకున్న ప్రాణాంతక వ్యాధితో పోరాడడానికే పూనుకున్నాడు. డాక్టర్లు 'నీవు

విశ్రాంతి తీసుకోవాలి లేకుంటే నీ జీవిత కాలం తగ్గిపోయి త్వరలోనే చనిపోతావు' అని చెప్పారు. అయినా తన అనారోగ్యాన్ని ఎన్నడూ లెక్కచేయలేదు. ఈ వ్యాధితో బాధపడుతూనే 2005లో చేపట్టిన రాజకీయ తరగతుల్లో క్యాడర్‌కు రాజకీయ తీర్మానాన్ని బోధించాడు. 2004 మిలిటరీ క్యాంపులో మన రాజకీయ పంథాకు అనుగుణంగా మిలిటరీ పంథా బోధించాడు. తన శరీరానికి కొద్దిపాటి శ్రమ తగిలినా తన జీవితానికే ప్రమాదమని డాక్టర్లూ, నాయకత్వం, క్యాడర్ చెప్పినప్పటికీ 'శక్తిమేరకు కొంతనైనా కృషి చేస్తాను' అనేవాడు. 2005లో కుక్కునూరు పోలీస్ స్టేషన్‌పై దాడికి అనారోగ్యంతోనే నాయకత్వం వహించాడు. తిరిగి చేపట్టిన టి.సి.ఒ.సిని విజయవంతం చేయడానికి కృషి చేశాడు. తనకు సంక్రమించిన ప్రాణాంతకమైన వ్యాధితో పోరాడాడే తప్ప దానితో రాజీ పడలేదు. 2006 ఏప్రిల్ కల్లా తన ఆరోగ్యం చాలా తీవ్రంగా క్షీణించింది. జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడానికి ఇబ్బందిగా మారినా విశ్రాంతి తీసుకుంటూ సమావేశాన్ని పూర్తి చేశాడు.

ఇక ఆ తర్వాత ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో చికిత్స కోసం వెళ్లి శత్రువు వలలో చిక్కాడు. తీవ్ర అనారోగ్యంతో మృత్యువుకు చేరువలోనున్న కామ్రేడ్ జగదీష్‌ను హత్య చేసి రాజ్యం తన పరమ క్రూరత్వాన్ని చాటుకుంది.

కామ్రేడ్ జగదీష్ అమరత్వం ఖమ్మం జిల్లా ఉద్యమానికే కాక ఉత్తర తెలంగాణ ఉద్యమానికంతటికీ తీవ్రమైన నష్టం. మృత్యువు కబలిస్తోందని తెల్సీ గుండె నిబ్బరంతో ఎదుర్కొన్న, ఊపిరున్నంత వరకూ ప్రజల కోసం పని చేయాలని కోరుకున్న అతని దృఢ చిత్తం, విప్లవ సంకల్పం పార్టీ శ్రేణులందరికీ ఆదర్శంగా నిలుస్తాయి. కా. జగదీష్ నెలకొల్పిన ఆదర్శాలను మరింత ముందుకు తీసుకుపోవడమే అతనికి మనం ఇవ్వగలిగిన నివాళి.

## కామ్రేడ్ ఐలమ్మ (స్వరూప)

కామ్రేడ్ స్వరూప (అయిలమ్మ) వరంగల్ జిల్లా, భూపాలపల్లి మండలం, నాగారం గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగింది. ఆమెకు ఒక అక్క. చిన్నతనంలోనే కా. స్వరూప తల్లి చనిపోయింది. తండ్రి గొర్రెలను కాసేవాడు. పేదరికం వల్ల అక్కాచెల్లెలిద్దరూ కూలీ నాలీ చేసేవాళ్లు. కా. స్వరూపకు చిన్న వయసులోనే తండ్రి పెళ్లి చేశాడు. అయితే ఆమెను పెళ్లి చేసుకున్న వాడు ఒక తాగుబోతు. పెళ్లయిన కొద్ది కాలానికి ఆ తాగుబోతు వేధించడం మొదలుపెట్టాడు. దాంతో పుట్టింటికి వచ్చి సంఘంలో పని చేయడం మొదలుపెట్టింది. కానీ భర్త దగ్గరికి పోవాలని ఆమె తండ్రి నుంచి వత్తిడి పెరిగింది. ఇక లాభం లేదనుకొని దళంలో చేరిపోవాలని నిర్ణయించుకొని 1994లో దళంలో చేరింది.

కరీంనగర్ జిల్లా, మహదేవ్‌పూర్ ప్రాంతంలో ఆమె దళ జీవితం ప్రారంభమైంది. దళంలో చేరిన ఆరు నెలల్లోనే చదువు నేర్చుకుని పుస్తకాలు చదవడం మొదలుపెట్టింది. సమాజాన్ని అధ్యయనం చేయడంలో ఆసక్తిని చూపేది. ఈ క్రమంలో పార్టీ అవసరాలరీత్యా మణుగూరు ప్రాంతానికి వెళ్లింది. ప్రజల కోసం ఎక్కడైనా పని చేయాలనే చైతన్యాన్ని ప్రదర్శించింది. 1995 నుండి 2006 వరకు కిన్నెర, మణుగూరు ప్రాంతాలలో పని చేసింది. ఈ క్రమంలో అనారోగ్య సమస్యతో బాధపడుతూ పెద్ద ఆపరేషన్ అయినా కూడా దళ జీవితాన్ని కొనసాగించింది. ఎల్.జి.ఎస్ కమిటీ సభ్యురాలిగా తన బాధ్యతలను నిర్వహించింది. 2001లో పార్టీ మహిళా ఆర్గనైజేషన్ కోసం ఏటూరునాగారం ప్రాంతంలో మహిళా దళాన్ని వేస్తే ఆ దళ డిప్యూటి కమాండర్‌గా పని చేసింది. ఆ తర్వాత ఉద్యమ అవసరాల రీత్యా 2002లో ఏటూరునాగారం నుండి వెంకటాపూర్‌కు బదిలీ అయి వాజేడు ఎల్.జి.ఎస్ డిప్యూటీ కమాండర్‌గా తన బాధ్యతలను నిర్వహించింది. ఈ ప్రాంతం గుట్టల ప్రాంతం అయినా, భాష వేరైనా తన అనారోగ్య సమస్యను అధిగమిస్తూ గుట్టల ప్రాంతం తిరుగుతూ భాష నేర్చుకుంటూ చాలా కఠోరమైన జీవితాన్ని కూడా లెక్కచేయకుండా తన బాధ్యతలను నిర్వర్తించింది. 2004లో చర్ల దళ కమాండర్ బాధ్యతలను చేపట్టింది.

ఇలా పని చేస్తున్న క్రమంలో ఆరోగ్యం మరింత క్షీణించిపోయిన స్థితిలో తన ఆరోగ్యం పార్టీ కార్యకలాపాలకు ఆటంకం కావద్దు అనే ఉద్దేశంతో ఆర్గనైజేషన్‌లో పని చేయడం ఇబ్బంది అని పార్టీకి చెప్పి ఇతర బాధ్యతలను ఇవ్వమని అడిగింది. ఆమె సమంజసమైన కోరికను పరిగణనలోకి తీసుకున్న పార్టీ ఆమెను దళ కమాండర్ బాధ్యతల నుంచి విముక్తి చేసింది. ఈలోగా ఆరోగ్యం బాగా దెబ్బతిని చికిత్స కోసం వెళ్లి శత్రువు చేతికి చిక్కి హత్యకు గురైంది. తీవ్ర అనారోగ్యంతో సహితం విప్లవానికి కట్టుబడిన ఆమె దృఢ దీక్ష మనందరికీ ఆదర్శం.

★

*ఈ ప్రాణ బీజాలు అత్యుత్తమమైనవి. అమూల్యమైనవి. ఇవి తిరిగి ఏనాడో మొలకలెత్తి పుష్పించి జీవనోద్వేగంతో ప్రకాశిస్తాయి.*

*– జూలియస్ ఫ్యూజిక్ 'రక్తాక్షరాలు' నుండి*

# మరిమల్ల అమరులకు జోహార్లు

2006 జూన్ 18వ తేదీ ఉదయం 11 గంటలకు ఎ.పి గ్రేహౌండ్స్ బలగాలు చుట్టుముట్టి ముప్పేట కొనసాగించిన కాల్పుల్లో కా. మల్లేష్ (కొమురన్న), కా. కురుసం రవి వీరమరణం పొందినారు.

ఒక అత్యవసర పని నిమిత్తమై సైకిల్ మోటారుపై ప్రొటక్షన్ దళ కమాండర్ కా. మల్లేష్, దళ సభ్యుడు కా. రవిలు సివిల్ దుస్తుల్లో దండకారణ్యంలోని దంతెవాడ జిల్లా మద్దేడు ఏరియాలోని మరిమల్ల గ్రామానికి చేరుతుండగా అప్పటికీ గ్రామంలో, గ్రామం బయట వున్న ఎ.పి గ్రేహౌండ్స్ బలగాలు సైకిల్ మోటార్‌ను చూస్తూనే దాన్ని ఆపడానికి ప్రయత్నించారు. వాహనం ఆగకపోవడంతో పోలీసులు విచ్చల విడిగా కాల్పులు జరిపినారు. వాహనాన్ని వదిలేసి కొంత దూరం ముందుకు పోయి కామ్రేడ్ మల్లేష్ తన సంచిలో వున్న ఎ.కెను తీసి కాల్చే యత్నం చేస్తున్న క్రమంలోనే వెనక నుండి పక్కల నుండి చుట్టుముట్టిన ఫాసిస్టు పోలీసు మూకలు గుండ్ల వర్షం కురిపించడంతో కామ్రేడ్స్ మల్లేష్, రవి అమరులయ్యారు.

## కామ్రేడ్ కొమురన్న (మల్లేష్)



కామ్రేడ్ మల్లేష్‌ది కరీంనగర్ జిల్లా మంథని మండలంలోని రచ్చపెల్లి గ్రామం. 1990లో ఉవ్వెత్తున ఎగిసిన గొప్ప భూస్వామ్య వ్యతిరేక ప్రజా ఉద్యమంలో ముందుకు వచ్చిన ఆణిముత్యం కా. మల్లేష్. సమాజంలో జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా విప్లవ రైతు కూలీ సంఘంలో చేరి తన విప్లవాచరణను ప్రారంభించి 1993లో గెరిల్లా దళంలోకి రిక్రూట్ అయినాడు.

దళంలోకి రిక్రూటైనప్పటి నుండీ అమరుడయ్యే వరకూ పార్టీ ఏ ప్రాంతానికి పోవాలని కోరినా, ఏ రంగంలో పని చేయాలన్నా ఎలాంటి తటపటాయింపులు లేకుండా మనస్ఫూర్తిగా తన విప్లవ కృషిని బోల్షివిక్ స్పిరిట్‌తో కొనసాగించాడు. దళంలోకి రిక్రూట్ అయిన వెంటనే ఎన్.టి.ఎఫ్.డిలోని మణుగూర్ ప్రాంతానికి గానీ, 1999లో ఏర్పర్చిన కరీంనగర్ జిల్లా ప్లటూన్‌కు గానీ, 2001లో ప్రెస్, తదితర అవసరాల నిమిత్తం ఏర్పర్చిన 15వ ప్లాటూన్‌లోకిగానీ, 2004లో ఏర్పర్చిన ప్రొటక్షన్ ఎస్.జి.ఎస్‌లోకి గానీ వెళ్లడానికి ఎటువంటి శషభిషనూ చూపలేదు. తనకు ఇచ్చిన బాధ్యతలను, పనులను సక్రమంగా కొనసాగించడంలో ప్రజల, విశ్వాసాన్ని పొందినాడు.

నాయకత్వం అప్పగించిన పనులను ఎలాంటి కష్టాల్లోనైనా తీవ్రమైన శత్రు కూంబింగ్‌ల మధ్యనైనా ధైర్యంగా చొరవతో కొనసాగించడంలో దిట్ట. కా. మల్లేష్ మణుగూరు, మహదేవ్‌పూర్, కర్రె గుట్టల్లో వివిధ సందర్భాలలో జిల్లా, ఎస్.జడ్.సి నిర్వహించిన క్యాంపులు, మిలిటరీ ట్రైనింగ్‌లు, సమావేశాలు, ఆయుధాల రిపేరింగ్, తయారీ క్యాంపులకు సామాన్లు తెప్పించడంలో, ఎస్.జడ్.సి అప్పగించిన ముఖ్యమైన డంపులను నిర్వహించడంలో కీలకమైన పాత్రను నిర్వహించాడు. శత్రు దాడుల మధ్యనే కరీంనగర్, ఆదిలాబాద్‌లకు, ఎన్.టి, డి.కెలకు సెంటర్ నుండి జిల్లాలకు మధ్య వివిధ అపాయింట్‌మెంట్‌లను నిర్వహించాడు. నాయకత్వ కామ్రేడ్స్‌ను సురక్షిత మార్గం గుండా తీసుకపోవడంలో చాలా విశ్వసనీయమైన పాత్రను నిర్వహించినాడు. ఈ క్రమంలో రాష్ట్ర నాయకత్వపు బలమైన విశ్వాసాన్ని పొంది జిల్లా కమిటీ స్థాయిలోకి ఎదిగాడు.

పోలీసులపై చేసాన దాడుల్లో కమాండర్ అప్పజెప్పిన పనిని కామ్రేడ్ మల్లేష్ చొరవగా సృజనాత్మకంగా చేసేవాడు. 1996 చివరిలో మణుగూరు ప్రాంతంలోని కరకగూడెం సి.ఆర్.పి.ఎఫ్ పోలీసు క్యాంపుపై దాడి చేసి పోలీసులను చంపి పెద్ద మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకోవడానికి పదే పదే రెక్కీ నిర్వహించి సరైన ప్లానింగ్‌కు దోహదపడటంలో అతనిదే ముఖ్యమైన పాత్ర. సిర్పూర్(యు), బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌పై, ఆసరవెల్లి పోలీస్ స్టేషన్‌పై దాడుల్లో, సాహసోపేతంగా ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంలో ముఖ్యపాత్రను నిర్వహించాడు. ఇంకా అనేక దాడుల్లో పాల్గొన్నాడు. దళ సభ్యుడిగా వచ్చినప్పటి నుండి వివిధ ఎన్‌కౌంటర్లలో ధైర్యంగా పోరాడుతూ, వివిధ ఆంబుష్‌ల్లో చొరవగా కదిలేవాడు. అయిలాపూర్ వద్ద గెరిల్లాల క్యాంపును శత్రువు చుట్టి ముట్టి దాడి చేసిన సందర్భంలో శత్రువును ప్రతిఘటిస్తూ అందరూ రిట్రీటైన తర్వాత మకాంలో చేరిన శత్రువుపై దాడి చేయడానికి మల్లేష్ ఒక టీంతో వెళ్ళి పోలీసులపై దాడి చేశాడు. అమరుడు కావడానికి ముందు వివిధ ముఖ్యమైన పనులను నిర్వహిస్తూనే ఎన్.టి, డి.కె సరిహద్దు ప్రతిఘటన క్యాంపెయిన్‌లో కొన్ని ఆంబుష్‌లకు నాయకత్వం వహించాడు.

కష్టపడటంలో, చొరవగా పని చేయడంలో, ప్రజలా, క్యాడర్లతో, నాయకత్వంతో చనువుగా కలిసిపోవడంలో, ఓపిగ్గా సభ్యుల సమస్యలను పరిష్కరించడంలో శత్రువుతో ధైర్యంగా

పోరాడటంలో, సమయస్ఫూర్తితో వ్యవహరించడంలో కా. మల్లేష్ విప్లవకారులందరికీ ఆదర్శనీయుడు.

సాదాసీదాగా జీవిస్తూ అలసటను, జ్వరాన్ని, నిద్రను లెక్క చేయకుండా శత్రు దాడుల మధ్య చొరవగా, పట్టుదలతో ఎంతటి ప్రయాణాలైనా చేస్తూ పనులను నిర్వర్తించిన మల్లేష్ అమరత్వం ఎన్.టి ఎస్.జడ్.సికి ఇప్పట్లో పూడ్చుకోలేని నష్టమే. శత్రువుపై మరింత వర్గకసితో లంఘించడానికి, కామ్రేడ్ మల్లేష్ ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడానికి మల్లేష్ కొనసాగించిన ఆదర్శనీయమైన పాత్రను విప్లకారులు పుణికిపుచ్చుకొని ఆచరించాలి. అదే కామ్రేడ్ మల్లేష్‌కు అర్పించే నిజమైన నివాళి.

## కామ్రేడ్ రవి



కామ్రేడ్ రవి దండకారణ్యంలోని దంతెవాడ జిల్లా, భూపాలపట్నం బ్లాక్, అన్నారం గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. అతని తల్లి సమ్మక్క, తండ్రి రామారావు. ఇంట్లో పెద్ద కొడుకైన అతనికి ముగ్గురు తమ్ముల్లు, ఇద్దరు చెల్లెల్లు వున్నారు. అతను తన స్వగ్రామమైన అన్నారంలోనే 5వ తరగతి వరకు చదువుకున్నాడు. పేద కుటుంబం కావడం వలన పై చదువులు చదవలేకపోయాడు. తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా పని చేసేవాడు. చిన్నప్పటి నుండి అతను దళం దగ్గరికి వచ్చిపోయేవాడు. దళం చెప్పిన ఏ పనినైనా చేసేవాడు. అతని క్రమశిక్షణను చూసి 2005 ఆగస్టు చివరలో పార్టీ అతన్ని దళంలోకి రిక్రూట్ చేసుకుంది. దళంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే పార్టీ పనుల మీద కా. మల్లేష్‌తో కలిసి వెళుతున్న క్రమంలో మరిమల్ల దగ్గర పోలీసులు చుట్టుముట్టి జరిపిన కాల్పుల్లో కామ్రేడ్ రవి వీరమరణం పొందాడు.

## ఆముదాలపల్లి అమరవీరులకు జోహార్లు

విప్లవకారులను హత్య చేయడానికి రాజ్యం ఎప్పుడూ రకరకాల కుట్రలు పన్నుతూనే వుంటుంది. అందులో భాగంగా వరంగల్ జిల్లా ఎస్.పి సౌమ్యామిశ్రా ఒక కొత్త పన్నాగాన్ని పన్నింది. ఆముదాల పల్లి అనే గ్రామానికి చిట్యాల దళం వస్తుందనీ, ఆ దళ సభ్యుడైన ఓదన్నకు ఆముదాలపల్లి గ్రామస్తుడైన శేఖర్ అనే వాడితో పరిచయాలున్నాయని తెల్సుకుంది. ఆ పరిచయాన్నే తన మృత్యుహేలకు ఉపయోగించుకోవాలనుకొని శేఖర్‌ను ద్రోహిగా మార్చింది. ద్రోహిగా మారిన శేఖర్ తన ఇంట్లో మైన్ ఏర్పాటు చేసాడు. 2006 సెప్టెంబర్ 19న నలుగురితో కూడిన దళం ఊరికి వచ్చినప్పుడు అన్నం పెడతానని చెప్పి తన ఇంటికి తీసుకెళ్ళాడు. దళమంతా ఇంట్లో ఉన్నప్పుడు ఈ ద్రోహి మైన్ పేల్చాడు. ఈ పేలుడులో దళ కమాండర్ కామ్రేడ్ రమాకాంత్‌తో సహా దళ సభ్యులు కామ్రేడ్స్ క్రాంతి, ఓదన్న, సంజీవులు అమరులయ్యారు. వీరందరి శరీరాలు తునాతునకలయ్యాయి. ఈ కామ్రేడ్సందరికీ అరుణారుణ జోహార్లు అర్పిద్దాం.

## కామ్రేడ్ రాయకొమురు (రమాకాంత్)



కామ్రేడ్ రమాకాంత్ వరంగల్ జిల్లా పోశంపల్లి గ్రామంలోని ఒక పేద కుటుంబంలో 1980లో పుట్టాడు. అతనికి నల్గురు అక్కలు. ఏడవ తరగతి వరకూ చదివించిన తల్లిదండ్రులు పేదరికం కారణంగా ఆ తర్వాత చదువు మాన్పించి అతన్ని జీతానికి కుదుర్చారు. చిన్నప్పుడే కాయకష్టపు జీవితంలోకి అడుగుపెట్టిన కామ్రేడ్ రమాకాంత్‌కు ప్రజల కష్టాలు తీరే మార్గం ఒకటుందని అర్థం కాసాగింది. తమ గ్రామం నుంచి ఆ మార్గంలో పయణించి అమరులైన కామ్రేడ్స్ ఇల్ల రమేష్, ధర్మన్నల త్యాగాలు అతనిలో ఆలోచనలు రేకెత్తించినయి. ఇంతలో అతనికి పార్టీ ప్రత్యక్షంగానే పరిచయం అయింది. ఇక ఆ మార్గంలో నడవడానికి ఏ మాత్రం సంశయించలేదు. సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనడం మొదలుపెట్టాడు. అదే సమయంలో దళంపై పోలీసులతో దాడి చేయించిన తమ పక్క గ్రామమైన గూడప్పల్లే భూస్వాములపై కత్తులు, గొడ్డల్లు, బరిసెలతో మిలీషియా సభ్యులు చేసిన దాడిలో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ దాడికి పలువురిని కదిలించాడు. దీనితో అతనిపై నిర్బంధం పెరిగింది. పోలీసులు రెండుసార్లు పట్టుకొని చిత్రహింసలు పెట్టినా రహస్యాలు చెప్పలేదు. ఆ తర్వాత తల్లిదండ్రులకు, తన జీవిత సహచరికి అర్థం చేయించి 2001లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. కొద్ది కాలంలోనే ప్లటూన్‌కు మారాడు. మిలిటెంట్ స్వభావం కల్గిన కా. రమాకాంత్ ప్లటూన్ నిర్వహించిన రెయిడ్లల్లో, ఆంబూష్‌లల్లో చురుగ్గా పాల్గొన్నాడు. అదే సమయంలో పోలీసులు ఏర్పాటు చేసిన

కొడిశెలకుంట, పొట్లాపురం ఆంబుష్‌లలో చిక్కుకొని సహితం చురుగ్గా తప్పుకున్నాడు. ఒంటిగుడిసె, కొడిశెలకుంట, అన్‌సాన్‌పల్లి, మైలారం, అందుగులమేది వద్ద జరిగిన పోలీసు కాల్పుల్లో శత్రువును ధైర్యంగా ప్రతిఘటించాడు.

ఆ తర్వాత మిలిటరీ రంగం నుంచి ఆర్గనైజేషన్ బాధ్యతలు స్వీకరించి చిట్యాల దళంలో పని చేశాడు.ఈ దళంలో పని చేస్తుండగానే ఏరియా కమిటీ సభ్యుడయ్యాడు. 2004 చర్చల సమయంలో పరకాల దళ కమాండర్ బాధ్యతలను స్వీకరించి కొత్త ప్రాంతం అయినప్పటికీ ఆ వెసులుబాటు సమయంలో ప్రజలను కదిలించే పలు కార్యక్రమాలను చురుగ్గా చేపట్టాడు. అదే సమయంలో తన సహచరి కా. నిర్మలకు విప్లవ రాజకీయాలు బోధించి ఉద్యమంలోకి తీసుకువచ్చాడు. ఆ తర్వాత చిట్యాల దళ కమాండర్ అయ్యాడు.

మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నప్పటికీ నష్టాల్లో ఉన్న ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలనే పట్టుదలతో నిత్య నిర్బంధంలోనే మైదాన ప్రాంతంలో ఉద్యమానికి ఊపిరిలూదాలని తపించాడు.

తన అమరత్వం మైదాన ప్రాంత విప్లవోద్యమానికి తీవ్ర నష్టం.

## కామ్రేడ్ సదయ్య (క్రాంతి)

కామ్రేడ్ క్రాంతి వరంగల్ జిల్లా చిట్యాల మండలం రామకృష్ణాపురం గ్రామంలో పుట్టాడు. వాళ్లది విప్లవ కుటుంబం. తన అన్న సంఘంలో పని చేసేవాడు. ఆవిధంగా కా. క్రాంతిలో కూడా విప్లవభావాలు మొలకెత్తినవి. చదువుకుంటున్న క్రమంలోనే రాడికల్ విద్యార్థి సంఘంలో చురుగ్గా కార్యక్రమాలు నిర్వహించాడు. గ్రామంలో సెల్ సభ్యునిగా ఎంపికయ్యాడు. రాజకీయాలు రంగరించుకున్న క్రాంతి చిన్న వయసులోనే గ్రామ రచ్చబండ వద్ద రష్యా, చైనా విప్లవాల అనుభవాల నుండి మొదలుకొని గ్రామ విశ్లేషణ వరకు చర్చించి తనతో వున్న విద్యార్థులకు జిజ్ఞాసను కల్పించేవాడు. రామకృష్ణ పురిలో ప్రైవేట్ టీచర్‌గా పని చేస్తున్న సమయంలో పూర్తి కాలం రావాలని పార్టీ పిలుపునివ్వడంతో ఎట్లాంటి సంకోచాలు లేకుండా ఉత్సాహంతో విప్లవోద్యమంలోకి అడుగుపెట్టాడు. కా. క్రాంతి మొదట పరకాల దళంలో పని చేశాడు. అక్కడ పని చేస్తున్న క్రమంలో శత్రువు సరెండర్ కావాలని కౌన్సిలింగ్‌లు నిర్వహించడంతో క్రాంతి వాళ్ల అన్న క్రాంతి ఇంటికి రావడం కోసం తీవ్రమైన ప్రయత్నాలు చేశాడు. అది తెలిసిన కామ్రేడ్ క్రాంతి, కుటుంబం మొత్తం విప్లవానికి అంకితం కావాలని అదే తన చివరి కోరికని తమ కుటుంబానికి ఉత్తరం రాశాడు. శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ శక్తి సమర్థతలు పెంచుకోవడానికి నిరంతరం ఎక్సర్‌సైజ్ చేసేవాడు. బరువులు మోయడంలో, సమిష్టి పనులు చేయడంలో అందరికీ ఆదర్శంగా ఉండేవాడు. క్రాంతికి కవితలు రాయడంలో మంచి ప్రావీణ్యత ఉండేది. అమరులపై, మహిళా సమస్యలకై కొన్ని కవితలు రాశాడు. ఆ తర్వాత చిట్యాల ఏరియాకు వెళ్లి అక్కడే అమరుడయ్యాడు. కా. క్రాంతి అమరుడుకావడం చిట్యాల ఉద్యమానికి నష్టం.

## కామ్రేడ్ సంజీవ్

చిట్యాల మండలం గరిమిల్లపల్లె గ్రామంలో పేద దళిత కుటుంబంలో కామ్రేడ్ సంజీవ్ జన్మించిండు. చాలా రోజుల నుండి విప్లవోద్యమంతో పరిచయం ఉన్నప్పటికీ రెగ్యులర్‌గా దళం కలువక పోవడంతో ఇంటి దగ్గర వ్యవసాయ పనులు చేసుకుంటూ దళం అప్పగించిన పనులు చేసేవాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకోలేక పోయినా చురుకుగా ఉండేవాడు. అమరత్వం కంటే అయిదారు రోజుల ముందే విప్లవంలోకి వచ్చాడు. నిర్బంధ కాలంలో పట్టుదలగా దళంలో చేరడం విప్లవం పట్ల అతని ఆకాంక్షను తెలియజేస్తుంది.

## కామ్రేడ్ మల్కాం నర్సింగరావు (బాటన్న)

కామ్రేడ్ బాటన్న ఖమ్మం జిల్లా దామెరవాయి గ్రామంలో కడు నిరుపేద కుటుంబంలో జన్మించాడు. ఆరుగురి సంతానంలో నర్సింగరావు పెద్దవాడు. ఇంటికి పెద్దవాడు కావడంతో కుటుంబ బరువు బాధ్యతలు మీదపడ్డాయి. కొద్ది గొప్ప భూమి వున్నా ఆరుగాలం కష్టించినా పూటగడవడమే కష్టంగా వున్న ఈ సమాజంలో పెద్ద కుటుంబాన్ని పోషించలేక అప్పు కింద భూమి పెట్టి, జీతానికి వుండి కుటుంబాన్ని పోషించేవాడు.

1998లో కా. బాటన్నకు పార్టీతో పరిచయం ఏర్పడింది. దళం గ్రామానికి వెళ్లినపుడు పార్టీకి సహకరిస్తుండేవాడు. దళంలో చేరాలనే ఆలోచన అతనిలో కలుగుతున్న సమయంలోనే అతనికి దళంతో సంబంధాలు తెగిపోయినాయి. ఆ సమయంలో ప్రజా ప్రతిఘటన గ్రూప్ వాళ్లు గ్రామానికి రావడంతో అది కూడా విప్లవ పార్టీనే అనుకొని అందులో చేరాడు. అందులో పని చేస్తున్న క్రమంలో 2002లో అరెస్టయిండు. రెండేళ్లు జైల్లో వున్నాడు. ఆ తర్వాత విడుదలై తిరిగి అదే పార్టీలో పనిచేస్తున్న కాలంలో నాయకత్వపు అరాచక అవకాశవాద పద్ధతులను అర్థం చేసుకున్నాడు. అంతేకాదు ఆ పార్టీకి నూతన ప్రజాస్వామిక విప్లవ కార్యక్రమం కూడా లేదని తెలుసుకున్నాడు. దానితో 2006 సెప్టెంబర్‌లో మావోయిస్టు పార్టీలో చేరాడు. బాధ్యతాయుతమైన

పని విధానం కష్టపూరిత ధృఢ సంకల్పం పట్టుదల కల్గిన బాటన్న త్వరగానే మంచిపేరు తెచ్చుకున్నాడు.

2006 అక్టోబర్‌లో ముగ్గురితో కూడిన ఒక టీమ్ ఒక కాంటాక్ట్‌కు వెళ్ళినపుడు మధ్యలోనే కమాండర్ దిగజారి తుపాకి వదిలి పారిపోయాడు. అయినప్పటికీ గుండె నిబ్బరంతో కా. బాటన్న దళాన్ని కలువడం కోసం ప్రయత్నించాడు.

పిరికితనంతో పారిపోయిన కమాండర్ తనకు తెలిసిన సమాచారాన్ని దళం వున్న పరిధిని శత్రువుకు చెప్పడంతో శత్రు బలగాలు ఆ ప్రాంతాన్నంతా దిగ్బంధించాయి.

దానితో దళానికి, తమ నుంచి విడిపోయిన బాటన్న, సుధాకర్‌లను సకాలంలో కలవడం కుదరలేదు. ఇదే సమయంలో ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో సివిల్‌లో వెళ్ళిన సుధాకర్‌ను అరెస్టు చేయడంతో కా. బాటన్న ఒంటరైపోయాడు. ఇదే అదనుగా భావించిన పోలీసులు కుట్ర చేసి విషప్రయోగంతో కా. బాటన్నను చంపి జాండీస్‌తో చనిపోయాడని ప్రచారం చేశారు. అంతే కాకుండా పార్టీలో ఆదివాసీలను చేర్చుకొని అవసరమున్నంత వరకు వాడుకుంటున్నారని, అనారోగ్యానికి గురైనా వైద్యం చేయించరని నాయకులు మాత్రం విలాసవంతమైన జీవితం గడుపుతారని దుష్ప్రచారానికి దిగారు.

కామ్రేడ్ బాటన్న ప్రజా ప్రతిఘటన గ్రూప్‌లో వున్నప్పుడు శత్రుదాడికి గురయిన సందర్భాల్లో వాటిని ధైర్యంగా ఎదుర్కొన్నాడు. శత్రు నిర్బంధానికి నాయకత్వం దిగజారి పారుబోతుతనంతో, తుపాకులు వదిలి వెళ్ళిపోతే గుండె చెదరకుండా బాధ్యతాయుతంగా తుపాకులు పట్టుకెళ్ళి పార్టీకి అప్పజెప్పాడు. పట్టుదల, ధృఢ సంకల్పం చెక్కు చెదరని గుండె ధైర్యం బాధ్యతాయుతమైన పని విధానం కపటం లేని కలుపుగోలుతనం కా. బాటన్న నుండి నేర్చుకుందాం. కా. బాటన్న కలలు కన్న ఆశయాలను తుదివరకు కొనసాగిద్దాం.

## కామ్రేడ్ కవిత (సులోచన)

కామ్రేడ్ సులోచన వరంగల్ జిల్లా చిట్యాల మండలం గోపాలపూర్ గ్రామంలో పుట్టింది. చిన్న తనంలోనే తల్లి చనిపోవడంతో సవితి తల్లి చేతిలో నానా బాధలు పడింది. 10 సంవత్సరాల వయసులో తండ్రి కూడా చనిపోవడంతో కష్టాలు మరింత పెరిగాయి. తిట్టడం, కొట్టడమే కాకుండా సవితి తల్లి చంపడానికి అన్నంలో విషం కూడా పెట్టింది. అది గమనించిన సులోచన ఏడుస్తూ తనపట్ల ఎల్లప్పుడూ సానుభూతిని ప్రదర్శించే పొరుగింటతనికి చెప్పుకుంది. ఆ తర్వాత అతని సహకారంతో 2001లో చిట్యాల దళంలో చేరింది. కొద్ది రోజులకేపార్టీ అవసరాలరీత్యా నర్సంపేట దళానికి బదిలీ అయింది. చిన్న వయసులో ఉన్నప్పటికీ అన్ని పనుల్లో చురుగ్గా ఉండేది. మూడు నెలల్లోనే చదువు నేర్చుకుంది. ఆమె చరుకుదనాన్ని చూసిన పార్టీ ఆమెను 3వ ప్లాటూన్‌కు బదిలీ చేసింది. కష్టతరమైన పనులను కూడా పట్టుదలగా చేస్తూ మిలిటరీ రంగంలో నిలదొక్కుకుంది.

ప్లటూన్ సభ్యురాలిగా ఉన్నప్పుడు, కరీంనగర్ జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపెల్లి వద్ద శత్రువుపై చేసిన దాడిలో తన పక్కనే ఉన్న మమత అనే కామ్రేడ్‌కు తూటా తగిలి చనిపోతే ఏమాత్రం జంకకుండా తన వద్ద ఉన్న 12బోర్ తుపాకీతోని 12 తూటాలు కాల్చి తోటి కామ్రేడ్స్‌తోటి సురక్షితంగా రిట్రీట్ అయింది. 2003లో ప్లటూన్ నర్సంపేట ఏరియాలో ఉన్నప్పుడు పక్కా సమాచారంతో శత్రువు ప్రయాణంలో ఉన్న ప్లటూన్‌పై ఫైరింగ్ చేస్తే భయపడకుండా రిట్రీటైంది. ఆ సందర్భంలో మాధవి అనే కామ్రేడ్‌కు కండ్లు కనిపించకపోతే ఆమెను చేతపట్టుకొని తిండి లేకుండా చెప్పులు లేకుండా రాత్రంతా ప్రయాణం చేసింది.

మూడు సంవత్సరాలు ప్లాటూన్‌లో పని చేసిన తర్వాత 2004లో పార్టీ ప్లాటూన్‌ను రద్దు చేసి కా. సులోచనను కరీంనగర్ ఎస్.జి.ఎస్‌లోకి మార్చింది. 2004 చర్చల కాలంలో ఖమ్మం జిల్లా వెంకటాపూర్ ఎస్.జి.ఎస్‌కు బదిలీ అయింది. అక్కడ గోండి నేర్చుకొని ప్రజల్లో త్వరగా కలసిపోయింది. అక్కడి నుంచి 2005లో ఖమ్మం జిల్లా శబరి ఏరియాకు బదిలీ అయింది. ఆ తర్వాత అదే జిల్లాలో కొత్తగా కుక్కునూర్ దళం వేస్తే పార్టీ ఆదేశాన్నందుకొని ఆ దళంలో సభ్యురాలైంది. అట్లా ఉద్యమావసరాలను గుర్తించి పార్టీ ఆదేశానుసారం ఎక్కడ పని చేయమంటే అక్కడ పని చేస్తూ చైతన్యాన్ని ప్రదర్శించింది. 2006లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పార్టీ ఆమెకు పదోన్నతినిచ్చి వరంగల్ జిల్లా ఏటూరునాగారంకు బదిలీ చేసింది. ఇక్కడ నిత్య ఎన్‌కౌంటర్ల నడుమనే ధృఢంగా నిలబడింది.

కా. సులోచన సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనేది.

2006 అక్టోబర్ 30న దళం మీద జరిగిన పోలీసు దాడిలో కా. సులోచన అమరురాలయింది. చిన్న వయసులోనే తన జీవితాన్ని విప్లవానికి అంకితం చేసి ప్రజల కోసం ప్రాణాలిచ్చిన కా. సులోచన విప్లవ జీవితం ఆదర్శప్రాయం.

★

# సి.పి.ఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ షీలా, చింతన్‌లను బేషరతుగా, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయండి

కామ్రేడ్ షీలా 2006 అక్టోబర్ 7న ఒరిస్సాలో సుందర్‌గఢ్ జిల్లాలో అరెస్టుకాగా, కామ్రేడ్ చింతన్ ఆతర్వాత పది రోజులకు అక్టోబర్ 18న బీహార్‌లోని చంపారన్ జిల్లాలో అరెస్టయ్యాడు. కామ్రేడ్ చింతన్ అరెస్ట్ వివరాలు ఇంకా తెలియాల్సి వుంది.

సి.పి.ఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యురాలు కామ్రేడ్ షీలా (శోభా) అలియాస్ బుద్ని ముండాను 2006 అక్టోబర్ 7వ తేదీన రాంజోది గ్రామం దగ్గర బస్టాండ్‌లో అరెస్టు చేశారు. పోలీసులు ఆమెను చట్ట వ్యతిరేకంగా రెండు రోజులు నిర్బంధించి, లతికాటా పోలీస్ స్టేషన్ దగ్గరున్న సి.ఆర్.పి.ఎఫ్ క్యాంపులో శారీరకంగా, మానసికంగా చిత్రహింసలు పెట్టారు. కామ్రేడ్స్ సంజయ్ అలియాస్ బిజయ్‌తుడూ, రాజన్ రాహుల్ ముండా అనే మరో ఇద్దరు పి.ఎల్.జి.ఎ సభ్యులు కూడా కా. షీలాతో పాటు అరెస్టయ్యారు. ఈ ముగ్గురు కామ్రేడ్స్ ఒరిస్సా, బీహార్ పోలీసుల ఉమ్మడి ఆపరేషన్‌లో అరెస్టయ్యారు. ఆ సమయంలో ఆమె ఒరిస్సా-ఝార్ఖండ్ సరిహద్దు ప్రాంత పీడిత మహిళల్ని చైతన్య పరిచే కార్యక్రమం ముగించుకుని తిరిగి వస్తున్నది.

ప్రభుత్వం మొదట ఆమె అరెస్ట్‌ను బయటికి పొక్కకుండా చేసింది గానీ, మానవహక్కుల సంఘాలూ, ప్రగతిశీల మేధావులా గట్టి ఒత్తిడి వల్ల, పోలీసులు తప్పని స్థితిలో కోర్టు ముందూ, మీడియా ముందుకూడా ప్రవేశపెట్టారు. అప్పుడు, ఆమె మహిళా విముక్తికీ, దేశంలోని పీడిత ప్రజల స్వేచ్ఛ కోసం తానెంచుకున్న లక్ష్యాన్ని దృఢంగా, బహిరంగంగా ప్రకటించింది.

కానీ, కోర్టుకు ప్రవేశపెట్టిన తర్వాత, అక్టోబర్ 10న ఆమెను మళ్ళీ పోలీసు రిమాండ్‌కు అప్పగించారు. అనారోగ్యంపాలై, వైద్య చికిత్స చేయాల్సిన పరిస్థితిలో వున్న ఆమెను, ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి తిప్పుతూ, పోలీసులూ, ప్రభుత్వాధికారులూ, ఇంటలిజెన్స్ అధికారులూ శారీరకంగా, మానసికంగా చిత్రహింసలు పెట్టారు. రిమాండ్ పొడిగించి, మరింత భయంకరంగా చిత్రహింసలు పెడతామని కూడా బెదిరించారు.

కానీ మరి షీలాదేవి ఎవరు? ఆమె నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ఝార్ఖండ్ - ఒరిస్సా - బీహార్ పీడిత ప్రజానీకాన్నీ, ప్రత్యేకించి మహిళల్ని మేల్కొలుపుతూ, గత రెండున్నర దశాబ్దాలుగా అలుపెరుగక పోరాడుతున్న దృఢమైన మావోయిస్టు పోరాట యోధురాలు. నారీముక్తి సంఘ్‌ను ఒక చిన్న రేఖగా నిర్మించి, దాన్ని ఝార్ఖండ్-ఒరిస్సా-బీహార్ ప్రాంతాలంతటికీ విస్తరింపజేసిన వ్యవస్థాపక అధ్యక్షురాలు. ఆవిధంగా, భారతదేశంలో విప్లవ మహిళా ఉద్యమాన్ని స్థాపించటంలో, ఆమె గమనించదగిన పాత్ర పోషించింది. ఆమె ఝార్ఖండ్ ఉద్యమంలో, "లాల్‌ఖండ్'' స్థాపన పిలుపుపై మార్గదర్శి పాత్రను కూడా నిర్వహించింది. అపారమైన ఖనిజ, అటవీ సంపదలున్న ఝార్ఖండ్ - ఒరిస్సా బెల్ట్‌లో సామ్రాజ్యవాదులా, వారి ఏజెంట్ల లూటీకి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమంలో కూడా ఆమె క్రియాశీలకమైన పాత్ర పోషిస్తోంది. ఈ పోరాటాలన్నింటి ద్వారా కా. షీలా ప్రజల హృదయాలను గెలుచుకొని, వారి స్నేహితురాలుగా, దృఢమైన పోరాట యోధురాలుగా, సమర్థవంతమైన కమ్యూనిస్టు నాయకురాలుగా గుర్తింపుపొందింది. ప్రత్యేకించి, మహిళలూ, యువతులకు ఒక స్నేహితురాలుగా, మార్గదర్శిగా, విప్లవ నమూనాగా వుండి వారితో పటిష్టమైన సంబంధాలేర్పరుచుకొని, వారిని విప్లవోద్యమంలోకి తీసుకొస్తున్నది.

సి.పి.ఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ అక్టోబర్ 11న విడుదల చేసిన ప్రకటనలో ఈవిధంగా చెప్పింది:

ఈ కామ్రేడ్స్‌ను వెంటనే విడుదల చేయాలనీ, రాజ్యాంగం హామీయిచ్చిన మౌలిక హక్కుల్ని ఉల్లంఘిస్తూ, వారిని సి.ఆర్.పి.ఎఫ్ క్యాంపులో చట్ట విరుద్ధంగా నిర్బంధించడంపై విచారణ జరిపించాలనీ సి.పి.ఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ డిమాండ్ చేస్తోంది.

కామ్రేడ్స్ శోభా, ఇతరులను చట్టవిరుద్ధంగా నిర్బంధించి, చిత్రహింసలు పెట్టటం భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులనేవి ఏ విధంగా కాగితాలకే పరిమితమయ్యాయనేదాన్ని చూపిస్తుంది. కా. శోభ మా పార్టీకి చెందిన చాలా సీనియర్ సభ్యురాలు. అనేక సంవత్సరాలుగా బీహార్, ఝార్ఖండ్‌లోని మహిళా ఉద్యమంలో ముందు పీఠిన నిలబడింది. శతాబ్దాలుగా పీడనా, అణచివేతలకు గురౌతున్న ఝార్ఖండ్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ ఆదివాసీ మహిళలకు ఆమె గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఆదివాసీ మహిళల్ని మేల్కొలిపి, వారిని ఐక్య మిలిటెంట్ పోరాటాల్లోకి దూకేందుకు ఉత్సాహపరుస్తున్న శోభాదీ క్రియాశీలక పాత్రవల్ల, ఝార్ఖండ్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్‌లలోని దోపిడీ వర్గాలు బలహీనపడి వారి పోలీసు,

# సల్వాజుడుం సభను భగ్నం చేసి మహేంద్రకర్మను తన్ని తరిమిన మద్దేడు ప్రజలు!

పశ్చిమ బస్తర్ డివిజన్ వ్యాప్తంగా సల్వాజుడుంను విస్తరించి విప్లవోద్యమాన్ని నిర్మూలించాలనే శత్రువు పథకాన్ని పట్నం బ్లాక్‌లోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పోరాడి పట్నం, మద్దేడు ఏరియాలకు విస్తరించకుండా అడ్డుకున్నారు. 2006 జూన్‌లో పట్నం బ్లాక్ ప్రజా ప్రతినిధులు సల్వాజుడుం పట్నం ఏరియాకు రాకుండా అడ్డుకోవడానికి కలెక్టర్‌కు మెమోరాండం ఇవ్వడానికి వెళ్లగా మార్గమధ్యంలో బీజాపూర్‌లో సల్వాజుడుం గూండాలు వీరిని పట్టుకొని తీవ్రంగా కొట్టి వదిలిపెట్టారు. తర్వాత అందరితో మాట్లాడి కలిసికట్టుగా సల్వాజుడుంను ఓడించాలని పిలుపునివ్వడం జరిగింది. అక్టోబర్‌లో 28 మంది సర్పంచ్‌లు, జనపద్ సభ్యులు కలిసి రాయ్‌పూర్‌కు వెళ్లి ముఖ్యమంత్రి, హోంమంత్రి మరికొంత మంది ప్రజాస్వామికవాదులకు పట్నం బ్లాక్‌కు సల్వాజుడుం రాకూడదనే విజ్ఞాపనా పత్రాలు యిచ్చారు. నవంబర్ 14వ తేదీన పట్నంలో పెద్దగా సల్వాజుడూం మీటింగ్ నిర్వహించారు. కొంతమందిని కొట్టారు. కోళ్లు, మేకలు, పందులు దోచుకెళ్ళారు.

మద్దేడ్‌లో సల్వాజుడూం మీటింగ్ నిర్వహించడానికి డిసెంబర్ 7,8 తేదీలలో ప్రజలను తీసుకురావాలని సర్పంచ్‌లకు సల్వాజుడుం గూండాలు హెచ్చరికలు జారీ చేశారు. దానికి అనుగుణంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు పథకం వేసుకొని 7వ తేదీ సాయంత్రానికి మద్దేడ్‌కు చేరుకున్నారు. ఆ రోజు సాయంత్రమే మహేంద్రకర్మ వచ్చి మద్దేడ్‌లో మకాం వేశాడు. 8వ తేదీ ఉదయం వరకు దాదాపు 6 వేల మంది ప్రజలు కర్రలు, కత్తులు, గొడ్డండ్లు పట్టుకొని మద్దేడుకు చేరుకున్నారు. మహేంద్రకర్మ కొద్దిసేపు నక్సలైట్లను తరమాలనే సారంశంతో మాట్లాడి స్థానిక ప్రజాప్రతినిధులను వేదిక పైకి రావాలని పిలిచాడు. దానితో స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రసంగించడానికి ఎవరు ముందుకు రాకపోయేసరికి సల్వాజుడుం గూండాలు ఇద్దరు సర్పంచ్‌లను చితకబాదారు. దానితో అప్పటికి ప్రతిఘటనకు సిద్ధపడి వచ్చిన జనం ఒక్కసారిగా లేచి తమ కర్రలకు పని చెప్పారు. అజయ్‌ఠాకూర్, బుద్రాం రాణా, సురేష్ మరో నలుగురైదుగురిని తీవ్రంగా దేహశుద్ధి చేశారు. మహేంద్రకర్మకు ముచ్చెమటలు పట్టి బిక్కు బిక్కుమంటుండగా పోలీసు బలగాలు పక్కకు తీసుకొని వెళ్లి భద్రతా వలయంగా ఏర్పడ్డారు. ఆ తర్వాత కొద్దిసేపటికే ఏమి మాట్లాడకుండా కర్మ అక్కడి నుండి హుటాహుటిగా దంతెవాడకు వెళ్లిపోయాడు. సల్వాజుడుం గుండాలను దేహశుద్ధి చేయడమే గాకుండా నినాదాలు చేస్తూ, మహేంద్రకర్మ ముర్దబాద్, సల్వాజుడూం ముర్దాబాద్ అని నినాదాలు చేస్తూ దాదాపు 6 వేల మంది ప్రజలు మద్దేడ్ వీధులలో ర్యాలీ తీశారు.

బీజాపూర్ పోలీసు జిల్లాలో వందలాది మంది ప్రజలను విచ్చలవిడిగా చంపుతూ, నరమేధం చేస్తూ, ఆదివాసీ ప్రజా జీవితాన్ని విధ్వంసం చేస్తున్న పాలకవర్గాలు బస్తర్ టైగర్ అని నామకరణం చేసిన హంతకుడు మహేంద్రకర్మ, ప్రజాపోరాటం ముందు నిలబడలేక వందలాది పోలీసుల పహారాలో పారిపోయాడు.

ఈ ఘటన ఏరియా వ్యాప్తంగానే గాకుండా డివిజన్ వ్యాప్తంగా మంచి ప్రభావం వేసింది. ప్రజలందరూ కలిసికట్టుగా పోరాడితే ఏదైనా సాధించగలమనే ఆత్మవిశ్వాసం పట్నం బ్లాక్‌లోని ప్రజలలో పెరిగింది. ★

---

పారామిలటరీ మూకలు, ఆమెను అరెస్టు చేసి, ఆవిధంగా దేశంలో విప్లవ మహిళా ఉద్యమాన్ని బలహీనపరచడానికి పరస్పర సహకారంతో పని చేస్తున్నాయి. కామ్రేడ్ శోభాదీ అరెస్ట్, దేశంలోని విప్లవ మహిళా ఉద్యమ కవాతును ఆపలేదు.

సి.సి సభ్యురాలూ, విప్లవ మహిళా ఉద్యమ నాయకురాలూ కా. శోభాదీనీ, మరో ఇద్దరు కామ్రేడ్స్‌నూ బేషరతుగా, వెంటనే సురక్షితంగా విడిపించడానికి ఆందోళనలు చేయాలనీ, ప్రజా ఉద్యమాలను నిర్మించాలని యావత్తు పార్టీ సభ్యులకూ, పి.ఎల్.జి.ఎ యోధులకూ, విప్లవ ప్రజాసంఘాల సభ్యులందరికీ, విప్లవ ప్రజాసమితులకూ పిలుపునిస్తున్నాం.

కా. శీలాపై చిత్రహింసలకు వ్యతిరేకంగానూ, భారతదేశ జైళ్లలో వున్న కేంద్రకమిటీ సభ్యుల్ని ఐదుగుర్ని బేషరతుగా విడుదల చేయాలనీ, ఇతర రాజకీయ ఖైదీలందర్నీ కూడ విడుదల చేయాలనీ ఇచ్చిన పిలుపుమేరకు నవంబర్ 14న మూడు రాష్ట్రాల్లో పూర్తి బంద్ జరుగుతుంది.

కా. చింతన్ (అలియాస్ పి.పి.సింగ్) కూడా విప్లవ రంగంలో 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ కామ్రేడ్. ఆయన మొదట కార్మికవర్గంలో, తర్వాత రైతాంగంలో పనిచేసి విప్లవ ప్రజానీకంతో లోతుగా మమేకమైన కామ్రేడ్. ఆయన ఉత్తర బీహార్‌లోని చంపారన్ జిల్లాలో, వెనుకబడిన ప్రాంతంలో అరెస్టయ్యాడు. ఇంకా వివరాలు తెలియాల్సి వుంది. ★

*(....48వ వ పేజీ తరువాయి)*

కొనసాగటాన్నే చూపిస్తుంది. భారత్, నేపాల్, ఫిలిప్పైన్స్, టర్కీ, పెరూ మొదలైన దేశాల్లోలాగా మావోయిస్టు ఉద్యమాలు వేళ్లూనుకున్న చోట, తిరుగుబాట్లు క్రమబద్ధమైన సాయుధ ప్రతిఘటనా రూపాన్ని తీసుకున్నాయి.

భారత దేశంలో పాలకుల విధానాలు, దేశంలోని బ్రహ్మాండమైన సంపదలను బడా వ్యాపారులకూ, బహుళజాతి సంస్థలకూ, బడా అర్థభూస్వామ్య శక్తులకూ, వారందరి తైనాతీలకూ ధారాదత్తం చేస్తూ, ప్రజానీకంలోని ప్రతీ సెక్షన్ ప్రజల జీవితాలను దెబ్బకొడుతున్నాయి.

ఈ దుర్మార్గ విధానాల ద్వారా రైతాంగమూ, భూమిలేని నిరుపేదలూ ఘోరంగా దెబ్బతిని లక్షకుపైగా ఆత్మహత్యలకు పాల్పడగా, అనేక లక్షల మంది ఆకలితో అలమటిస్తున్నారు. డబ్ల్యు.టి.ఒ, ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంకుల ఆదేశిత విధానాలన్నింటి కారణంగా, పెరుగుతున్న సంక్షోభ తీవ్రత మధ్య తరగతి రైతాంగాన్ని, ధనిక రైతాంగంలోని ఒక సెక్షన్‌నూ కూడా ఘోరంగా దెబ్బతీసింది. ప్రజా పీడకుల్ని కూలదోసి, ప్రజల స్వంత రాజ్యాధికారాన్ని గ్రామ గ్రామాన స్థాపించడానికి, ఈ దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా విశాల పీడిత రైతాంగం ఉప్పెనై లేచి ఉద్యమించాలని, సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ పిలుపునిస్తోంది.

ఈ ఎల్.పి.జి విధానాలకు తోడు, కార్మికవర్గంపై పెద్దయెత్తున దాడులు చేస్తూ, దళారీ నిరంకుశ పెట్టుబడి దారులు పెద్దయెత్తున లూటీ చేసుకోవడానికి మార్గం సుగమం చేసే విధంగా, కార్మికవర్గం కాళ్లూ, చేతులు కట్టివేసే దుర్మార్గ ప్రయత్నాలకు పాలకవర్గాలు పాల్పడుతున్నాయి. పెద్ద పెద్ద కాంట్రాక్టు కార్మిక ఒప్పందాలూ, వేతనాల కోతలూ, వి.ఆర్.ఎస్, ఉద్యోగాల నుండి తొలగింపులూ, రిక్రూట్‌మెంట్ నిలిపివేతా, కార్మికవ్యతిరేక కోర్టు తీర్పులూ, సమ్మెలపై నిషేధాలూ మొదలైనవి మొత్తం కార్మికవర్గాన్ని ఇంకా ఇంకా దారిద్ర్యంలోకి నెట్టేందుకు దారితీస్తున్నాయి. గ్రామీణ నిరుపేదలు వలస కూలీలుగా లక్షల సంఖ్యలో పట్టణాలకు వలసవెళ్ళి, పొట్టకూటి కోసం అడ్డమైన చాకిరీ చేస్తూ, అర్ధాకలితో బతుకులు వెళ్లదీస్తున్నారు. రివిజనిస్టులూ, సంస్కరణవాదులూ, ప్రతీఘాతుక ట్రేడ్‌యూనియన్‌వాదులూ బిగించిన గొలుసుల్ని తెంచేసి, కార్మికవర్గం తమ జీవన ప్రమాణాలమీదా, ప్రజాస్వామిక హక్కుల మీదా జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలను చేపట్టాలనీ కాంగ్రెస్ పిలుపునిస్తోంది.

పెద్ద ప్రాజెక్టులు ఆదివాసుల్ని పెద్దయెత్తున నిర్వాసితుల్ని చేస్తుంటే, ప్రస్తుత విధానాలు ఆదివాసుల్నీ, అటవీప్రాంత వాసులందర్నీ మరింతగా లోతట్టు అడవులకు పరిమితం చేస్తూ, వారి స్వంతగడ్డ మీద నుంచి గెంటివేయడానికి కూడా దారితీస్తున్నాయి. ఒరిస్సాలోని పోస్కో, కళింగనగర్, బాక్సైట్ గనులూ మొదలైనవీ; ఛత్తీస్‌గఢ్‌లోని చార్‌గావ్, రావ్‌ఘాట్, ఆంధ్రప్రదేశ్‌లోని బాక్సైట్ గనులూ, పోలవరం ప్రాజెక్టూ; ఝార్ఖండ్‌లోని పెద్ద ఇనుప గనులూ, యురేనియం ప్రాజెక్టూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇటువంటి గనులూ, ప్రాజెక్టులూ ఆదివాసుల్ని పెద్దయెత్తున నిర్వాసితుల్ని చేస్తున్నాయి. పెద్దయెత్తున నిర్వాసితుల్ని చేయడం, ఆపేవరకూ అటవీ ప్రాంతవాసులందరూ దీన్ని ప్రతిఘటించాలనీ, ఆదివాసుల భూమినీ, అడవినీ హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్న దొంగలూ, దోపిడీ దారుల నుంచి తమ భూమీ, అడవినీ రక్షించుకోవాలనీ అటవీ ప్రాంతవాసులందరికీ సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ పిలుపునిస్తోంది.

పథకాలు సిద్ధమైన 300 ఎస్.ఇ.జడ్‌లు (ప్రత్యేక ఆర్థిక మండలాలు) విదేశీ, స్వదేశీ బడా దోపిడీదారులు లక్షలాది ఎకరాల వ్యవసాయ భూముల్ని ఆక్రమించి, మనదేశంలోనే విదేశీ సంస్థానాల్ని సృష్టించే ఏర్పాట్లు చేస్తున్నాయి. దీనికితోడు, పట్టణ కేంద్రాలను ధనికుల సంస్థానాలుగా మార్చి, బడా రిటైల్ వ్యాపార దుకాణ సముదాయాలకు మార్గాన్ని సుగమం చేసేందుకు, పేదల ఆవాసాలను క్రూరంగా విధ్వంసం చేయటమూ, మురికివాడలూ, శాశ్వత గృహాలనూ సైతం కూలగొట్టి లక్షలాది ప్రజల్ని గెంటివేయటమూ జరుగుతోంది. తమ ఇండ్లనూ, భూముల్నీ స్వాధీనం చేసుకోవడాన్ని ప్రతిఘటించి, ఈ విధ్వంసక మూకల్ని సాధ్యమైన మేరకు తిప్పికొట్టాలనీ, సి.పి.ఐ(మావోయిస్టు) 9వ కాంగ్రెస్ ప్రజలకు పిలుపునిస్తోంది.

దేశంలో పెద్దయెత్తున పెరుగుతున్న సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువాల పెట్టుబడి, దక్షిణాసియా దేశాలపై ఇంకా ఇంకా ఆధిపత్యాన్ని చెలాయించాలనే భారత పాలకవర్గాల విస్తరణవాద ఆకాంక్షల్ని పెంచుతున్నది. దక్షిణాసియ ప్రజలు చేస్తున్న పోరాటాలకు సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ మద్దతిస్తూ, భారత పాలక వర్గాల విస్తరణవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత ప్రజలు ముందు పీఠిన నిలవాలనీ పిలుపునిస్తోంది.

జాతుల వీరోచిత పోరాటాలు, ప్రత్యేకించి, కాశ్మీరీ, ఈశాన్య భారత ప్రజల పోరాటాలు భారతరాజ్య పీడనకు వ్యతిరేకంగా దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. విడిపోయే హక్కుతో సహా,

తమ స్వయం నిర్ణయాధికారం కోసం పీడిత జాతులు చేస్తున్న పోరాటాలకు సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ మద్దతిస్తోంది. భారత పాలకవర్గాలు గొంతుచించుకుని చేస్తున్న మతిలేని ప్రచారానికి ఎర కావద్దనీ, ఈ పోరాటాలకు మద్దతివ్వాలనీ భారత ప్రజలకు 9వ కాంగ్రెస్ పిలుపునిస్తోంది.

సామ్రాజ్యవాద, భూస్వామ్య సంస్కృతి మహిళలపై పెద్దయెత్తున దోపిడీ, పితృస్వామ్య పీడనలను పెంచుతున్నది. వరకట్న చావులూ, పెరిగిన లైంగిక దోపిడీ, మహిళలపై పెరుగుతున్న హింసా, వివక్ష (రాజ్యమూ, భూస్వామ్య, పురుషాధిపత్యాల రెండింటి)లు మహిళలపై పీడనను పెద్దయెత్తున పెంచడానికి దారి తీస్తున్నాయి. ఈ అసభ్య దోపిడీ, పీడనలపై తిరగబడాలనీ, తమ హక్కులకై నిలదీయాలనీ, శక్తివంతమైన మహిళా ఉద్యమాల్లో సమైక్యమై, అన్ని రూపాల్లోని పీడనా, వివక్షలపై దృఢంగా నిలబడి పోరాడాలనీ సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ మహిళలకు పిలుపునిస్తోంది.

గురుతరమైన దళిత సమస్యను పరిగణనలోకి తీసుకుంటే, ఊడలు దిగిన అస్పృశ్యత కారణంగా, ఇప్పటికీ కొనసాగుతున్న వివక్షకు తోడు, దళితులపై దాడులు చాలా పెరుగుతున్నాయి. తమమీద పెరుగుతున్న దాడులూ, వివక్షను మిలిటెంట్‌గా ప్రతిఘటించడానికి విప్లవ పతాకం కింద సమైక్యమవ్వాలనీ, కులవ్యవస్థను కూకటి వేళ్ళతో పెళ్ళగించడానికీ, పోరాటం కొనసాగించడానికీ పీడితులంతా ముందుకు కదలాలనీ సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ దళితులకు పిలుపునిస్తోంది.

కొనసాగుతున్న ఎదుగూ బొదుగూలేని అర్ధభూస్వామ్య సంబంధాలతోపాటు, సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా దాడి నిరుద్యోగపు నిరాధార భవిష్యత్తునూ, అల్పోద్యోగితనూ,సాంస్కృతిక హీనతా, ఉద్యోగవ్యామోహం, తెగింపూనెదుర్కొంటున్న దేశంలోని విద్యార్థులకూ, యువతకూ పీడకల లాంటి పరిస్థితిని సృష్టించింది. ఈ దాడుల్ని ప్రతిఘటించడానికి ఒంటరిగా తామెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికీ, నిజమైన నూతన ప్రజాస్వామిక సమాజాన్ని సృష్టించడానికీ పెద్దయెత్తున విప్లవోద్యమంలో చేరాలని దేశంలోని విద్యార్థులకూ, యువతకూ సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ పిలుపునిస్తోంది.

సామ్రాజ్యవాద, బహుళజాతి, దళారీ నిరంకుశ బూర్జువాలు పెద్దయెత్తున సాగిస్తున్న దాడి లక్షల సంఖ్యలో చిన్న పరిశ్రమల్ని, చిన్న వ్యాపారుల్నీ దివాళా తీయించింది. సమాజం ప్రజాస్వామ్యీకరించబడటం ద్వారానే చిన్న వ్యాపారులు సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, అర్ధభూస్వామ్య కబంధ హస్తాలను ఛేదించి, వారి నుండి తమ మార్కెట్లను విముక్తి చేసుకోగలరనీ, అందుకు కొనసాగుతున్న ప్రజాయుద్ధానికి సాధ్యమైనంతగా మద్దతివ్వాలనీ సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ ఇటువంటి చిన్న వ్యాపారులందరికీ పిలుపునిస్తోంది.

సామ్రాజ్యవాద పెనుదాడీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న స్తబ్దతా, హిందూ ఫాసిస్టుల క్రూరమైన దాడులూ, క్రూరమైన ప్రభుత్వ అధికారమూ దేశవ్యాప్తంగా ప్రగతిశీల, ప్రజాస్వామిక మేధావుల్లో గొప్ప భ్రమల్నీ, ఒత్తిడినీ సృష్టించి, దేశ ప్రజల జీవితాల్లోని అన్ని అంశాలనూ దెబ్బతీస్తున్నాయి. అన్ని రకాల అన్యాయానికీ, ప్రభుత్వ నిర్బంధానికీ వ్యతిరేకంగా తమ గళమెత్తాలనీ, ఆ విధంగా దేశంలోని సమస్త ప్రజాస్వామిక, విప్లవ స్రవంతిలో భాగం కావాలనీ ప్రగతిశీల, ప్రజాస్వామిక మేధావులందరికీ సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ పిలుపునిస్తోంది.

చివరిగా, భారత సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం, సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రపంచవ్యాప్త ఉద్యమంలో భాగం. ప్రత్యేకించి ఇరాక్ ప్రజలా, ఆఫ్ఘన్ ప్రజలా వీరోచిత సాయుధ ప్రతిఘటన ఈ గొప్ప యుద్ధాల్లో ముందు పీఠిన వుంది. దీనికితోడు, ప్రత్యేకించి మావోయిస్టు పార్టీల నాయకత్వంలో, వెనుకబడిన దేశాల్లో పెరుగుతున్న ఉద్యమాలూ, సామ్రాజ్యవాద దేశాల్లోని తిరుగుబాట్లూ ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో ముఖ్యమైన భాగం. ఈ సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలన్నింటికీ సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ పూర్తి మద్దతిస్తూ, ప్రపంచవ్యాప్తంగా కొనసాగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాద దుందుడుకు యుద్ధోన్మాద విధానాలను దృఢంగా ఖండించి, ప్రజా ప్రతిఘటననూ, ప్రత్యేకించి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, లెబనాన్, పాలస్తీనా ప్రజల ప్రతిఘటనను సమర్థించాలనీ భారత ప్రజలకు పిలుపునిస్తోంది.

***భారత పౌరులారా!***

దేశంలో కొనసాగుతున్న ప్రజాయుద్ధానికీ, న్యాయం, సమానత్వం, సామ్రాజ్యవాద - అర్ధభూస్వామ్య బంధనాల నుంచి విముక్తి పునాదిగా నిర్మితమయ్యే నిజమైన ప్రజాస్వామ్య సమాజాన్ని నిర్మించేందుకు ఉద్యమిస్తూ పిండ దశలోని ప్రజా రాజ్యాధికారానికి పెద్ద సంఖ్యలో మద్దతివ్వడానికి ముందుకు రావాలని సి.పి.ఐ (మావోయిస్టు) 9వ కాంగ్రెస్ భారత ప్రజలకు చివరిగా పిలుపునిస్తోంది. ★

# సి.పి.ఐ (మావోయిస్టు) ఐక్య కాంగ్రెస్ (9వ) పిలుపు

*భారత ప్రజలారా లక్షలాదిగా మేల్కొనండి!*

*భారతదేశ గొంతు నులుముతున్న సామ్రాజ్యవాద దాస్యశృంఖలాల్ని తెంచివేయండి!*

*భూస్వామ్య, అర్ధభూస్వామ్య అవశేషాలన్నింటినీ భూస్థాపితం చేయండి !!*

*దేశవ్యాప్తంగా సాయుధ వ్యవసాయ విప్లవాన్ని పురోగమింపజేయండి!!!*




భారత పాలక వర్గాలననుసరిస్తున్న సామ్రాజ్యవాద ప్రోత్సాహక విధానాలు, 1947 తర్వాత దేశంలో మున్నెన్నడూ లేనంత స్థాయిలో, ఇప్పటికే దారిద్ర్యంలో కునారిల్లుతున్న ప్రజల జీవితాలను సర్వనాశనం చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో వున్నా, దేశ ఆర్థిక, సామాజిక రంగాల్లోని అన్ని స్థాయిల్లో ఎల్.పి.జి ( ఉదారీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ) విధానాల్ని దూకుడుగా ముందుకు తీసుకుపోవటంలో వీళ్లంతా ఏమాత్రం సంకోచించటం లేదు.

దేశ ప్రజల జీవితాల్లోని ప్రతీ అంశంపైనా, సామ్రాజ్యవాదులా, ప్రత్యేకించి అమెరికన్ సామ్రాజ్యవాదుల పట్టు బిగుస్తున్నది. ఇది, నానాటికీ తీవ్రవహౌతూ సామ్రాజ్యవాదాన్నీ, ప్రత్యేకించి ప్రధాన అమెరికా సామ్రాజ్యవాదాన్ని పట్టి పీడిస్తున్న సంక్షోభ ఫలితమే. ఇరాక్, అఫ్ఘనిస్తాన్ యుద్ధాల్లో దెబ్బతింటూ, ఆర్థిక వ్యవస్థలో సంక్షోభంతో, అమెరికా సామ్రాజ్యవాదం తీవ్రమైన సమస్యల్ని ఎదుర్కొంటోంది. తన బీభత్స, యుద్ధోన్మాద విధానాలకు ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత నెదుర్కొంటూ, ప్రత్యర్థి సామ్రాజ్యవాద శక్తుల నుంచి తీవ్ర అభ్యంతరాల నెదుర్కొంటూ, అమెరికా సామ్రాజ్యవాదులు మరీ మరీ తెగబడుతున్నారు. ఈ సంక్షోభం భారతదేశంతో సహా, ప్రపంచ వ్యాప్తంగా వైరుధ్యాలన్నింటినీ తీవ్రతరం చేస్తోంది.

భారత ప్రజలూ, ప్రపంచ ప్రజలూ ఈ దాడుల్ని తేలిగ్గా తీసుకోవటంలేదు. తమ జీవితాలపై జరుగుతున్న ఈ దాడుల్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. కానీ, అన్ని దేశాల్లోనూ పాలకవర్గాలు భయంకరమైన చట్టాలు తీసుకొచ్చి, ఫాసిస్టు క్రూరత్వంతో నిర్దాక్షిణ్యంగా ప్రజల ప్రతిఘటనను అణచివేస్తున్నారు. ఈ పోరాటాలకు నాయకత్వం వహించవలసిన నిజమైన కమ్యూనిస్టు శక్తులైన మావోయిస్టులు బలహీనంగా వున్న కారణంచేత, ప్రజల ప్రతిఘటన మరింత తీవ్రంకావడానికి సమస్యలనెదుర్కొంటూ, అక్కడక్కడే ప్రదక్షిణ చేస్తున్నది. కానీ, మహారాష్ట్రలోని ఖైర్లాంజి మారణకాండ వ్యతిరేక పోరాటాలూ, ఫ్రాన్స్‌లోని తిరుగుబాట్లూ సాక్షిగా పెల్లుబికిన పెద్ద తిరుగుబాటును పరిశీలిస్తే, బద్దలౌతున్న పోరాటాల తీవ్రత

*(తరువాయి **46**వ పేజీలో.....)*